ANDHRA BHOOMI SECUNDERABAD Phone No. 74003.

ఉదయం ★ Regd: A-394.

ఆంధ్ర భూమి చందా రేట్లు

	పోస్టుద్వారా	స్థానికంగా
సంవత్సరానికి	రు. 28-00	రు. 23-00
అర్ధ సంవత్సరానికి	రు. 15-00	రు. 12-00
మూడు నెలలకు	రు. 8-00	రు. 6-20
నెలకు	రు. 2-85	రు. 2-50

ఆంధ్రభూమి

ఎడిటర్: గోరా శాస్త్రి

110281

ఆంధ్ర భూమి ప్రకటన రేట్లు

క్యాజుయల్ 99 అం॥ వరకు కాలం అం॥ 18		4-00
కంట్రాక్టు 100 అం 12 నెలలు	"	3-00
కంపెనీలు, టెండరు, కోర్టు నోటీసులు	"	6-00
కంపెనీ అధ్యక్షోపన్యాసాలు	"	4-00

సంపుటి: 2 సంచిక: 145 ★ సికిందరాబాద్, 9-3-1962 శుక్రవారం ★ 6 పేజీలు: 7 నయా పైసలు

12వ తేదీన శ్రీ సంజీవరెడ్డి మంత్రివర్గ ప్రమాణ స్వీకారం

పట్టాభిరామారావు, చంద్రమౌళి, ఓడిపోయినమంత్రులుకాక ప్రస్తుతసభ్యులందరికీతిరిగిస్థానం

శ్రీ తెన్నేటి విశ్వనాథంకు అసెంబ్లీ స్పీకర్ పదవి ఇచ్చే అవకాశం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 8

కాంగ్రెస్ లెజిస్లేచరు పార్టీ నూతన నాయకుడుగా నిన్న ఎన్నికైన శ్రీ నీలం సంజీవరెడ్డిని నూతన ప్రభుత్వం ఏర్పరచటానికి గవర్నర్ శ్రీ బీమ్‌సేన్ సచార్ నేడు ఆహ్వానించారు.

శ్రీ రెడ్డి నేటి సాయంకాలం గవర్నర్ సచార్‌ను కలుసుకొని మంత్రి వర్గ సభ్యుల జాబితాను సమర్పించటానికి కొంత గడువును కోరారు.

తర్వాత శ్రీ సంజీవరెడ్డి విమానంలో ఢిల్లీ వెళ్లారు.

ఆయన మార్చి 12వ తేదీ నాడు తిరిగి వస్తారు. అప్పుడు నూతన మంత్రి వర్గం ప్రమాణ స్వీకారం చేస్తుంది.

రేపు జరుగనున్న కాంగ్రెస్ సెంట్రల్ పార్లమెంటరీ బోర్డు సమావేశానికి హాజరై శ్రీ సంజీవరెడ్డి ఈ నెల 11న హైదరాబాద్ తిరిగి వస్తారు.

నూతన శాసనసభా సమావేశం ఈ నెల 19న సంభవమని తెలుస్తున్నది.

లెజిస్లేచర్ కాంగ్రెస్ పార్టీ నాయకునిగా ఎన్నికయిన శ్రీ నీలం సంజీవరెడ్డిని నూతన ప్రభుత్వం ఏర్పాటు చేయమని ఆంధ్ర ప్రదేశ్ గవర్నర్ శ్రీ భీమ్‌సేన్ సచార్ ఆహ్వానించారు.

లెజిస్లేచర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడుగా శ్రీ సంజీవరెడ్డి ఎన్నికయిన విషయాన్ని, ముఖ్యమంత్రి పదవినుంచి విరమిస్తున్న శ్రీ సంజీవయ్య గవర్నరుకు తెలియ జేశారు.

శ్రీ సంజీవరెడ్డి గవర్నర్ సచార్‌ను నేటి మధ్యాహ్నం సందర్శించారు. మంత్రి వర్గం ఏర్పాటు చేయడానికి వ్యవధినివ్వమని శ్రీ సంజీవరెడ్డి గవర్నరును అభ్యర్థించినట్లు తెలుస్తున్నది.

రాష్ట్ర నూతన మంత్రివర్గ జాబితాను శ్రీ సంజీవరెడ్డి ఇప్పటికే తయారు చేశారనీ, గవర్నరుకు దానిని సమర్పించే ముందు, లాంఛనంగా ప్రధాని నెహ్రూతో దానిపై సంప్రదింపులు జరుపుతారనీ, తెలుస్తున్నది.

ఢిల్లీ వెళ్ళేముందు కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ సభ్యులతో సంప్రదింపులు జరపడంలో శ్రీ సంజీవరెడ్డి నియగ్నమయ్యారు. నేడు ఆయనను కలసిన వారిలో శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజు ప్రముఖులు. శ్రీ సంజీవరెడ్డితో గంటకుపైగా రేడియో గెస్ట్‌హౌస్ వద్ద శ్రీ అల్లూరి సంప్రదింపులు జరిపారు.

పాత మంత్రి వర్గంలోని ఈ దిగువ సభ్యులు తిరిగి నూతన ప్రభుత్వంలో ఉంటారని శ్రీ సంజీవరెడ్డి సన్నిహిత వర్గాల ద్వారా తెలుస్తున్నది. శ్రీయుతులు డి. సంజీవయ్య, కాసు బ్రహ్మానంద రెడ్డి, పి. వి. జి. రాజు, అల్లూరి సత్యనారాయణరాజు, యం. నరసింగరావు, ఎన్. రామచంద్రా రెడ్డి.

శ్రీ తెన్నేటికి స్పీకర్ పదవి

నూతన శాసన సభలో ప్రజాపార్టీకి ప్రాతినిధ్యం వహిస్తున్న ఏకైక సభ్యుడు శ్రీ తెన్నేటి విశ్వనాథానికి, స్పీకర్ పదవి నలంకరించమని శ్రీ సంజీవరెడ్డి ఆహ్వానించినట్లు తెలుస్తున్నది.

ప్రజాపార్టీ అధ్యక్షుడయిన శ్రీ తెన్నేటి విశ్వనాథం, ఈ ఆహ్వానాన్ని అంగీకరించారా, లేదా అనే విషయం మాత్రం ఇంకా వెల్లడి కాలేదు.

శ్రీయుతులు నరోత్తమరెడ్డి, యం. వెంటటరాజు, వి. సి. కేశవరావు, కాసు వెంగళరెడ్డి పేర్లను శ్రీ పళ్ళంరాజు సిఫార్సు చేసినట్లు తెలుస్తున్నది.

లెజిస్లేచర్ కాంగ్రెస్ పార్టీకి నాయకునిగా ఎన్నికయిన శ్రీ సంజీవరెడ్డితో సహా ఎన్నికల సంఘం సభ్యులు అందరూ సమావేశానికి హాజరయ్యారు. ప్రత్యేక అతిథిగా శ్రీ సంజీవయ్య ఈ సమావేశానికి హాజరయ్యారు.

బ్రిటిష్ బ్యాంకు రేటు తగ్గింపు

లండన్, మార్చి 8

బ్రిటిష్ బ్యాంకు రేటును 6 శాతంనుంచి నేడు 5 1/2 శాతానికి తగ్గించారు.

పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ నాయకుని ఎన్నిక నేడే

కలకత్తా, మార్చి 8

పశ్చిమ బెంగాల్ కాంగ్రెస్ అసెంబ్లీ పార్టీ సభ్యులు రేపుమధ్యాహ్నం కాంగ్రెసు భవనంలో సమావేశమై పార్టీ నాయకుని ఎన్నుకొంటారు. పార్టీనాయకుడుగా డాక్టర్ బి. సి. రాయ్‌ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం తథ్యమని కాంగ్రెసు పార్లమెంటరీ వర్గాలవారు భావిస్తున్నారు.

విధ్వంసక చర్యలు అరికట్టడానికి ప్రత్యేక శాసనం

నేపాల్ ప్రభుత్వంచే జారీ

ఖాట్మండూ మార్చి 8

దేశంలో సాగించబడే విధ్వంసక చర్యలను అరికట్టటానికి, అట్టి చర్యలకు పూనుకున్న వారిని శిక్షించడానికి అన్ని విధాలైన అధికారాలు, బలాలు ఉపయోగించవచ్చునని జిల్లాల అధికారులకు సర్వాధికారాలు ఇస్తూ ఆరు నెలల పాటు అమలులో ఉండగల అత్యవసర కంట్రోలు చట్టాన్ని నేపాల్ ప్రభుత్వం నేటి రాత్రి జారీ చేసింది.

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ నూతన నాయకుడుగా బుధవారంనాడు ఎన్నికైన శ్రీనీలం సంజీవరెడ్డిని పుష్పమాలాలంకృతుని చేసి సభ్యులు అభినందిస్తున్నప్పుడు తీసిన ఫొటో

"కేరళ మిశ్రమ మంత్రివర్గ పాలన కొనసాగింపు న్యాయ విరుద్ధం

పార్లమెంటు ఎన్నికల గుణపాఠాన్ని గమనించాలని నంబూద్రిపాద్ ఉద్ఘాటన

ట్రిచూర్, మార్చి 8

కేరళలో ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికలలో కాంగ్రెస్ సోషలిస్టు పార్టీలు ఘోర పరాజయం పొందటానికి కారణం, ఈ పక్షాలు ప్రజల సానుభూతిని కోల్పోవడమేనని, అందువల్ల ఈ పక్షాలు మిశ్రమ ప్రభుత్వాన్ని నడిపే హక్కును కోల్పోయాయని రాష్ట్ర కమ్యూనిష్టుపార్టీ కార్యదర్శి, మాజీమంత్రి శ్రీ ఇ ఎమ్. ఎస్. నంబూద్రిపాద్ నేడిక్కడ ఉద్ఘాటించారు.

శ్రీ నంబూద్రిపాద్ బహిరంగ సభలో ప్రసంగిస్తూ లోగడ కమ్యూనిస్టులు ప్రభుత్వంలో ఉంటే సహించలేక ప్రధాని నెహ్రూతో సహా కాంగ్రెస్ నాయకులు ప్రభుత్వం పట్ల ప్రజలుసానుభూతికోల్పోయారని అందువల్ల తిరిగి ఎన్నికలు జరపాలని పట్టు బట్టారు. ఇది రాజ్యాంగానికే విరుద్ధం. అయినా మధ్యాంతర ఎన్నికలు జరుగవలసి వచ్చింది.

అయితే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ముఖ్యంగా ప్రజా సోషలిస్టు పార్టీ ఘోరపరాజయం పొందిందంటే అందుకు ప్రజలకు మిశ్రమ ప్రభుత్వం పట్ల ఉన్న అసంతృప్తే కారణం. అందువల్ల ఈ పక్షాలకు మిశ్రమ ప్రభుత్వాన్ని కొనసాగించే హక్కులేదు. అని ఆయన అన్నారు.

మధ్యాంతర ఎన్నికలలో కమ్యూనిస్టు పార్టీకి 30 స్థానాలు మాత్రమే లభించినప్పటికీ మాత్రం లోగడ ఎన్నికలకంటే ఎక్కువగా పోలయ్యాయని ఆ ఎన్నికలలో 64 శాతం ఓట్లు సంపాదించిన కాంగ్రెస్ పి. యస్. పి. లకు ఈ ఎన్నికలలో 44 శాతం ఓట్లు మాత్రమే

(మిగతా 6వ పేజీలో)

కెన్నెడీ సతి న్యూయార్క్ పయనం

ఇండియా పాకిస్తాన్‌లలో పర్యటన ప్రయాణ సన్నాహాలు

వాషింగ్‌టన్, మార్చి 8

ఇండియా, పాకిస్తాన్‌లలో పర్యటనకై పయనించే నిమిత్తం కెన్నెడీ సతి నేడు భారత కాలమానం ప్రకారం 11 గంటల 15 నిమిషాలకు వాషింగ్‌టన్ నుంచి న్యూయార్క్‌కు బయలుదేరింది.

అణ్వస్త్ర నిషేధం పట్లు కెన్నెడీ ఆసక్తి

పత్రికా విలేఖరుల గోష్ఠిలో వివరణ

వాషింగ్‌టన్, మార్చి 8

తాము ఇదివరకు ప్రకటించినట్టు వచ్చేనెలలో వాతావరణంలో అణ్వస్త్రపరీక్షలను పునః ప్రారంభించటంకన్న రష్యాలో అణ్వస్త్ర ప్రయోగ నిషేధంపై ఒప్పందం కుదుర్చుకోవటమే తమకు ఇష్టమని అమెరికా అధ్యక్షుడు కెన్నెడీ అన్నారు.

అమెరికా రోదసీ యాత్రికుడు జాన్ గ్లెన్ రోదసీ యాత్రను పురస్కరించుకొని అమెరికా అధ్యక్షుని అభినందిస్తూ పంపిన సందేశంలో కృశ్చేవ్ రోదసీ పరిశోధనలలో పరస్పర సహకారాన్ని గురించి ప్రతిపాదన చేసిన సంగతి పాఠకులకు విదితమే.

ఆగ్నేయాసియా, బెర్లిన్ సమస్యల చర్చకు సంసిద్ధత

జెనీవా నిరాయుధీకరణ సమావేశ సమయంలో ఆగ్నేయాసియా, బెర్లిన్. సమస్యలపై చర్చలు జరపటానికి అమెరికా సిద్ధంగా ఉన్నదని కెన్నెడీ పత్రికా టించారు.

ఈ సమస్యలను చర్చించటానికి ఏఅవకాశాన్ని కూడా జారవిడవటం జరగదని, ఆయన అన్నారు. ఈ సమస్యలకు నిరాయుధీకరణ సమస్యతో ప్రత్యక్ష సంబంధం ఉన్నదని అన్నారు.

నిరాయుధీకరణ చర్చల ఫలితాన్ని గురించి తాము అప్పుడే ఏమీ వ్యాఖ్యానించదలచుకోలేదని, అయితే ప్రపంచ ఉద్రిక్తతానివారణకు గాను రష్యాలో అంగీకారం సాధ్యం కాగలదనే ఆశిస్తున్నానని అన్నారు.

రష్యాతో ఒప్పందం కుదుర్చుకోవాలన్న దృఢసంకల్పంతోనే అమెరికా జెనీవాకు వెడుతున్నదని అన్నారు.

శిఖరాగ్రసభకు అవకాశాలు

శిఖరాగ్రసభ జరిగే అవకాశాలకు గురించి ప్రస్తావిస్తూ కెన్నెడీ (1) దిగువ స్థాయిలో జెనీవాచర్చలలో ఎంతో కొంత అభివృద్ధి సాధించబడినప్పుడే లేదా (1) యుద్ధం తదితర అసాధారణ పరిస్థితులను నివారించటానికి తప్ప శిఖరాగ్ర సమావేశం అనవసరమని అన్నారు.

అణ్వస్త్ర నిషిద్ధ సమస్యపై జెనీవాసభలో రష్యా కొన్నిప్రతిపాదనలు చేయగలదని ఆయన అన్నారు. ఈ ప్రతిపాదనలు కొత్తప్రాంతాలలో అణ్వస్త్ర రహితమండలాలలో అణ్వాయుధ పరీక్షలు జరపటానికి సంబంధించి ఉండగలవని అన్నారు.

రోదసీ పరిశోధనలో సహకారం

రోదసీ పరిశోధనలలో సహకారం విషయంలో నిర్దిష్ట ప్రతిపాదనలను సూచిస్తూ కృశ్చేవ్‌కు ఒక లేఖ పంపినట్లు కెన్నెడీ చెప్పారు.

తమలేఖ కృశ్చేవ్‌కు అందిన వెంటనే దానిని ప్రచురించగలరని అనుకుంటున్నామని కెన్నెడీ అన్నారు.

అమెరికన్ ఆస్తులను స్వాధీనంచేసుకొన్న దేశాలకు ఉదాహరణకు బ్రెజిల్ ఇటీవల ఆదేశంలోని ఒక ప్రధ్ధ అమెరికన్ టెలిఫోన్ కంపెనీని జాతీయం చేసినది.) ఆర్థిక సహాయాన్ని నిలిపివేయాలన్న సూచనను కెన్నెడీ నిరాకరించారు.

ఇటీవలె అమెరికా కాంగ్రెస్‌కు సమర్పించబడిన ఒక బిల్లులో ఆ ప్రతిపాదన ఉన్నది.

(మిగత 2వ పేజీలో)

రాజ్యసభకు కాంగ్రెస్ అభ్యర్థుల నిర్ణయం

శ్రీ పళ్ళంరాజుకు అధికారాలనిస్తూ ఎన్నికల సంఘ తీర్మానం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 8

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ ఎన్నికల సంఘ సమావేశం నేడిక్కడ పి సి సి. అధ్యక్షుడు శ్రీ మల్లిపూడి పళ్ళంరాజు ఇంట్లో జరిగింది.

రాజ్యసభలో ప్రతి రెండేళ్ళకు ఖాళీ అయ్యే స్థానాలలో ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించిన ఆరు స్థానాలలో నుంచి నాలుగింటికి కాంగ్రెస్ అభ్యర్థులను పోటీకి పెట్టాలని నిర్ణయించి, అభ్యర్థులను నిర్ణయించే అధికారం శ్రీ పళ్ళంరాజుకు ఇస్తూ తీర్మానం చేశారు.

ఈ సమావేశానికి కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ నాయకుడు శ్రీ సంజీవరెడ్డి, ఎన్నికల సంఘ సభ్యులందరూ హాజరైనారు. ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య ప్రత్యేకాహ్వానంపై సమావేశంలో పాల్గొన్నారు.

శ్రీ పళ్ళంరాజు సిఫార్సుచేసే పేర్లలో శ్రీ నూకల నరోత్తమరెడ్డి, శ్రీ వి. సి. కేశవరావు, శ్రీ మంతెన వెంకటరాజు పేర్లు ఉండవచ్చునని తెలుస్తున్నది.

అల్జీరియా యుద్ధంలో మృతుల సంఖ్య వివరాలు

పారిస్, మార్చి 8

1961వ సంవత్సరాంతం వరకు అల్జీరియా యుద్ధంలో జాతీయ పక్షానికి చెందిన వారు 141000 మంది, ఫ్రెంచి సైన్యానికి చెందిన వారు 17,250 మంది మరణించినట్టు ఫ్రెంచి సైనిక మంత్రిత్వ శాఖ కార్యాలయం నేడు ప్రకటించింది.

ఈజిప్ట్ చేపల రేవుపై సవూదీ అరేబియా నౌకాదళాల దాడి

కైరో, మార్చి 8

ప్రతి సముద్ర ప్రాంతాలలోని ఒక ఈజిప్ట్ చేపలరేవుపై సవూదీ అరేబియా నౌకాదళాలుదాడి చేసినట్టు కైరో పత్రిక "అల్ గుమ్‌హూరియా" ఆరోపించింది.

సంజీవరెడ్డి, కామరాజ్ శాస్త్రి ఢిల్లీ ఆగమనం

న్యూఢిల్లీ, మార్చి 8

కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ నీలం సంజీవరెడ్డి నేటిరాత్రి హైదరాబాద్ నుంచి ఇక్కడికి వచ్చారు. మదరాసు ముఖ్యమంత్రి శ్రీ కామరాజ్, బెంగుళూరు వెళ్ళిన కేంద్ర హోం మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి కూడా నేటిరాత్రి ఇక్కడికి వచ్చారు.

టెల్ అవివ్, మార్చి 8

గెరిలీ సముద్రంలోని ఒక ఇజ్రాయిల్ పోలీసు గస్తీ నౌకకు, తీరంలోని సిరియన్ గస్తీదళాలకు మధ్య నేడు తుపాకి కాల్పులు జరిగాయి.

కాటంగా సైనికులపై సమితి ప్రతినిధి ఆరోపణ

షోంబీ ప్రభుత్వాన్ని బలపరచని ప్రజలపై యుద్ధం సాగిస్తున్నారని

ఎలిజబెత్‌విల్, మార్చి 8

కాటంగాప్రభుత్వాన్ని బలపరచని ప్రజలపై షోంబీ సాయుధ సైనికులు యుద్ధం సాగిస్తున్నారని ఇక్కడి సమితి ప్రతినిధి రోబర్ట్ బెనెట్ ఆరోపించారు.

అయన అధ్యక్షుడు షోంబీకి ఒకలేఖ పంపుతూ, బుకామా, లూయేనా, కంబోడో దియాంబా ప్రాంతాలలో పరిస్థితి చాలా తీవ్రంగా ఉన్నదని తెలిపారు. అయితే ఈ ఆరోపణలు నిజం కావని కాటంగాప్రభుత్వం ఖండించింది.

శ్రీ కంఠీకి మైసూర్ ముఖ్యమంత్రిత్వం

నూతన లెజిస్లేచర్ పార్టీ నాయకుడుగా ఏకగ్రీవ ఎన్నిక

బెంగుళూరు, మార్చి 8

మైసూర్ కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ నాయకుడుగా మాజీ స్పీకర్ శ్రీ యస్. ఆర్ కంఠి ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

నూతన కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ సమావేశం నేడిక్కడ జరిగినప్పుడు ఈ ఎన్నిక జరిగినది.

నూతన నాయకుని ఎన్నిక విషయంలో ముఖ్యమంత్రి శ్రీ జెట్టీ. పి.సి. అధ్యక్షుడు శ్రీ ఎస్. నిజలింగప్ప మధ్య అభిప్రాయ భేదాలు ఏర్పడటం వాటి పరిష్కారానికి దేశీయాంగ శాఖ మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి రావటం పాఠకులకు విదితమే.

ఏదో రకంగా నాయకుని ఎన్నిక ఏకగ్రీవంగా జరుపుటకు తగు ప్రయత్నం జరుగుతున్నదని ఒకవేళ అదిఫలించనట్లయితే మరొక పద్ధతి అవలంబించవలసిఉంటుందని శ్రీ శాస్త్రి నిన అన్నారు.

అవలంబించ నున్న పద్ధతేమిటో వివరించక 'అది పరిణామాలపై' ఆధారపడి ఉంటుందని శ్రీ లాల్ బహద్దూర్ శాస్త్రి ముక్తసరిగా అన్నారు.

ఈ లోగా చర్చల సందర్భంలో ప్రస్తావనకు వచ్చిన కొన్ని విషయాలను గురించి నిజలింగప్ప అతనిమిత్రులు తమలో తాము చర్చించుకొంటున్నారని వీరు వివరించారు. చర్చకు వచ్చిన విషయాలను గురించి వారు మరొకసారి సంప్రతించు కొంటున్నారని, ఏవిషయం తిరిగి తనకు వారు ఉదయం తెలుపగలరని శ్రీ శాస్త్రి పేర్కొన్నారు.

ఎన్నిక అనంతరం విలేఖరులతో మాట్లాడుతూ శ్రీ శాస్త్రి లాంఛనంగా ఎన్నిక జరగకముందు తాము తీసుకున్న అనధికార పోలింగ్‌లో శ్రీ జట్టి కన్న శ్రీ కంఠికి ఎక్కువ బలం ఉన్నట్టు తేలినదని అన్నారు. ఇంకెవరి పేరు ప్రతిపాదించ బడలేదని కూడా ఆయన అన్నారు.

ఆ తర్వాత శ్రీ జట్టి శ్రీ కంఠి పేరును ప్రతిపాదించగా శ్రీ వేదరాజ ఉర్స్ బలపరచారు. అప్పుడు శ్రీ కంఠి ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు లాల్ బహదూర్ శాస్త్రి ప్రకటించారు.

ఓడిపోయిన సభ్యులు పార్టీ నాయకత్వానికి పోటీ చేయకూడదన్న విధానాన్ననుసరించి తమ సలహాపై పి.సి.సి. అధ్యక్షుడు శ్రీ ఎస్. నిజలింగప్ప పోటీ చేయకుండా ఉండటానికి అంగీకరించారని చెప్పారు.

లెజిస్లేచర్ పార్టీ సమావేశానికి రెండు గంటల ముందు శ్రీ నిజలింగప్ప తమ వర్గంవారికి తమ నిర్ణయాన్ని తెలిపి, శ్రీ కంఠిని బలపరచవలసినదిగా వారిని కోరారని తెలుస్తున్నది.

పంచాంగం

శుక్రవారం

9-3-1962

శ్రీ ప్లవ సం॥ర ఫాల్గుణ శుద్ధ చవితి రాత్రి 2-25 వరకు. అశ్వని రాత్రి 2-10 వరకు, వర్జ్యం రాత్రి 2-10 వరకూ, వర్జ్యం రాత్రి 10-31 మొదలు 11-59 వరకు.

వ్యాపారస్తులకు: వెండిబంగారాలు తగ్గుదల, ప్రతిసూలు నిలకడ, నూనె దినుసులు మంది. మిరియాలు, మసాలా సరుకులు తేజి, ధాన్యాలు అవరాలు మంది.

రైతులకు: మామూలు పనులుచూచుకొనుట మంచిది. పశువులకు గాయాలు తగులు అవకాశములున్నవి.

మంచిచెడ్డలు: వ్యాయామ క్రీడలకు, అధికారులతో వ్యవహరించుటకు, జాబులు వ్రాయుటకు, ఉద్యోగ వ్యాపారాలకు, లలితకళలకు మంచిది. డబ్బు లావాదేవీలకు, శుభకార్య నిర్ణయాలకు, స్పెక్యులేషన్‌కు మంచిదికాదు.

అదృష్ట సంఖ్యలు:- 9-6-0

ఆంధ్ర భూమి

శుక్రవారం, మార్చి 9, 1962

మంత్రి పదవి: కావలసిన కనీసార్హతలు

కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ నాయకుడిగా శ్రీ సంజీవ రెడ్డిగారు ఏకగ్రీవంగా ఎన్నికయిన తరువాత అదే సభలో శ్రీరెడ్డిగారు చాలా గడుసయిన మాటలు కొన్ని విసిరారు.

ముఖ్య మంత్రిగా తాను తోడి మంత్రులను ఎన్నుకోవడం ఎంత కష్టమో వివరిస్తూ అన్ని వర్గాలనూ సంతృప్తి పరచే మంత్రివర్గాన్ని ఏర్పాటు చేయడం అసంభవమన్నారు. మంత్రి పదవికి అర్హులయినవారు ఆ సమావేశంలోనే సుమారు నూరుమంది ఉన్నారనీ, నూరు మంది అర్హులలో కొద్దిమందిని ఎంపికచేయడం కష్టమనీ అన్నారు.

నిజంగానే నూరుమంది అర్హులూ, ప్రతిభావంతులూ ఉన్నారా? అయితే రాష్ట్రాలన్నింటిలోకీ ఆంధ్రప్రదేశ్ తలమానిక మైనదన్న మాట. కేంద్రప్రభుత్వంలోకి తీసుకోవడానికి, సరియైన అర్హత గల వ్యక్తులు దొరక్క అటుప్రధాని నెహ్రూ బాధ పడుతున్నారు. ఆయన యిబ్బంది ప్రతిభగల వ్యక్తులు దొరక్క పోవడం, ఇక్కడ శ్రీ సంజీవరెడ్డిగారి యిబ్బంది ప్రతిభావంతులసంఖ్యకీ ఎక్కువయిపోయి వారిలో ఎవరిని ఎన్నుకోవడమనే సమస్య తేలక పోవడం.

విచిత్రంగాఉంది. యుగంధరుడూ, తిమ్మరుసూ, అక్కన్న మాదన్నలూ పుట్టిన తెలుగు గడ్డలో ప్రజాధురీణులయిన మహా మంత్రులకు కొదువ లేదంటే ఆంధ్రప్రజలకు అంత కన్న కావలసిన దేమున్నది? అయితే యిందరు ప్రతిభావంతులుండూడగానే లోగడ ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో ఒక తెలుగు మంత్రికి లంచపు జాబులసివచ్చి చీఫ్ సెక్రటరీకి సెలవు చీటీ పంపారు.

సంజీవరెడ్డిగారు అలా అన్నారంటే, అక్షరాల పండమంది ఉన్నారనికాదు. మర్యాద కోసం అలా అన్నారు. మంత్రి పదవి ఆశించేవారి సంఖ్య ఎక్కువయే సరికి అలా అన్నారు పదవులు దొరకని వారి అసంతృప్తిని వీలయినంత వరకూ తగ్గించడానికి అలా అన్నారు

మంత్రి పదవికి కావలసిన అర్హతలు నిర్దిష్టంగా ఎక్కడా సూచించబడిలేవు ప్రభుత్వంలో ఏ ఉద్యోగానికయినా కొన్ని కనీస అర్హతలుండాలిగాని మంత్రి పదవికి అక్కరలేదు విద్యార్హతల ప్రసక్తిలేదు; పరిపాలనానుభవం పూజ్యమయినా ఫరవాలేదు; వయస్సు పరిమితి లేదు. కనీసం తగుపాటి ఆరోగ్యం కూడా ఉండనక్కరలేదు. కర్ణ, నయనేంద్రియాల శక్తి పూర్తిగా సన్నగిల్లిన వారు, వయస్సు గడిచి జనన మరణ వలయదిగి, మనిషి సహాయంలేనిదే, లేచి నిలబడలేనివారు కూడా మంత్రి పదవి చేపట్ట వచ్చునన ప్రస్తావనమం అనేది పుస్తకాలలో చదవడానికీ పాఠ్యాంశాలకు ఉపన్యాసా లివ్వడానికీ తప్ప మనం ఆచరించడానికి కాదు. దేశాన్ని కరుణించి ఆ పరమాత్మనుండి పిలుపువస్తే తప్ప, గద్దెదిగే ఉద్దేశం మనకు ఏ కోశానాలేదు.

రాజకీయాలలో అర్హతల కొలబద్దలు ప్రత్యేకంగా ఉంటాయి. వర్గం, ముఠా, కులం, ప్రాంతీయ ప్రాతినిధ్యం. పదవి కోరేవాని వెనుక నున్న సభ్యుల సంఖ్య, యివి అత్యధిక ప్రాముఖ్యం వహిస్తాయి పరిపాలనానుభవశూన్యత ఫరవాలేదు. కూపస్థ మండూకంవలె సంకుచిత దృష్టి ఉంటే మరీ మంచిది. సహపుడివలె గర్వోన్నతుడు డయితే యింకా నయం. తక్కిన అర్హతలన్నీ తత్తుల్యమైనవే ఉండడం అభిలషణీయం

అటి సంప్రదాయాలకు స్వస్తిచెప్పి, శ్రీ సంజీవరెడ్డి గారు కొత్త అధ్యాయాన్ని తెరవగల్గితే, రాష్ట్రచరిత్రలోనే నవశకం ప్రారంభమవుతుంది 175 మంది సభ్యులూ అర్హులే ననుకుందాము. రెడ్డిగారూ అదే అంటున్నారు. "అందరూ సమానులే: కొందరు మాత్రం మరీ సమానులు." అన్న సూత్రం ప్రకారం శ్రీ రెడ్డిగారు ఎంపిక చెయడం అభిలషణీయం.

ఏకగ్రీవమైన ఎన్నిక అవగానే సంజీవరెడ్డిగారు ప్రసంగిస్తూ తన పరిపాలనలో అన్యాయానికీ ఆశ్రిత పక్షపాతానికీ తావుండదని వాగ్దానం చేశారు. అలాగయితే ఆ ఆశయాలను పాటించే, మంత్రులను ఎన్నుకోవాలి. ఓం ప్రథమంగా తానే ఆ ఆశయాలను పాటించి మంత్రివర్గ నిర్మాణంలో ఆశ్రిత పక్షపాతాన్ని యీషణ్మాత్రమూ పాటించకుండా, అర్హులను ఎన్నుకోవాలి కాంగ్రెసులో పుట్టి, కాంగ్రెస్‌లో పెరిగి, కాంగ్రెసే ఊపిరిగా జీవిస్తున్న శీలవంతులనూ, యువకతరంలో ప్రతిభావంతులనూ విస్మరించి, ధనరాసులున్న మాజీ జస్టిస్ పార్టీ వారినీ ఏ యెండ కా గొడుగు పట్టే అవకాశవాదులనూ, రాష్ట్ర ప్రభుత్వం తమ స్వంత జమీందారీ అనుకుని విశృంఖలంగా వ్యవహరించే వారినీ చేరదీస్తే, రెడ్డిగారి ఆశయాలు నెరవేరవు సరిగదా ఆయన కూడా ఊరికే ఆశయాలు వల్లిస్తారుగానీ, పాటి కోసం తీవ్రంగా కృషిచేయరనే అపప్రథ ప్రజలలో మిగిలి పోతుంది.

16 మంది సభ్యులుకల గుజరాత్ మంత్రివర్గ ప్రమాణ స్వీకారం

అహమ్మదాబాద్, మార్చి 8

డా॥ జీవరాజ్ మెహతా నాయకత్వంలో క్రొత్త కాంగ్రెస్ మంత్రివర్గం ఈ ఉదయం రాజభవనంలో ప్రమాణ స్వీకారం గావించినది.

ఎనమండుగురు మంత్రులు. ఎనమండుగురు ఉపమంత్రులుకలసి మొత్తం 16మంది ఆ మంత్రివర్గంలో ఉన్నారు. వారిచే గవర్నరు మెహది నవాజ్ జంగ్ ప్రమాణ స్వీకారం చేయించారు.

ఆ సందర్భంలో ప్రముఖులు చాలా మంది హాజరయ్యారు.

ప్రమాణ స్వీకారానంతరం ముఖ్యమంత్రి డా॥ జీవరాజ్ మెహతా మంత్రుల శాఖలను ఈ విధంగా వర్గీకరించారు.

డా॥ జీవరాజ్ మెహతా ముఖ్యమంత్రి-పరిపాలన వ్యవహారాలు ప్లానింగు, ఆర్థికశాఖలు.

శ్రీ రసికలాల్ పరీఖ్-రక్షణ, ఇన్‌ఫర్ మేషను, పారిశ్రామిక శాఖలు.

శ్రీ రాధాబాయ్ అదాని-సహకార, కమ్యూనిటీ ప్రాజెక్టు, పంచాయతీ, రోడ్లు, భవనాలశాఖలు.

శ్రీమతి ఇందుమతి-బెన్ సేఠ్-విద్య సాంఘికసంక్షేమం. ప్రొహిబిషన్; ఎక్సైజ్ శాఖలు)

శ్రీ హితేంద్ర దేశాయ్-రెవిన్యూ. న్యాయశాఖలు.

శ్రీ విజయకుమార్ త్రివేది-విద్యుచ్ఛక్తి, ఉత్పత్తి,సివిల్ సప్లైస్, రవాణా మునిసిపాలిటీ శాఖలు.

శ్రీ ఉత్సభాయ్ పారిక్ వ్యవసాయం, ఆటవిక శాఖలు.

శ్రీ ఆర్. మోహన్ లాల్ వ్యాస్ ఆరోగ్యం, క్షేమశాఖలకు మంత్రులు గాను-

శ్రీయుతులు బహదూర్ ఖాయ్ పటేల్, మాల్దేవిజ్ ఒడిద్రే.

శ్రీమతి ఊర్మిళా బెన్ భట్, శ్రీ దేవేంద్రభాయ్ దేశాయి, రామలిక్ లాల్ మనీర్, మూసూభాయ్ పటేల్, మాధవసింగ్ సోలంకి, భానుప్రసాద్ పాండ్యగార్లను డిప్యూటీ మంత్రులుగాను నియమింపబడ్డారు.

ముఖ్యమంత్రికి పార్లమెంటరీ కార్యదర్శిగా శ్రీ కరీంజీ రహిమ్‌చిప్పా నియమించబడ్డారని ముఖ్యమంత్రి తెలియజేశారు.

వెనుకటిమంత్రివర్గంకన్న యీ కొత్త మంత్రివర్గంలో ముగ్గురు మంత్రులు, ఒక డిప్యూటి మంత్రి కలరు. ఇందులో వెనుకటి మంత్రివర్గంలోనివారు నలుగురు వున్నారు. మిస్ ఇందుమతి చెమన్‌లాల్, శ్రీ విజయకుమార్ త్రివేది, పుర్షవ్ భాయ్ పరీఖ్ మోహన్‌లాల్ వ్యాసలు క్రొత్తవారు. డిప్యూటీ మంత్రుల్లో ఆరుగురు క్రొత్తవారున్నారు.

ఆలివర్ గుణతిలకే యూరప్ ప్రయాణం

కొలంబో, మార్చి 8

సింహళం మాజీ గవర్నర్ జనరల్ సర్ ఆలివర్ గుణతిలకే నిన్నటిరోజు ఇండియన్ ఏర్‌లైన్స్ విమానంలో బొంబాయి వెళ్ళారు. ఆయన అక్కడి నుంచి యూరప్ వెడతారు.

సింహళంలో ఇటీవల జరిగిన ప్రభుత్వవ్యతిరేక కుట్రలో అనుమానితుల విచారణ సందర్భంలో తనపేరు ప్రస్తావించినందున గుణతిలకే గత వారంలో పదవీ విరమణ చేయడం జరిగింది.

అమెరికాలో మాజీ రాయబారి విలియం గోపల్లవ గవర్నర్ జనరల్‌గా నియమితులైన విషయం పాఠకులకు విదితమే.

గుణతిలకేను బర్తరఫ్ చేశారా? లేక అతనే రాజీనామా యిచ్చారా? అని పార్లమెంటు ఎగువసభ సెనేట్‌లో నిన్న ప్రతిపక్ష సభ్యులు ప్రశ్నించారు.

గవర్నర్ జనరల్‌ను బర్తరఫ్ చేయలేదనీ, అతనూ రాజీనామా యివ్వలేదనీ, తనపదవీ కాలం ఇదివరకే పూర్తయినందున క్రొత్త గవర్నర్ జనరల్ నియామకంతో గుణతిలకే పదవీ విరమణ చేసినట్లు సభా నాయకుడు, ఆరోగ్యశాఖామంత్రి ఎ. పి. జయసూర్య బదులు చెప్పారు

నెలాఖరున నేపాల రాజు ఢిల్లీ పర్యటన

న్యూఢిల్లీ మార్చి 8

నేపాల్ రాజు మహేంద్ర "చాలా త్వరలోనే" ఢిల్లీ రావటానికి నిశ్చయించారు.

ఆయన కార్యక్రమ వివరాలు ఇంకా తెలియ నప్పటికి బహుశా ఈ నెలాఖరు ఆయన ఢిల్లీ రావచ్చునని తెలుస్తున్నది.

నేపాల్, ఇండియాకు సంబంధం కల వివిధ విషయాలపై చర్చ జరపటానికి వీలైనంత త్వరలో ఢిల్లీ రావాలని ప్రధాని నెహ్రూ ఆహ్వానం పంపిన విషయం పాఠకులకు విదితమే.

పత్రికా స్వాతంత్ర్యం కొనసాగింపు

బర్మా సైనికాధికారి ప్రకటన

రంగూన్, మార్చి 8

బర్మా సైనికవిప్లవమండలి బ్రిగేడియర్ ఆలిన్ గ్యి నిన్న ఇక్కడ పత్రికాధిపతులతో ప్రసంగిస్తూ, పత్రికలపై ఎట్టి సెన్సారింగ్ ఉండదన్నారు.

ప్రభుత్వాన్ని విమర్శించే స్వేచ్ఛ పత్రికలకు ఉంటుందనీ, అయితే దేశంలో విప్లవ వ్యాప్తికి దోహదం చేయవద్దని నవ్వుతూ అన్నారు.

పత్రికా వ్యవహారాలు పరిశీలించేందుకై అయిదుగురు సభ్యులతో ఒక పత్రికా మండలిని ఏర్పాటు చేయడం జరిగినదన్నారు.

శాంతియుత సహజీవనం సరైనది కాదట

చైనా కమ్యూనిస్టుపార్టీ పత్రిక ధోరణి

పెంకింగ్, మార్చి 8

వివిధమైన పరతులులేని శాంతియుత సహజీవనం సరైనది కాదనీ, అది మార్క్స్, లెనిన్ సిద్ధాంతాలకూ వ్యతిరేకమనీ సిద్ధాంతాలను ప్రచారంచేసే చైనా కమ్యూనిస్టు పార్టీ వారపత్రిక "రెడ్ ఫ్లాగ్"లో ఒక వ్యాసంలో పేర్కొన్నారు.

వలస రాజ్యాలచే దురాక్రమణ, పరాయి ప్రజలపై పెత్తనం తెలాయించడం, ఆంకరంగిక వ్యవహారాలలో జోక్యం కలిగించుకోవడం, యుద్ధ విధానాలు-వీటన్నిటినీ వ్యతిరేకించ కుండా సహజీవనం కొనసాగించడం దుర్లక్షణమని వ్యాసంలో వివరించారు.

యుగోస్లావియా ఉపాధ్యక్షుడు ఎడ్వర్డ్ కార్డెల్జ్ 1960 సంవత్సరంలో ప్రచురించిన "సామ్యవాద ముయుద్ధము" అనే పుస్తకంపై ఉచ్కియాంగ్ సంతకంతో వ్రాసిన సమీక్షలో పైవిషయాలను పేర్కొనడం జరిగింది.

87 పేజీల వారపత్రికలో ఈ వ్యాసం 21 పేజీలు ఆక్రమించింది.

వలస తత్వ సిద్ధాంత ప్రచారంలో కార్డెల్జ్ పాతఖామందేనని వ్యాసంలో ఆరోపించారు. యుగోస్లావ్ నాయకులు అమెరికా వలసతత్వం కోరుతున్నారని కూడా ఆరోపించడం జరిగింది.

శ్రీ గోపాలరెడ్డి ఢిల్లీరాక

న్యూఢిల్లీ, మార్చి 8

రెండు నెలలుగా మద్రాసులో చికిత్సపై వుండి, నిమ్మళించిన తర్వాత కేంద్రమంత్రి బి. గోపాలరెడ్డి నిన్న ఢిల్లీకి తిరిగి వచ్చారు.

విమానాశ్రయం దగ్గర శ్రీప్రకాశంగారు మున్నగు పెద్దలు శ్రీ రెడ్డి గారికి స్వాగతం యిచ్చారు.

దేవస్థానం బోర్డు విద్యా సంస్థలు

ప్రత్యేక నిధి స్థాపనకు చైర్మన్ సంకల్పం

తిరుపతి, మార్చి 8

తిరుమల తిరుపతి దేవస్థాన ధర్మకర్తృత్వ మండలివారు నిర్వహిస్తున్న విద్యా సంస్థల ఖర్చులకు ఒక ప్రత్యేక నిధిని ఏర్పాటు చేయాలని సంకల్పించినట్టు మండలిచైర్మన్ శ్రీ పి.ఎస్.అప్పారావు యిక్కడ తెలియజేశారు.

పై మండలి యీ నెల 15 తేదీన తిరుపతిలో సమావేశమవుతుంది.(స్వ వి)

దేశంలో భారీపరిశ్రమల అభివృద్ధి

భవిష్యత్తులో పెట్టుబడులకు అవసరమని కేంద్రమంత్రి ఉద్ఘాటన

టోక్యో, మార్చి 8

ఆర్థికవ్యవస్థ శీఘ్రగతిని అభివృద్ధి చెందాలంటే తగిన సాధన సంపత్తికల ఇండియావంటి దేశంలో భారీపరిశ్రమ అభివృద్ధి అత్యావశ్యకమని భారత ప్రభుత్వ వాణిజ్యాభామంత్రి శ్రీ నిత్యానంద కనుంగో నిన్న ఇక్కడ ఉద్ఘాటించారు.

సమితి ఆసియా దూరప్రాచ్యాల ఆర్థిక సంఘ 18వ సమావేశంలో మాట్లాడుతూ, భారతదేశంలో ఆర్థికాభివృద్ధి ఎంత శీఘ్రగతిలో కొనసాగితే ముస్తుందు పెట్టుబడి అవసరాలను సులభంగా పరిష్కరించడానికి వీలవుతుందని శ్రీ కానుంగో అన్నారు.

బస్సు గోడకు ఢీకొనగా 32 మంది మరణం

మెక్సికోలో దుస్సంఘటన

మెక్సికో, మార్చి 8

మెక్సికో నగరంలో బస్సు బ్రేకులు చెడిపోయి గోడకు గుద్దుకొన్న ఫలితంగా 32 మంది మరణించారు. 26 మంది గాయపడ్డారు.

వల్లంలోకి గంటకు 70 కిలోమీటర్ల వేగంతో కారు వెళ్తున్న సమయంలో బ్రేకులు చెడిపోయినట్లు డ్రయివర్ గ్రహించి ప్రయాణీకులకు తెలిపాడు.

మరణించిన వారిలో 12 మంది పిల్లలూ, డ్రయివరు కూడా ఉన్నారు.

కెన్నెడీ పత్రికా గోష్ఠి

(1వ పేజీ తరువాయి)

ఒప్పందం కుదరని పక్షంలో అమెరికా ప్రయోగాలు ప్రారంభించగలదని అన్నారు.

అమెరికా ప్రయోగాలు కొనసాగించినట్లయితే ఇతర దేశాలుకూడా ప్రయోగాలు ప్రారంభించవచ్చునని తాము అనుకొంటున్నట్టు కెన్నెడీ తెలిపారు.

అణ్వస్త్ర ప్రయోగాలవల్ల మానవ జాతికి కొంతకాలం పోయిన తర్వాత ప్రమాదం సంభవించవచ్చునని, అయితే ఇతర దేశాల ప్రయోగాలు జరుపుతుంటే అమెరికా చేతులుముడుచుకొని కూర్చొనటం కూడా ప్రమాదకరమేనని ఆయన అన్నారు.

న్యూగినీపై డచ్ వైఖరిలో మార్పు

సమాచారం చేరినట్టు సుకర్నో ప్రకటన

జకార్తా, మార్చి 8

పశ్చిమ న్యూగినీ వివాదాన్ని రాయబారాల ద్వారా శాంతియుతంగా పరిష్కరించుకొనేందుకు అనుకూలంగా నెదరులాండ్స్ వైఖరిలో మార్పు ద్యోతక మవుతున్నట్టు తనకు సమాచారం చేరినదని ఇండోనీషియా అధ్యక్షుడు సుకర్నో నేడొక ప్రకటనచేశారు.

రంజాన్ పండుగ ముగింపు దినాన్నాంగా నేడు ప్రార్థనలు జరిపిన అనంతరం మార్కెటుకా భవనం ముందు జరిగిన సభలో ప్రసంగిస్తూ "శాంతియుత పరిష్కారానికి ఇంకా ద్వారాలు. తెరచే ఉన్నా"యనిసుకర్నో అన్నారు.

సుకర్నో ప్రసంగాన్ని జకార్తా రేడియో ప్రసారం చేసింది.

ఇండోనీషియాపరతులను అనుసరించి రాయబారాలు జరపడానికి సంసిద్ధమవుతున్నదో లేక డచ్ తన అభిప్రాయాల ప్రాతిపదికపైనే సంప్రదింపులు కొనసాగాలని వాంఛిస్తున్నదన్న మాత్రం తనకింకా అవగాహనం కావడం లేదన్నారు.

పశ్చిమ ఇరియన్ పరిపాలనాధికారాన్ని ఇండోనీషియాకు బదలీచేసే ప్రాతిపదిక పైనా రాయబారాలు జరగాలని ఇండోనీషియ మొదటి నుంచీ వాదిస్తున్నది.

పశ్చిమ ఇరియన్ విముక్తికై డిసెంబరు 19 న ప్రజల ఆదేశాన్ని నిర్వహించేందుకై ఇండోనీషియా ప్రజలుయావన్మంది ఆయుధం కావాలని సుకర్నో విజ్ఞప్తి చేశారు.

మిర్యాల గూడెం గ్రామాధికార్ల సంఘం

హైదరాబాదు, మార్చి 8

మిర్యాలగూడా తాలూకా గ్రామాధికార్ల అసోసియేషన్ సర్వసభ్య సమావేశంజరిగింది. శ్రీ రాజేశ్వరం నారాయణరావు అధ్యక్షులు, శ్రీ సి. రమేశ్వరరావు ఉపాధ్యక్షులు, శ్రీ జి. నారాయణరెడ్డి. కార్యదర్శి శ్రీ లడ్డయ్య సహాయకార్యదర్శిగాను, ఎన్నికైనారు.

శ్రీయుతులు బి. ఎల్లయ్య, వి. అనంతయ్య, కె. గురవయ్య, వి. వెంకయ్యలను సభ్యులుగా చేర్చుకోవడమైంది.

అఖిల భారత సర్వోదయ సమ్మేళనం

గుజరాత్‌లో జరపాలని నిర్ణయం

రాజకోట, మార్చి 8

నవంబరు మాసంలో అఖిల భారత సర్వోదయ సమ్మేళనము గుజరాత్‌లో సమావేశ మవుతుందని కార్యకర్త శ్రీ వజూభాయ్ షా తెలుపుతున్నారు

గుజరాత్‌లో ప్రథమంగా జరుగబోయే యీ సమ్మేళనానికి చేయవలసిన కార్యక్రమాల విధానాలను చర్చించేందుకు యీ నెల 19 వ తేదీని అహమ్మదాబాదులో కార్యకర్తల సమావేశం జరుగుతుంది.

సమితి దళాలతో కటాంగా సైనికుల సంఘర్షణ

ఎలిజబెత్‌విల్, మార్చి 8

ఇక్కడి బెల్జియన్ పారిశ్రామిక సంస్థ యూనియన్ మినైరు కర్మాగారాల సమీపంలో సమితి కటాంగదళాలు పరస్పరం నిన్న కాల్పులు జరుపుకొన్నట్టు సమితి ప్రతినిధి తెలిపారు.

కార్మాగారాలకు వెలుపల నున్న ఇద్దరుటు నిషియాస్ గార్డులపై కటాంగా దళాలు కాల్పులు ప్రారంభించాయి కానీ ప్రాణనష్టం మాత్రం సంభవించలేదని సమితి ప్రతినిధి వివరించారు

కటాంగా అధ్యక్షుడు షోంబే ఇక్కడ నుంచి నిన్న కోల్వేడికి పయనమయ్యారు.

కాంగో కేంద్ర ప్రభుత్వ ప్రధాని సిరిల్లా అదౌలాతో సంప్రదింపులుజరపాలనిషోంబే వాంఛిస్తున్నారు.

నెల్లూరు జిల్లా రాపూరు నియోజక వర్గం నుంచి ఆసెంబ్లీకి ఎన్నికైన శ్రీ పి. సి. సుబ్బారెడ్డి.

రైలుప్రమాదంలో 12 మంది మరణం

ఇటలీలో దుర్ఘటన

రోమ్, మార్చి 8

టారి-మిలాన్ ఎక్స్‌ప్రెస్ పట్టాలు తప్పిన ఫలితంగా 12 మంది మరణించారు. 80 మంది గాయపడ్డారు.

10 పెట్టెలుగల ఈ ఎక్స్‌ప్రెస్ అత్యధిక వేగంతో పోతున్న ఫలితంగా రెయెన్న రాష్ట్రంలోని కాస్టెల్ బోలోలగ్నిస్ స్టేషన్‌వద్ద ఈ ప్రమాదం సంభవించినట్టు ఇటాలియన్ వార్తా సంస్థ ప్రకటించింది.

మంత్రివర్గంలో వెనుకబడినతరగతులకు ప్రాతినిధ్యం

హైదరాబాదు, మార్చి 8

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా శ్రీ నీలంసంజీవరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికవడం సంతోషించదగిన విషయం. ఈ సందర్భంలో తెలంగాణాలోని వెనుకబడిన జాతులవారికి మంత్రివర్గంలో వారికికూడా స్థానం చేకూర్చవలసినదిగా రెడ్డిగార్ని కోరుతూ, తెలంగాణా వెనుకబడ్డజాతుల సంఘ అధ్యక్షులు శ్రీ కె. లక్ష్మీనారాయణ ఒక విజ్ఞప్తి అందచేశారు.

కోఆపరేటివ్ హౌస్ మార్టిగేజ్ బ్యాంకు రిజిస్ట్రేషన్

హైదరాబాద్, మార్చి 8

హైదరాబాదు కో-ఆపరేటివ్ హౌస్ మార్టిగేజ్ బ్యాంకు వారుతమ సంస్థను ఆంధ్రప్రదేశ్ రిజిస్ట్రార్ ఆఫ్ కో-ఆపరేటివ్ సొసైటీలో రిజిష్టరు చేసేందుకు తగు విధానాలను తీసుకోవడానికి నిర్ణయించారు. ఈ విధముగా చెస్తే ప్రజావసరాలకు ఎక్కువ ఉపయోగపడుతుందనిపై నిర్ణయముమూడు సమావేశాల్లో చర్చించి. నిర్ణయానికి వచ్చిన విషయం.

దేశమంతటా ఈద్ ఉత్సవాలు

రాష్ట్రరాజ్‌భవన్ ముస్లిములకు గవర్నర్ శుభాకాంక్షలు

హైదరాబాదు, మార్చి 8

నేడిక్కడ రాజ్‌భవన్‌లో రంజాన్ పండుగను అమిత ఉత్సాహంతో జరిపారు. రాజ్‌భవన్‌లో పనిచేస్తున్న అన్ని తరగతుల ముస్లిం ఉద్యోగులు, వారి వారి కుటుంబ సభ్యులతో కూడా ఉత్సవాలలో పాల్గొనవలసినదిగా గవర్నర్ శ్రీ భీమసేన్ సచార్ ఆహ్వానించారు.

రాజ్‌భవన్ కుటుంబపెద్దగా గవర్నర్ అందరికీ శుభాకాంక్షలు అందచేశారు. రంజాన్ పండుగ ప్రాముఖ్యంపై శ్రీ సచార్ మాట్లాడారుకూడా.

మానవులలో సత్ప్రవర్తనను తీర్చిదిద్దుటలో నిరశనవ్రతం, ప్రార్థనల ప్రాముఖ్యతను గవర్నర్ పొక్కిచెప్పారు. అక్కడ చేరిన వారందరికీ ఆయన అభివందనలు తెలియ చేశారు.

జంట నగరాలు

హైదరాబాద్, సికింద్రాబాదు జంట నగరాలలో ముస్లింలు ఉత్సాహభరితంతో నేడు రంజాన్ పండుగ చేసుకున్నారు. నెలపొడుగునా నిరశన వ్రతం పూనిన ముస్లింలు కొత్తబట్టలు ధరించి మసీదులలో ప్రార్థనలు జరిపారు.

ఈద్గా ప్రార్థనా సమావేశంలో 50 వేల మంది పాల్గొన్నారు.ఆ ప్రదేశంలో రాకపోకల నిర్వహణకు నగర పోలీసులు విస్తృతమైన ఏర్పాటులు చేశారు. ముస్లింలు సోదర భావంతో సుభాకాంక్షలు అందజేసుకొని, విందులు చేసుకొనడంతో పండుగ సమాప్తమైంది.

కాశ్మీర్

శ్రీనగర్‌లో నేటి ఉదయం ముస్లింలు అధిక సంఖ్యలో చేరి చరిత్రాత్మకమైన జుమ్మా మసీదులో ఈదు ప్రార్థనలుజరిపారు. ప్రార్థనలలో రాష్ట్ర మంత్రులు కూడా పాల్గొన్నారు.

కాశ్మీర్‌లోయ ఇతర ప్రాంతాలలో కూడా ముస్లింలు ఈదు ప్రార్థనలు జరిపారు.

ముస్లింలను అభినందించడానికిగాను జుమ్మామసీదువద్ద అనేకమంది హిందువులు గుమికూడారు.

బొంబాయి

విస్తృత బొంబాయి నగరంలో వేలాది ముస్లింలు నేడీఉదయం మసీదులలోను ఖాళీస్థలాలలోను ఈద్ ప్రార్థనలు జరిపారు.

ఈద్ ఉత్సవాల సంఘం ఆధ్వర్యంలో పోర్టు ప్రాంతంలోని అజాద్ మైదానంలో జరిగిన ప్రార్థనా సమావేశంలో ఐక్య అరబ్ రిపబ్లిక్‌నుంచి వచ్చిన ఇద్దరు ఇమామ్‌లు ప్రార్థనలు ప్రారంభించారు

రాష్ట్రప్రభుత్వం కొత్త మంత్రివర్గంలో మంత్రిగా నియమితులైన శ్రీ సాలేభాయ్ అబ్దుల్ ఖాదర్ డెప్యూటిమంత్రిగా నియమితులైన డాక్టర్ రఫీజకారియో, ముస్లింకేశాల దౌత్యప్రతినిధులు ప్రార్థనలకు హాజరైనారు.

ఇక్కడ ఆరుహారాలపాటు విశ్రాంతి తీసుకుంటున్న కువైట్ ప్రధాని అమీర్ షేక్ అబ్దుల్లాను ప్రముఖముస్లింలు నగరంలోఉన్న అరబ్‌దేశస్థులు కలసికొని ఈద్ శుభాకాంక్షలు అందచేశారు.

జబల్‌పూర్

ఈద్ పండుగ సందర్భంగా ఇరవై వేలమంది ముస్లింలు నేడు ఈద్గా ప్రార్థనా సమావేశంలో పాల్గొన్నారు.

న్యూఢిల్లీ

రాజధాని నగరంలోని ముస్లింలు అధికోత్సాహంతో నేడు ఈద్ పండుగ జరిపారు. రంజాన్ నెల పూర్తిగా నిరశనవ్రతం పూని అన్ని దేశాలలోని తమ మతస్థుల శ్రేయస్సుకు ప్రార్థనలు జరపడం ముస్లింల ఆచారం.

ఈ రంజాన్ నెలలోనే ప్రవక్త మహమ్మద్‌కు అరేబియాలో కొరాన్ మత గ్రంథం వెల్లడి కావడం జరిగింది.

చరిత్రాత్మకమైన జుమ్మా మసీదు ఫతేపూరి మసీదు, దర్గాఖ్వాజా నిజాముద్దిన్ ఔలియాలలో ముస్లింలు అధిక సంఖ్యలో చేరి ప్రార్థనలు జరిపారు. జుమ్మా మసీదులో జరిగిన ప్రార్థనా సమావేశంలో ముస్లిం దేశాల రాయబారులు చాలా మంది పాల్గొన్నారు.

హిందువులు శిక్కులు తమ ముస్లిం మిత్రులకు ఈద్ శుభాకాంక్షలు అందజేశారు.

మరి 35 ఏళ్ళ నాటికి ప్రపంచంలో ఆహారకొరత

డాక్టర్. బి. ఆర్. సేన్ హెచ్చరిక

లండన్, మార్చి 8

విపరీతంగా పెరిగి పోతున్న జనాభా సంఖ్యను బట్టి చూస్తుంటే యిక ముప్పై అయిదు సంవత్సరాలకు ప్రపంచంలో ఆహార కొరత ఏర్పడేటట్టు కనబడు తున్నదని ప్రపంచ ఆహార వ్యవసాయ సంస్థ డైరెక్టరు జనరల్ శ్రీ బి. ఆర్. సేన్ అన్నారు.

అందుచేత ఆహార, వ్యవసాయ శాస్త్రవేత్తలు పరిశోధకులు ఆహారాభివృద్ధికై తగిన మార్గాలు కనిపెట్ట వలసిన ఆవశ్యకత ఎంతైనా ఉన్నదని సేన్ తెలిపారు.

ఇంకా- ఆహారాభివృద్ధికై కావలసిన పరికరాలను ఎక్కువగా వుత్పత్తి చేయాలనీ, యీ శాస్త్రంలో చాలా మంది కృషి చేయటానికి అవకాశాలు కల్పించి, అవి ఆచరణలో జరిగేటట్టు చూడాలని డా॥ సేన్ హెచ్చరించారు.

రాయిపూర్, మార్చి 8

ఇక్కడి గంజ్ ప్రాంతంలో ధాన్యం గోదాంసంచులు కలిగిడంగిలో అగ్ని ప్రమాదం సంభవించినది.

శ్రీ గోపాలరెడ్డి ఢిల్లీరాక

న్యూఢిల్లీ, మార్చి 8

రెండు నెలలుగా మద్రాసులో చికిత్సపై వుండి, నిమ్మళించిన తర్వాత కేంద్రమంత్రి బి. గోపాలరెడ్డి నిన్న ఢిల్లీకి తిరిగి వచ్చారు.

విమానాశ్రయం దగ్గర శ్రీప్రకాశంగారు మున్నగు పెద్దలు శ్రీ రెడ్డి గారికి స్వాగతం యిచ్చారు.

అంతరిక్షంలో సౌర పరిశోధనాగారం

విజయవంతంగా అమెరికా ప్రయోగం

కేప్‌కానవెరాల్, మార్చి 8

సూర్యమండలం నిజస్థితిని ఉన్నదున్నట్టుగా మానవునికి చూపించగల ఒక సౌర పరిశోధనాగారాన్ని అమెరికా నేడు భూమికి 300మైళ్ళ దూరాన కక్ష్యలో ప్రవేశపెటినది

4వ అంతస్తు డాలర్ల వ్యయంతో నిర్మించి మూడంచెల రాకెట్ 13 రకాల సౌర పరిశోధనలను సాగించడానికి ప్రత్యేకంగా నిర్మించిన యంత్రాలు కల ఉపగ్రహాన్ని తీసుకొని పైకి వెళ్ళినది.

ఈ పరిశోధనాగారం 96 నిమిషాలకు ఒక భూప్రదక్షిణం చేస్తున్నది.

సూర్యమండలం పుట్టు పూర్వోత్తరాల పరిశోధనకు అమెరికావారుకొన్న 11 సంవత్సరాల కార్యక్రమంలో ఈసౌర పరిశోధనాగారం ప్రయోగం తొలిమెట్టు:

ఈ ఉపగ్రహం కక్ష్యలో ప్రవేశించిన దని ధృవపరచటానికి ముందు రోదసీ పరిశోధకులు కొన్నిగంటలపాటు లేచి చూశారు. ఉపగ్రహం శాస్త్రజ్ఞులు అనుకొన్న ప్రకారంకక్ష్యలోతిరుగుతున్నది.

దాళవాయి పంటకు అదనపు నీటి సరఫరా

ముఖ్యమంత్రికి కర్నూలు-కడపకాలువ ఆయకట్టులోని రైతు పతినిధి వర్గం అభ్యర్థన

హైదరాబాదు మార్చి 8

దాళవాయి పంట నష్టానికి గురికాకుండా ఉండేందుకై కర్నూలు కడప కాలువ నుంచి సమృద్ధిగా నీటి సరఫరా చేయాలని ఆ కాలువ ప్రాంతంలోని రైతు ప్రతినిధివర్గం ముఖ్యమంత్రిని అభ్యర్థించినది

ఈ ప్రతినిధి వర్గానికి శాసన సభ్యుడు శ్రీ ఇ. అయ్యపరెడ్డి నాయకత్వం వహించారు.

ఆ కాలువకు ప్రస్తుతం వదలుతున్న వేయి క్యూసెక్కుల నీరు దాళవాయి పంటకు ఆయ కట్టులోని ప్రాంతం అంతటికీ సరిగా పోదనీ. 1800 క్యూసెక్కుల నీరయితే సరిపోతుందనీ, అందువల్ల అదనపు నీటిని వదలే ఏర్పాటు చేయాలసిన దని అభ్యర్థించారు.

ఈ విషయంలో తగు చర్యలు గైకొంటామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చినట్టు ప్రతినిధి వర్గం తెలిపింది.

"అదనపు నీటి సరఫరా జరగని పక్షంలో లక్షల విలువగల పంటదెబ్బ తింటుంది" అని పత్రికా విలేకరులతో ప్రసంగిస్తూ శ్రీ అయ్యపరెడ్డి తెలియ జేశారు.

పదవీచ్యుతులైన మంత్రులపై విచారణ జరుగదు

బర్మా సైనిక బ్రిగేడియర్ ఆంగ్ గ్యి ప్రకటన

రంగూన్, మార్చి 7

బర్మాలో సైనిక విప్లవానికి నాయకుడు జనరల్ నెవిన్ కుడిభుజమని చెప్పబడే బ్రిగేడియర్ ఆంగ్ గ్యి నేడు కొందరు విదేశ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ పదవీచ్యుతులైన బర్మా నాయకుల ఎడల సైనికవర్గాలకు సవిధమైన వ్యక్తిగత ద్వేషం లేదనీ, వారిని విచారణ జరపాలనే సంకల్పం కూడా మిలిటరీ ప్రభుత్వానికి లేదనీ అయితే వారు నిర్బంధంలో సురక్షితంగా ఉంచబడ్డారనీ అలా ఎంతకాలం ఉంచబడతారో చెప్పటం కష్టమని తెలియజేశారు.

ఏదైనా ప్రత్యేక కారణాలవల్ల వారిపై న్యాయవిచారణే జరుపవలసి వస్తే ఆ విచారణ సాధారణ న్యాయస్థానాలలోనే జరుపబడుతుందని తెలియజేశారు.

సోవియట్ నాయకుల సమాధులకు మరమ్మతులు

బెర్లిన్, మార్చి 8

మాస్కోలోని రెడ్ స్క్వేర్‌లో లెనిన్ తదితరుల సమాధులుండే ప్రదేశం చుట్టు కంచెనిర్మించబడింది. ప్రాకారం లోపల ఇటీవల పనివాళ్ళు ఏ పోపనులు చేశారు ఇటీవల జోసెఫ్ స్టాలిన్ పేరు పూర్తిగా తీసివేసేనిమిత్తం నాయకుల సమాధులపై భాగాలన్నిట్ని మార్చేస్తున్నారని, ఏదోదిక్కుమాలిన స్మశానానికి స్టాలిన్ శిథిలదేహభాగాలను తీసుకోపోయెంతవలకు జాతీయలిఖంగా ఆ పేరును కాగితంలో మూసి వేశారని ప్రజలుఅనుకొంటున్నారు.

వియత్‌నామ్‌లో కమూనిస్టు గొరిల్లాల హింసా చర్యలు

13 మంది మరణం

సైగాన్ మార్చి 7

కమ్యూనిస్టు గొరిల్లాలు గత వారాంతంలో సెంట్రల్ వియత్నామ్‌లో దాడులు జరిపి 13మంది ప్రభుత్వ దళాలను హత్య చేశారని, 8 మందిని గాయపరచారని మరో 62 మందిని పట్టుకొన్నారని మిలిటరీ విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తున్నది.

ఈ గొరిల్లాలు దేశమంతటా దాడులు జరుపుతున్నారని హాబక్ జిల్లాలో వార్తా ప్రసార మార్గాలను కూడా స్వాధీనం చేసుకున్నారని మిలిటరీ వర్గాలు వెలువడించాయి.

పంచాయతీ అధ్యక్షునికి 5 నెలల కఠిన శిక్ష

ప్రజాధనం దుర్వినియోగం చేసిన నేరంపై జిల్లా మునసబ్ తీర్పు

ఏలూరు, మార్చి 7

శ్రీ గరికిపాటి రామచంద్రరావు తమ పంచాయితీ అధ్యక్షపదవీ కాలంలో రూ 1090/ల ధనాన్ని దుర్వినియోగ పర్చారన్న నేరంపై. 5 నెలల కఠినశిక్ష వంద రూపాయల జుల్మానా విధిస్తూ శ్రీ వై. ఆర్. పావన్నగౌడ్ తీర్పు చెప్పారు. (స్వ.వి)

సూర్యమండల రహస్యాన్వేషణకు ఉపగ్రహ ప్రయోగం

కేప్ కాన్వెరాల్, మార్చి 7

సూర్యమండలాన్ని గురించి ఒక విస్పష్టమైన దృష్టిని ప్రసారించగల ఒక ఉపగ్రహం రోదసీ కక్ష్యలోనికి ప్రయోగించ బడింది. ఈ ఉపగ్రహానికి "ఓసో" అని నామకరణం చేశారు.

ఆరు నెలలపాటు ఇది పనిచేస్తుందని సూర్యమండలంలోని రహస్యములను అన్వేషించగలదని భావిస్తున్నారు.

భూమికి 350 మైళ్ళ ఎత్తున కు ప్రయోగింపబడిన ఈ ఉపగ్రహం గంటకు 17 వేల మైళ్ళ వేగం చొప్పున పరిభ్రమణం చేస్తునట్లు రేడియో సాంకేతాల ద్వారా తెలుస్తున్నదని అమెరికా రోదసీ వ్యవహారాల సంస్థ ప్రకటించింది.

కొనికి కొట్లాటకేసులో ముద్దాయిల విడుదల

ప్రాసిక్యూషన్ అభియోగం ఋజువుకాలేదని జిల్లా మునసబ్ తీర్పు

ఏలూరు, మార్చి 7

కొనికి గ్రామానికి చెందిన ముద్దాయిలు నిర్దోషులని నిర్ణయించి నల్లూరి శ్రీహరి మరో 21 మందిని విడుదల చేస్తూ అడిషనల్ జిల్లా మునసబ్ శ్రీ వై. యస్. పావన్న గౌడ్ తీర్పు చెప్పారు.

అక్రమంగా, అపాయకరమైన ఆయుధాలు ధరించి, ప్రగడ పాపారావును గాయపర్చారన్న నేరం ముద్దాయిలపై ఆరోపించబడింది.

అసలు కొనికి గ్రామంలో గ్రామతగాదాలువున్నాయి. ప్రిక్యూషన్ సాక్షులు శ్రీ గారపాటి చినకయ్య పార్టీకి చెందిన వ్యక్తులు. ముద్దాయిలు శ్రీ సూరవనేని సత్యనారాయణరావు ముఠాకుచెందినారు.

అయితే ప్రాసిక్యూషన్ కేసును రుజువుచేయలేక పోయిందనీ శ్రీ పావన్న గౌడ్ తమ తీర్పులో పేర్కొన్నారు.

శ్రీ మాగంటి వెంకటేశ్వర్రావు ముద్దాయిల తరపున వాదించారు.

(స్వ.వి.)

బడుగుదేశాల అభివృద్ధికి అమెరికా ఉద్యమం

ఆసియాఫ్రికా రాజ్యాలు పాల్గొనాలని అభ్యర్థన

టోక్యో, మార్చి 8

అమెరికా తాను ఈ దశాబ్దిలో ఎదురు చూస్తున్న ఆర్థిక ప్రగతిలో ఆసియా దూరప్రాచ్య దేశాలు పూర్తిగా పాల్గొనాలని కోరుతున్నది.

మంగళవారంనాడు ఇక్కడ ప్రారంభమైన సమితి ఆసియా, దూర ప్రాచ్య ఆర్థికసంఘం (ఇకేఫ్) 18వ సర్వసభ్య సమావేశానికి అమెరికా ముఖ్య ప్రతినిధిగా వచ్చిన ఫిలిప్ క్లట్జ్‌నిక్ సోమవారంనాడు ఈ విషయం తెలియపరచారు.

విమానాశ్రయంలో మాట్లాడుతూ ఫిలిప్ క్లట్జ్‌నిక్ ఆసియా దూర ప్రాచ్య దేశాలతో హృదయపూర్వకమైన పరస్పర అవగాహనతో కూడిన ఉమ్మడి కృషి చేయాలన్న ప్రెసిడెంటు కెన్నెడీ ఆసక్తికి అనుగుణంగా తమ ప్రతినిధివర్గం నడుచుకొంటుందనీ వెల్లడించారు.

శాంతి సాధనకు మానవ గౌరవ స్వేచ్ఛలతో ప్రజలు ఇప్పటి కంటే మేలైన జీవితం గడిపేటందుకు ఈ ప్రాంత దేశాలవారితో సమష్టి సౌభ్రాతృత్వం కొనసాగించేటందుకు ఈ దేశాలు చేసే కృషికి సాధ్యమైనంత వరకు తోడ్పడాలని అమెరికా కోరుతున్న దన్నారాయన.

క్రిందటేడాది ప్రెసిడెంటు కెన్నెడీ చేసిన "సమితి అభ్యుదయ దశాబ్ది" ప్రతిపాదనను సర్వ ప్రతినిధి సభ ఏకగ్రీవంగా అంగీకరించిన విషయాన్ని ఆయన జ్ఞప్తికి తెచ్చారు.

రాజకీయ, భద్రతల విషయాల పట్ల శ్రద్ధ వహిస్తూ ప్రపంచంలోని దుష్టశక్తులు పోవటానికి మౌలికంగా ఆర్థిక, సాంఘిక సమస్యల పరిష్కారం కావటం చాల ముఖ్యమనీ, తమ ప్రభుత్వం విశ్వసిస్తున్నదని ప్రెసిడెంటు కెన్నెడీరూపించారనిఆయన చెప్పారు.

ఈ దశాబ్దంలో తాము ఎదురు చూచే అభ్యుదయానికి ఆసియా, దూరప్రాచ్య దేశాలు పూర్తిగా పాలు పంచుకొనగలవని తాము చాలా ఆతృతతో ఉన్నామని అన్నారాయన.

రెండు వారాలపాటు జరిగే ఆ సమావేశంలో ఆసియా, ఆఫ్రికన్, లాటిన్ అమెరికన్ వ్యవహారాలలో ప్రెసిడెంటు కెన్నెడీ ప్రత్యేక సలహాదారు శ్రీ చెస్టర్ బౌల్స్ కూడా అమెరికా ప్రతినిధిగా పాల్గొంటారని అనుకొంటున్నారు.

సమితి ప్రాంతీయ ఆర్థిక సంఘాలలో ఇకేఫ్ ఒకటి. టోక్యోలో జరుగుతున్న ఈ సమావేశం మార్చి 19 వ తేదీతో పూర్తి అవుతుంది. 26 సభ్య దేశాలు, నాలుగు అసోసియేట్ సభ్య దేశాలు, అనేక అంతర్జాతీయ సంస్థలకు చెందిన 300 మందికి పైగా ప్రతినిధులు, పరిశీలకులు అందు పాల్గొంటున్నారు.

ఇకేఫ్ దేశాల మధ్య ఆర్థిక సహకారం పెంపొందించే మార్గాలను ప్రతినిధులందరూ అన్వేషిస్తారు.

ఆంధ్ర హయ్యర్ సెకండరీ బహుళార్థ సాధక పరీక్ష

హైదరాబాదు, మార్చి 7

1962 మార్చిలో జరిగే ఆంధ్ర హయ్యర్ సెకండరీ బహుళార్థసాధకపరీక్షకు హాజరయ్యే ప్రైవేటు అభ్యర్థులు, పాఠశాలల అభ్యర్థుల శాలూకు హాలు టిక్కెట్లను, అభ్యర్థుల దరఖాస్తులను అందజేసినవారికి అంచే అభ్యర్థులు విద్యాభ్యాసం చేసిన పాఠశాలల అధిపతులకు పంపడం జరిగిందని సెకండరీ విద్యాబోర్డు సంయుక్త కార్యదర్శి ప్రకటిస్తున్నారు. ఆయా విద్యాసంస్థల అధిపతుల నుంచి హాలు టిక్కెట్లను పొందడానికి అభ్యర్థులే స్వయంగా ఏర్పాట్లు చేసుకోవాలని కూడా ఆయన తన ప్రకటనలో కోరుతున్నారు.

ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీకి తిరిగి ఎన్నికైన గుంటూరు జిల్లా సహకార కేంద్ర బ్యాంకు అధ్యక్షుడు శ్రీ అలపాటి వెంకటరామయ్యకు బ్యాంకు గుంటూరు బ్రాంచి సిబ్బంది ఇటీవల సన్మానం చేసినప్పుడు తీసిన ఫోటో

సిగరెట్లువల్ల కేన్సర్ మరణాల సంఖ్య పెరుగుదల

లండన్ మార్చి 8

ఊపిరితిత్తులలో కేన్సర్ వ్యాధిసోకి బ్రిటన్‌లో గత సంవత్సరం 20 వేల మంది పైగా పురుషులు మృత్యువాత పడ్డారు.

కేన్సర్ వ్యాధివల్ల స్త్రీల మృతుల సంఖ్యకూడా మూడువేలకు పెరిగింది. ఊపిరితిత్తులలో కేన్సర్ వ్యాధి సోకడానికి కారణం సిగరెట్టు త్రాగడమేనని, ఈ విషయాన్ని వెల్లడిస్తూ ఫిజిషియన్స్ రాయల్ కాలేజీ ప్రెసిడెంటు సర్ రాబర్ట్ ప్లాట్ "పొగ త్రాగుడు-ఆరోగ్యం" అనే కాలేజి నివేదికలో పేర్కొన్నారు.

పొగత్రాగుడు వ్యతిరేక ప్రచారం కంటె పొగాకు పారిశ్రామికులప్రచారం అధికంగా ఉన్నదనీ, సిగరెట్టుకు అలవాటుపడని యువకులమకూడా ఆకర్షించె విధంగా వారి అడ్వర్ టైజ్‌మెంట్లు ఉన్నాయన్నారు.

పైపుల, చుట్టలకంటేకూడా సిగరెట్ల పొగ అత్యధికోష్ణమైనదనీ, పొగత్రాగే వారిలో సిగరెట్లలోని నికోటైన్ 90 శాతం పేరుకొంటుందనీ, ఇతరులలో 10 శాతం ఉంటుందనీ వివరించారు.

గెండె, రక్తనాళాలు, జీర్ణకోశం, మూత్రపిండాలపై నికోటైన్ ప్రభావం ముఖ్యంగా ఉంటుందనీ, పొగ త్రాగుడువల్ల మానసికంగా లాభం ఉంటుందన్నారు.

పొగాకు పారిశ్రామికుల సమాధానం

ఆరోగ్యంపై పొగత్రాగడు ప్రభావాన్ని నిర్ణయించేముందు రాయల్ కళాశాలవారు జరిపిన పరిశోధనలకంటే మరింత భారీఎత్తున పరిశోధనలు జరగాలని బ్రిటిష్ టోబాకో మాన్యుఫాక్చరర్స్ అన్నారు.

ఈ పరిశోధనల ఫలితాలు ప్రకటితమయ్యేవరకూ, ప్రస్తుత సమస్య లన్నిటికీ సిగరెట్లే కారణమనడం సమంజసం కాదని ఖండించారు.

ఆరోగ్యంపై పొగ త్రాగుడు ప్రభావాన్ని పరిశోధించేందుకై 1956 లో పొగాకు పారిశ్రామికులు ఒక స్థాయీ సంఘాన్ని ఏర్పాటు చేశారు.

ఈ సంఘం కొనసాగిస్తున్న పరిశోధనాగార నిర్మాణం ఆకురాలు కాలానికల్లా సమాప్తమవుతుంది. అనంతరం ఈ విషయంపై పరిశోధనలు జరుపుతారు.

యూనివర్సిటీ విద్యార్థులకు చవుకగా పుస్తకాలు

ప్రమాణ గ్రంథాల పునః ప్రచురణకు విద్యామంత్రిత్వ శాఖ పథకం

న్యూఢిల్లీ, మార్చి 7

భారత దేశంలో ఉన్నత విద్యా రంగంలో ఎదుర్కోవలసి వస్తున్న పెద్ద సమస్యలలో విశ్వవిద్యాలయ, కళాశాలా విద్యార్థులకు సరసమైన ధరలకు పాఠ్య గ్రంథాలూ రిఫరెన్సు పుస్తకాలూ లభించక పోవడం. భారత విశ్వవిద్యాలయాల అధ్యాపకులూ విద్యార్థులూ యీ పుస్తకాలను విదేశాలనుంచి తెప్పించు కోవలసి వస్తోంది. వీటి ఖరీదు చాలా ఎక్కువకావడం వల్ల సామాన్య విద్యార్థులూ, అధ్యాపకులూ వాటిని కొనలేక పోతున్నారు.

ఈ పరిస్థితిని సరిదిద్దేందుకు కేంద్ర విద్యామంత్రిత్వశాఖ అమెరికా రాయబార కార్యాలయం తో డ్రాటుతో చవుకగా ప్రమాణ గ్రంథాలను పునర్ప్రచురించి అందచేసేందుకు ఒక పథకం రూపొందించింది. పి. ఎల్. 400 మిగులు సరుకుల ఒప్పందం క్రింద రూపాయి నిధులను వినియోగించడం ద్వారా అమెరికా ప్రభుత్వం యీ పథకం నిర్వహణకు తోడ్పడుతుంది.

కేంద్ర విద్యామంత్రిత్వశాఖ యీ పథకం అప్పుడే రెండు ప్రమాణ గ్రంథాలను పర్చురించింది.

రేడియో వారోత్సవాలు

ముఖ్య కార్యక్రమాల ప్రసారం

న్యూఢిల్లీ, మార్చి 7

ఈ సంవత్సరపు రేడియో వారోత్సవాలు మార్చి 11-17 వ తేదీల మధ్య జరుగుతాయి. గత సంవత్సరాలలో వలెనే యీ పడుకూడా ఒక్కొక్క కేంద్రానికి ఒకటి లేదా రెండురోజులు ప్రత్యేకంగా కేటాఇస్తారు. ఈ రోజులలో ఆహ్వానితులైన సభికుల సమక్షంలో ముఖ్యమైన కార్యక్రమాలు ప్రదర్శిస్తారు. శ్రోతలు ఆకాశవాణి కేంద్రాలను స్వయంగా దర్శించడానికీ, ఆయా కేంద్రాలనుంచి ప్రసారమయ్యే కొన్ని కార్యక్రమాలను వినడానికీ అవకాశం కల్పిస్తారు. ఇతర ఆకాశవాణి కేంద్రాలకు చెందిన కార్యక్రమాలనుంచి ఎంచుకున్నవాటి రికార్డులను, ఆ కేంద్రానికి చెందిన పాత రికార్డులనుంచి ఎంచుకున్న మరికొన్ని కార్యక్రమాలనూ ప్రసారం చేస్తారు. ఇవికాక ఇతర కేంద్రాలకు చెందిన కొన్ని కార్యక్రమాలను కూడా రిలే చెస్తారు. రేడియో వారోత్సవం జరిగే వారంరోజులూ ప్రతి కేంద్రం కార్యక్రమాలు ప్రసారం చేస్తుంది. కాని సభ్యుల సమక్షంలో జరిగే కార్యక్రమాలు, మౌలికంగా ఆయా కేంద్రాల నుంచి ప్రసారమయ్యే క్రొత్త కార్యక్రమాలు ఒకటి లేదా రెండు రోజులకు మాత్రమే పరిమితమై ఉంటాయి. ఈ కార్యక్రమాలలో శాస్త్రీయ సంగీతం, లలితసంగీతం, నాటకం, అంతర్విశ్వవిద్యాలయ రేడియో పోటీలు, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రత్యేక కార్యక్రమాలు మొదలైనవి వుంటాయి. అఖిలభారత రేడియో వ్యాపారస్తుల సంస్థకూడా యీ రేడియో వారోత్సవాలలో సహకరిస్తుంది.

వచ్చే పంటకాలంలో గోధుమధరమణుగు 13 రూపాయలు

ప్రభుత్వం నిర్ణయం

న్యూఢిల్లీ, మార్చి 7

వచ్చే పంట నాటికి మేలురకపు గోధుమ ధరను మణుగు 13 రూపాయిల మేర స్థిరీకరించాలని భారత ప్రభుత్వం నిశ్చయించినట్లు తెలుస్తున్నది

అవసరమైతే ఇదే ధరను చెల్లించి ప్రభుత్వం ఈ గోధుమను కొనుగోలు చేయటానికి కూడా సిద్ధంగా ఉండనున్నట్లు ఈ ప్రకటనలో వివరించబడింది

నగరంలో జిమ్నాసియమ్ ఏర్పాటు

హైదరాబాదు, మార్చి 8

డా॥ పిసోల్‌కర్ యాజమాన్యమున ఆంధ్రప్రదేశ్ సెంట్రల్-జమ్నాసియమ్ అనే క్రొత్త సంస్థ నిన్న రూపొందింది.

మేజరు రామస్వామి అధ్యక్షులు, డా॥ పిసోల్‌కర్, కార్యదర్శి, మహమ్మద్ మొహిద్దీన్ సహాయకార్యదర్శిగా జి. రామచంద్రారెడ్డి, ఎల్. వెంకట్రామరెడ్డి, సుజాతఅలీ సభ్యులుగా ఎన్నుకోబడ్డారు.

నెవిన్‌కు చౌ-ఎన్‌లై అభినందన సందేశం

పెకింగ్, మార్చి 7

సైనిక తిరుగుబాటుతో బర్మాలో అధికారానికి వచ్చిననెవిన్‌ను కమ్యూనిస్టు చైనా ప్రధాని చౌ ఎన్ లై హృదయపూర్వకంగా అభినందించారని న్యూచైనా వార్తాసంస్థ ప్రకటించింది.

"బర్మా చైనాదేశాలమధ్య స్నేహ సహకారాలు ఇంకా పెంపొంది పటిష్ఠమవగలవని నేను పూర్తిగా విశ్వసిస్తున్నాను" అనికూడా ఒకకేబిల్‌ను చౌ ఎన్‌లై పంపినట్లు ఆవార్తాసంస్థ వివరించింది.

ఇతర శాసనసభలకు ఎన్నికైన రాజ్యసభ సభ్యులు

న్యూఢిల్లీ, మార్చి 7

రాజ్యసభ సభ్యులు 19మంది ఈఎన్నికలలో లోక్‌సభకు రాష్ట్రాలఅసెంబ్లీలకు ఎన్నికయ్యారు. వీరిలో 10మందికి మరో 64మందికి ఈనెలతో రాజ్యసభ సభ్యత్వం పూర్తి అవుతుంది.

సభ్యత్వం పూర్తిఅయి లోకసభకు ఎన్నికైనవారిలో కేంద్రమంత్రులు శ్రీ ఎస్. కె. డేడాక్టర్ కె. ఎల్. శ్రీ మాలి, శ్రీహుమాయూన్ కబీర్ శ్రీ మెహర్ చంద్ ఖన్నా రాజ్యసభ ఉపాధ్యక్షుడు శ్రీ ఎస్. వి. కృష్ణమూర్తి రావు శ్రీ మహేశ్వర్ నాయక్, శ్రీమతి యశోదారెడ్డి శ్రీమతి సావిత్రిదేవి నిగాం, శ్రీ పి. డి. హెమత్సింగ్కా ఉన్నారు. శ్రీ గ్యాన్‌సైల్‌సింగ్ పంజాబ్ అసెంబ్లీకి ఎన్నికయ్యారు.

విద్యార్థుల అంతర్గత ప్రజ్ఞ రాణింపజేయడమే అధ్యాపకుల కర్తవ్యం

ఏలూరు కళాశాల దినోత్సవంలో జిల్లా జడ్జి అభిభాషణ

ఏలూరు మార్చి 7

స్థానిక సి. ఆర్. రెడ్డి కళాశాల దినోత్సవం మొన్న జరిగింది. జిల్లా జడ్జి శ్రీ యమ్. రామమూర్తి సభకు అధ్యక్షత వహించారు.

శ్రీ రామమూర్తి ఈ క్రింది విధంగా ప్రసంగించారు:

"ప విద్యార్థి అయిన తనకు నచ్చిన విషయాలనే ఎంచుకొని కళాశాలలో చదువుకోవాలి.ఆవిద్యార్థిలోఅణగిమనిగివున్న ప్రజ్ఞా ప్రభావాలను కూడా అధ్యాపకుడైన, ఉపాధ్యాయుడైన రాణించే టట్లు చూడవలసి వుంది. కళాశాల వదలిన తర్వాత జీవితంలో ఎదురయ్యే సమస్యలను పరిష్కరించుకోగల సామర్థం విద్యార్థిలలో కల్గించాలి అందుకే కళాశాలలో తను ఏంచదివిందీ. నేర్చుకున్నదీ, సింహావలోకనం చేసుకొనడం అవసరం. వీటి అన్నిటి కంటె క్రమశిక్షణ లేని విద్యార్థి ఎందుకూ పనికి రాకుండా పోతాడు."

నర్సారావుపేట యస్. యస్. కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ రంగనాయకులు ప్రసంగిస్తూ "విద్యార్థుల అభిరుచులను తగిన విద్యావిధానం దేశంలో లేదు. ఒకవేళ ఉన్నప్పటికీ అది కొద్దిమంది ధనిక కుటుంబాలకు చెందిన విద్యార్థులు మాత్రమే దానివల్ల లాభం పొందగలుగుతున్నారు. అయినా చాలామంది విద్యార్థులు తిమ్మ క్లాసు పుస్తకాలతో బాటు విజ్ఞాన వికాసాలు కల్గించే ఉత్తమ గ్రంథాలు కూడా చదవడం అలవాటు చేసుకోవాలి. ఆ అభ్యాసం విద్యార్థుల్లో తక్కువగా ఉండడం చాలా శోచనీయం" అన్నారు.

"అంతకంటె దురదృష్టకరమైన విషయం మరొకటి ఉంది. అది-తాము బాగా డబ్బుగల వారనక్కు భావం వేషభాషల్లో చూపడం, దుబారాగా దర్జాగాఆచాయానికి మించి ఖర్చుపెట్టడం.చాలా శోచనీయం" అని కూడా శ్రీ రంగనాయకులు పేర్కొన్నారు.

కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ డి. యస్. సుబ్రహ్మణ్యం కళాశాల నివేదిక సమర్పించారు. వందన సమర్పణతో ఉత్సవం జయప్రదంగా ముగిసింది.

(స్వ. వి.)

హైకోర్టులో ప్రభుత్వ అప్పీలు త్రోసివేత

హైదరాబాదు, మార్చి 8

దొమ్మి, హత్యానేరంలో గుంటూరు జిల్లాకు చెందిన తాడిగిరి జక్కరయ్య ముప్పైతొమ్మిది మందిని నిర్దోషులుగా ప్రకటిస్తూ క్రింది కోర్టు ఇచ్చిన తీర్పుపై ప్రభుత్వం తెచ్చిన అప్పీలును ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో న్యాయమూర్తులు శ్రీ యన్.డి. కృష్ణారావు, శ్రీ కె.వి. యల్. నరసింహం త్రోసిపుచ్చారు.

1960వ సంవత్సరం జనవరినెల 27వ తేదీ రాత్రి నీలాంబరం అనే వ్యక్తిని హత్యచేసినట్లు నిందితులపై ఆరోపించడం జరిగింది.

నీలాంబరంగాయాలుతగిలినమూలంగా మరణించినవిషయం నిజమైనప్పటికీ, అందుకు నిందితులే కారకులనడానికి ఆధారంలేదని నేరాన్ని విచారించిన గుంటూరు అడిషనల్ సెషన్సు జడ్జి నిందితులను విడుదలచేశారు. ఈ తీర్పుకు వ్యతిరేకంగా ప్రభుత్వం అప్పీలు దాఖలుచేసింది.

క్రింది కోర్టు నిర్ణయాలు సరైనవని భావించి, హైకోర్టు న్యాయమూర్తులు అప్పీలును త్రోసివేశారు.

ప్రభుత్వంతరపున పబ్లిక్ ప్రాసిక్యూటరు, నిందితుల తరపున శ్రీ యన్. రాజేశ్వరరావు, శ్రీ నరసింహం హాజరైనారు.

కేరళ పత్రిక కార్యాలయం సోదా

కొన్ని పత్రాల స్వాధీనం

త్రిచూర్, మార్చి 8

మలనాడ్ కర్షక సంఘం నాయకులలో ఒకరైన పాదర్ వడక్కన్ సంపాదకత్వంలో వెలువడే "తొజిలాలి" దినపత్రిక కార్యాలయాన్ని పోలీసులు నిన్న సోదా చేసికొన్ని పత్రాలను స్వాధీన పరచు కొన్నారు.

కేరళ ముఖ్య మంత్రి శ్రీ పట్టం థానుపిళ్లైపై రాయి విసిరిన సంఘటనకు సంబంధించి ఈ సోదా జరిగినట్టు తెలుస్తున్నది.

వడక్కన్‌కు చెల్లిచేరి విషన్ వ్రాసిన ఉత్తరంతోపాటు కొన్ని ఉత్తరాలను, "తొజిలాలి" పత్రికలో కొన్ని అంశాలకు సంబంధించిన వార్తిక పత్రికలను పోలీసులు స్వాధీన పరచుకొన్నారు.

బర్మాతో సంబంధాల అభివృద్ధికి రష్యా సంసిద్ధత

మాస్కో, మార్చి 8

నూతన బర్మా ప్రభుత్వంతో స్నేహ సహకార సంబంధాలను వృద్ధిపరచుటానికి సిద్ధమేనని సోవియట్ ప్రభుత్వం నిన్న తెలియపరచినట్టు మాస్కో రేడియో ప్రకటించినది. రంగూన్‌లో బర్మా విదేశాంగశాఖకు అందజేసిన ఒక లేఖలో సోవియట్ ప్రభుత్వంపై అభిప్రాయాన్ని వెల్లడించినట్టు తెలుస్తున్నది.

బ్రిటన్ పురావస్తు పరిశోధకుల జట్టు ఇరాక్ రాక

బాగ్దాద్, మార్చి 8

క్రీస్తు పూర్వము 9, 8 శతాబ్దాల్లో అస్సీరియా రాజ్యానికి సైనిక రాజధానిగా ఉంటూ వచ్చిన నిమ్రుడ్ వద్ద పురాతన వస్తు పరిశోధన చేసేందుకు 9 మంది బ్రిటిష్ పురాతనవస్తు పరిశోధకులతో కూడిన ఒక జట్టు ఇక్కడికి వచ్చింది. ఉత్తర ఇరాక్‌లోని మొసుల్‌కు 22 మైళ్ళ దక్షిణంగా ఉండే నిమ్రుడ్‌లో ఈ జట్టు రెణ్నెల్ల పాటు ఉంటుంది.

హిమాలయారోహణకు బర్మా జట్టు

రంగూన్, మార్చి 8

పదిహేను మంది సభ్యులతో కూడిన ఒక బర్మా పర్వతారోహకుల జట్టు హిమాలయన్ మౌంటెనీరింగ్ ఇన్‌స్టిట్యూట్ సహాయంతో హిమాలయాల నెక్కే ఉద్దేశంతో సెప్టెంబరులో భారత దేశానికి బయల్దేర నున్నారు. హాకింగ్ చేత, మౌంటనీరింగ్ అసోసియేషన్ ఆఫ్ బర్మా చేత యీ జట్టు పంపించబడుతుంది. మొదటి ఏప్రిల్ నెలలో రావాలనుకున్న యీ జట్టు హిమాలయన్ మౌంటెనీరింగ్ ఇన్‌స్టిట్యూట్‌కు సెప్టెంబరు నెల అనుకూలంగా ఉండడం వల్ల తేదీ పొడిగించబడింది. వీళ్ళకు కావలసిన దుస్తులు, ఇతర పరికరాలు 2 జపాను దేశపు కంపెనీలు సరఫరా చేస్తున్నాయి.

Myers or Wasp

పంపుల సర్వీసింగు సప్లయి-అమర్చడాలకు

73889

నెంబరుకు ఫోన్ చేయండి

ఆర్. రామస్వామి

వాటర్ సప్లై స్పెషలిస్టు ప్రయివేట్ లిమిటెడ్

2670-74, ఘాన్‌మండీ రోడ్, సికిందరాబాదు

ఒరిజినల్ విభాగాలుకూడా

దొరుకును

పసిపిల్లల ప్రపంచంలో, ఎప్పుడూ వినిపించేపేరు న్యూట్రైన్

Nutrine Sweets

న్యూట్రైన్ కన్ఫెక్షనరీ కంపెనీ ప్రయివేట్ లిమిటెడ్, చిత్తూరు. ఆంధ్రప్రదేశ్

మలబార్ గ్లోరీ టాయిలెట్ సోప్

మీ వర్ఛస్సును పెంపొందించి సౌందర్యవంతులుగా చేయడానికి అత్యవసరమైన మృదువైన, స్వచ్ఛమైన సుగంధ, మనోహర సువాసన ఇతరసౌందర్యపోషక పదార్థాలు "గ్లోరీ"లో ఉన్నాయి.నేడే ఒక సబ్బును కొనండి.

గోరీ మీ చర్మాన్ని వాస్తవికంగా శోభాయమానంగా చేస్తుంది.

వెజిటబుల్ సోప్ వర్క్స్ కాలికట్

ఆంధ్ర ప్రాంతానికి డిస్ట్రిబ్యూటర్

ఓమ్ ఏజన్సీస్ 44 మహాత్మాగాంధీరోడ్, సికిందరాబాద్

నిరాయుధీకరణపై బ్రిటన్ వైఖరి

సర్‌పాల్ గోర్‌బూత్ వివరణ

న్యూఢిల్లీ, మార్చి 8

తగుతనిఖీ, కంట్రోలు ఏర్పాట్లు కల సంపూర్ణ సమగ్ర నిరాయుధీకరణను సాధించటానికి బ్రిటన్ కృషి సలుపుతూనే ఉండగలదని ఇండియాలో బ్రిటిష్ హైకమిషనర్ సర్‌పాల్ గోర్ బూత్ నిన్న ఇక్కడ అన్నారు

ప్రెస్ క్లబ్ ఆఫ్ ఇండియా వారు తమ గౌరవార్థం ఇచ్చిన విందులో మాట్లాడుతూ ఆయన ఆ విధంగా అన్నారు.

జెనీవాలో జరుగనున్న నిరాయుధీకరణ మహాసభలో అంగీకారం ఏదీ కుదరని పక్షంలో వాతావరణంలో అణ్వస్త్ర పరీక్షలు ప్రారంభించ గలమని అమెరికా చేసిన ప్రకటనపై వ్యాఖ్యానిస్తూ రాయబారి ఇదికేవలం తమ భద్రతకోసం గైకొంటున్న చర్యేనటంలో సందేహం లేదన్నారు.

ఫ్రాన్స్ నిర్ణయంపై మౌనం

జెనీవా నిరాయుధీకరణ మహాసభకు హాజర్ కాకూడదన్న ఫ్రాన్స్ నిర్ణయాన్ని గురించి వర్ణించగా ఆయన విధాన సంబంధమైన వ్యవహారాలపై వ్యాఖ్యానం చేయదలచుకోలేదని అన్నారు. అయితే జనరల్ డిగాల్ ఎవ్వరూ ప్రత్యేక వైఖరిని అవలంబిస్తూ ఉన్నారని మాత్రం అన్నారు.

నైనా సమ్మతించనిదే నిరాయుధీకరణ సమస్యపై ఎటువంటి అంగీకారం కుదురజాలదని ఆయన అన్నారు.

అణ్వాయుధ పరీక్షల నిషేధానికి తనిఖీలు ముఖ్యం

అమెరికా నిరాయుధీకరణ డైరెక్టరు ఉద్ఘాటన

వాషింగ్టన్, మార్చి 8

అణ్వాయుధ పరీక్షల నిషేధ ఒడంబడిక జరగకపోతే "ఆయుధోత్పత్తుల పోటీ తీవ్రతరం కావటం" ఒకటే మార్గమని, అమెరికా అయుధాల కంట్రోలు, నిరాయుధీకరణ ఏజన్సీ డైరెక్టరు విలియం సి. ఫాస్టర్ అన్నారు.

"సోవియట్ యూనియన్ గత ఏప్రిల్ నెలలో నిరాకరించిన పరీక్ష నిషేధ ఒడంబడిక గురించి సంభాషణలు జరపడానికి అమెరికా అత్యుత్సుకత పడుతున్నది. దానిని నిరాకరించిన తర్వాత సోవియట్ యూనియన్ వాతావరణంలో దారుణంగా అణ్వాయుధ పరీక్షలు జరిపింది. అందువల్ల రేడియో ధార్మిక ధూళి విశేషంగా బయలుదేరినందున ప్రపంచం సోవియట్ యూనియన్‌ను తీవ్రంగా విమర్శించింది. ఆందోళన చెందింది" అని శ్రీ ఫాస్టర్ ఆదివారం నాడు అన్నారు.

"మీట్ ది ప్రెస్" అనే కార్యక్రమంక్రింద టెలివిజన్‌లో ఆయన జరిపిన పత్రికా విలేఖరులతో సమావేశంలో శ్రీ ఫాస్టర్ ఈ విషయాలు చెబుతూ ఇంకా ఇలా అన్నారు: "ఈ సమస్య మీద ఎటువంటి సంభాషణలు జరిగినప్పటికీ, మార్చి 2వ తేదీన ప్రెసిడెంటు కెన్నెడి చెప్పినట్లు తగు రక్షణ లుంటే ఒడంబడిక కోసం మాత్రమే జరుగుతాయి.

"అంతర్జాతీయ కంట్రోలు ఏర్పాట్లు గురించిన ప్రతిపాదనలనుమార్పు చేయాలనే ప్రతిపాదనలను అమెరికా పరిశీలిస్తూనే ఉంటుంది. 16 దేశాల నిరాయుధీకరణ కంట్రోలు సమావేశం మార్చి 14వ తేదీన జెనీవాలో ప్రారంభమైనప్పుడు అమెరికా కొన్ని కొత్త ప్రతిపాదనలను చేస్తుంది.

"క్రిందటి సంవత్సరం సోవియట్ యూనియన్ అణ్వాయుధాలను పరీక్షలు చేసుకొనటం వలన దానికి కొన్ని ప్రయోజనాలు లభించినందున అమెరికా భద్రతకే ప్రమాదం ఉండవచ్చు నంటున్నారు. అయినప్పటికీ కూడా ఫలప్రదమైన ఒడంబడిక జరగటం కోసమే అమెరికాహృదయపూర్వకంగా ప్రయత్నిస్తుంది.

"ఈ ఒడంబడిక జరగలేదూ అంటే ఇంక ప్రత్యామ్నాయ మార్గం ఆయుధోత్పత్తుల పోటీ మరింత హెచ్చడం ఒకటే. ఎప్పటికైనా ఈ పోటీని నిల్చకపోతేమాత్రం చివరికి ప్రపంచనాశనమే. అందుచేత, న్యాయంగా తనిఖీ జరిగే అవకాశం ఉందేటట్లయితే, ఏ ప్రమాదానికైనా సరే తెలిసి ఒడంబడిక కోసం పాటు పడడానికి ప్రెసిడెంటు కెనెడీ, కృషి చేయ సంకల్పించారు.

డాక్టరు లక్ష్మీపతి 83వ జన్మదినోత్సవం

విజయవాడ, మార్చి 8

డాక్టరు ఆచంట లక్ష్మీపతి 83వ జన్మదినోత్సవ సభ విజయవాడ ఆయుర్వేద ఆరోగ్య కేంద్రంలో జరుప బడింది. సభకు శ్రీ కందుకూరి వెంకట సుబ్బారావు అధ్యక్షత వహించారు. శ్రీ మల్లెల శోభనాచలచక్రవర్తి ప్రారంభం చేశారు. ఆరోగ్య కేంద్ర నిర్వాహకులు శ్రీ ఎ. గోవిందరాజులు శ్రీ లక్ష్మీపతి జన్మదిన సందేశాన్ని చదివారు. ఆంధ్ర ప్రదేశ ఆయుర్వేద ఆరోగ్యం ప్రచారక కేంద్ర సమితి కార్యదర్శి శ్రీ కవిరాజ మోహన్ ప్రభేశ్‌లో నడుపబడుచున్న ఆయుర్వేద ఆరోగ్యకేంద్రాలు చేస్తున్న ప్రజారోగ్య ప్రచారక కార్యక్రమాన్ని వివరిస్తూ ఇందుకు శ్రీలక్ష్మీపతి చేస్తున్న సహకారాన్ని కొనియాడారు. ఆయుర్వేదాచార్య శ్రీ ముక్కామల వెంకటశాస్త్రి, శ్రీ దార్లపూడి రామబ్రహ్మశర్మ, శ్రీ మోమిడి సుబ్బరామయ్య, శ్రీ అవనిగడ్డ నాగభూషణం, శ్రీ నిరిపురపు నేతు మాధవరావు మొదలైన వారు ఆయుర్వేదానికి శ్రీ లక్ష్మీపతి చేసిన సేవను ప్రశంసించారు. శ్రీ లక్ష్మీపతి శతాయుష్మంతులై వర్ధిల్లాలన్న ప్రార్థనలు జరపటంతో సభ ముగిసినది.

నౌబత్ పహాడ్‌లో పాఠశాల ప్రారంభోత్సవం

హైదరాబాదు, మార్చి 8

నౌబత్ పహాడ్‌లో దయానంద సరస్వతి పాఠశాలకు ఆర్య ప్రతినిధి సభ కార్యదర్శి శ్రీ పండిట్ నరేంద్రజీ ప్రారంభోత్సవము చేసారు.

పాఠశాలల అవసరాలను గూర్చి డి.ఆర్. ఎస్. మేల్కోటే మాట్లాడారు

ఆకాశవాణి

శనివారం 10.3.62

హైదరాబాద్ - ఎ

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాత్ 6-35 భక్తి రంజని; (విజయవాడనుండి కేంద్రం) 6-55 కార్యక్రమ వివరణ 7-00 తెలుగులో వార్తలు 7-15 సంగీత శిక్షణ (విజయవాడ నుండి కేంద్రం) 7-30 విజయవాడ వలె 8-00 ఆంగ్లమున వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 బృందగానం 8-45 ప్రసార సమాప్తి.

మ॥ 11-40 ఉన్నత పాఠశాలలకు 12-10 మాధ్యమికపాఠశాలలకు(ఉర్దూ) 12-30 కార్మికుల కార్యక్రమము 1-00 వనితావాణి (విజయవాడ నుండి కేంద్రం) 1-30 లలితసంగీత్ పి. వి. విథల్ 1-50 తెలుగులో వార్తలు 2-00 హైదరాబాదు బి వలె 2-10 ఉర్దూలో వార్తలు 2-20 హైదరాబాదు బి వలె 2-30 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

3-45 బాలానందం 4-15 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15కన్నడశ్రోతలకు 7-00 తెలుగులో వార్తలు 7-15 ఆధ్యాత్మ రామాయణ కే 7-30 ప్రసంగం (విజయవాడ నుండి కేంద్రం) 7-40 ప్రసంగం (ఉర్దూ) 7-50 విరామ సంగీతం 7-55 శ్రోతల ఉత్తరాలకు జవాబులు (ఉర్దూ) 8-10 విరామ సంగీతం 8-15 వాద్య సంగీత్ 8-40 విరామ సంగీతం 8-45 చెప్పుకోదగ్గ వార్తలు 9-00 ఆంగ్లమున వార్తలు 9-15 ఉర్దూలో వార్తలు 9-30 అఖిలభారత సంగీత కార్యక్రమము (ఢిల్లీనుండికేంద్రం) 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్ - బి

60.12 మీ (4990 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాదు ఎ వలె 7-45 ప్రసార సమాప్తి

42.02 మీ (7140 కిలోసై)

8-00 హైదరాబాద్ ఎ వలె 8-45 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

మ॥ 11-40 హైదరాబాద్ ఎ వలె 12-10 పాటల సావిత్రీదేవి 12-30 హైదరాబాదు ఎ వలె 2-00 పాటల సావిత్రీదేవి 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

3-45 హైదరాబాదు ఎ వలె 4-15 ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాద్ ఎ వలె 6-15 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తెలుగులో వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 హైదరాబాద్ ఎ వలె 7-40 ప్రాదేశిక్ సుగమ్ సంగీత్ 8-00 హైదరాబాదు ఎ వలె 9-15 నాటిక (విజయవాడనుండి కేంద్రం) 9-30 హైదరాబాద్ ఎ వలె 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం 6-35 భక్తి రంజని: 6-55 ప్రసార విశేషాలు 7-00 తెలుగులో వార్తలు 7-15 సంగీత శిక్షణ 7-30 వెల్లూరివిథల్ రావు 8-00 ఆంగ్లమున వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 ప్రసార సమాప్తి.

మ॥ 11-30 రాష్ట్రగానము 11-40 ఉన్నత పాఠశాలలకు (హైదరాబాదు నుండి కేంద్రం) 12-10 లలిత సంగీతం 12-30 కార్మికుల కార్యక్రమము (హైదరాబాదు నుండి కేంద్రం) 1-00 వనితావాణి 1-30 కిశోర్లుల సంగీతం 1-50 తెలుగులో వార్తలు 2-00 బొమ్మరిల్లు 3-00 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తెలుగులో వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 తరతరాలుగా పంచాయతీ 8-00 వెల్లూరి విథల్ రావు 8-40 విరామ సంగీతము 8-45 హైదరాబాదు వలె 9-00 ఆంగ్లమున వార్తలు 9-15 మాధవవర్మ 9-30 అఖిలభారత సంగీత కార్యక్రమము (ఢిల్లీనుండి కేంద్రం) 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హోళీ ఊరేగింపు

హైదరాబాద్, మార్చి 8

వివిధ ఆర్యసమాజశాఖల అధ్యక్షులు కార్యదర్శులు క్షేత్రరాత్రి కిషన్ గంజి సమాజ ఆవరణలో సమావేశమయ్యారు. శ్రీ చగన్‌లాల్ విజయవర్గీయ అధ్యక్షత వహించారు. హోళీపండుగరోజున ఊరేగింపు తీసుకు వెళ్ళడానికి నిశ్చయించారు. ఆర్య ప్రతినిధి పండిట్ మంగళదేవి మహోపదేశక్ వారిని పనుగు అంబారపై నెక్కించి పూరేగింపు కార్యక్రమం సాగించుటకు వారిని పోషుటకు నిర్ణయించారు.

శ్రీయుతులు విజాయకరావు విద్యాలంకార్, నరేంద్రజీ, ఎస్. వెంకటస్వామి, కె. సీతయ్యగుప్త, ఎ. జాలరెడ్డి, గంగారాం, రాంరఖా, చగన్‌లాల్, ఎస్. దేవయ్య, రఘుదేవశర్మ వినాయకుమార్, రాజ్‌పాల్, ఎ. నారాయణస్వామి, రాజేంద్ర ప్రసాద్, శంకర్ రెడ్డి గోపన్నశర్మ, భీష్మదేవ్, బి. నారాయణ, సత్యనారాయణలు ఊరేగింపు కమిటి సభ్యులుగా ఎన్నుకోబడ్డారు.

శ్రీ సత్యనారాయణసమావేశకర్త, ఆర్థిక, ప్రచారశాఖలకు కూడా కమిటీలు ఏర్పాటు చేయడానికి శంకర్ రెడ్డి వినాయకుమార్‌లు సమావేశకర్తలుగా వున్నారు.



పదవీ విరమణ చేస్తున్న శ్రీ సంజీవయ్య మంత్రివర్గానికి గవర్నర్ శ్రీ భీమ్‌సేన్‌సచార్ ఆదివారంనాడు వీడ్కోలు విందుచేసినప్పటి దృశ్యం.

"ఓటు చేయకుండా పరదా స్త్రీలను ఆటకాయించలేదు"

ప్రత్యర్థివర్గ ప్రచారాలను ఖండిస్తూ శ్రీ ఎర్రం సత్యనారాయణ ప్రకటన

హైదరాబాద్, మార్చి 8

గత ఎన్నికలలో నగరంలో ని ఏ పోలింగ్ బూత్‌వద్ద కూడా పరదాలోని స్త్రీలపై ఎట్టి దుష్ప్రవర్తనలూ జరగలేదని హైదరాబాద్ సిటీ కాంగ్రెస్ కార్యదర్శి, శాసనమండలి సభ్యుడు శ్రీ ఎర్రం సత్యనారాయణ నిన్న ఇక్కడ స్పష్టీకరించారు.

ఓటింగు పాల్గొనకుండా కొంతమంది ముస్లిం మహిళలను అటకాయించడం జరిగినదనే వార్త వాస్తవం కాదని ఖండించారు.

ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ కార్యకర్తలపై ఇతర పార్టీలవారూ, కొంతమంది వ్యక్తులూ, మోపుతున్న అభాండాలను శ్రీ సత్యనారాయణ ఖండించారు.

నూతనంగా ఎన్నికయిన కాంగ్రెస్ యమ్.ఎల్.ఎ. కాంగ్రెస్ కార్యకర్తలపై ఎలా ఆరోపణలు చేశారో తమను ఆశ్చర్యం కలిగిస్తున్నదన్నారు.

నెదురుమదురు సంఘటనలు రెండు మూడు మినహా నగరంలో ఎన్నికల కార్యక్రమం ప్రశాంత వాతావరణంలో సాఫీగా గడిచిపోయినదన్నారు. ఈదిబజారులో జరిగిన సంఘటనలో మాత్రం కొద్దిమంది కాంగ్రెస్ కార్యకర్తలు గాయపడ్డారనీ, తక్షణమే నగర కాంగ్రెస్ సంఘం జోక్యం చేసుకొని, వివిధకులాల మధ్య సామరస్యం నెలకొనేందుకై ఒక శాంతి సంఘాన్ని ఏర్పాటు చేసినదన్నారు.

ప్రతి యువజనునికి ఓటు హక్కు ఉన్నదనీ, ఎవరి అభిమతాల ననుసరించి వారు తమ ఓటింగు హక్కు వినియోగించుకోవాలనే కాంగ్రెస్ వాంఛిస్తుందనీ, అయితే కొన్ని వర్గాలవారు దీనినీ నిరాకరించి అంతరాయం ఏర్పరుస్తుంటారనీ శ్రీ సత్యనారాయణ అన్నారు.

హనుమకొండ పాఠశాల వార్షికోత్సవం

వరంగల్, మార్చి, 8

హనుమకొండ బహుళార్థ పాఠశాల వార్షికోత్సవంలో డా॥ రావాడ సత్యనారాయణ విద్యార్థులందరు విద్యపట్ల శ్రద్ధాభక్తులు చూపించి, బాధ్యత వహించి, ముమ్మందు రాజకీయ, శాస్త్రీయ రంగాలన్నిటిలోనూ నాయకులుగా తయారవాలనీ, ముఖ్యంగా నీతి నిజాయితీలను పొందివుండాలనీ, దేశభక్తి కలిగి దేశం కోసం త్యాగం చేసేందుకు వెనుదీయకూడదని చెప్పారు.

ఇంకా, వరంగల్ పట్టణం విద్యాపీఠమని చెప్పవచ్చు. వచ్చే ఆరు సంవత్సరాలలో విశ్వవిద్యాలయం కూడ యిక్కడ స్థాపించబడవచ్చుననీఅన్ని రంగాలలోను పేరు తెచ్చుకుంటున్నందుకు విద్యార్థులను అభినందించారు,

శ్రీ టి. వి. నారాయణ అతిథులకు స్వాగతం చేప్పారు. సంఘ కార్యదర్శి నివేదిక చదివారు. ఈ సందర్భంలో విద్యార్థులు సైన్సు ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు.

ఆల్జీరియా, ఫ్రాన్స్ ప్రతినిధుల మధ్య రెండవ సమావేశం

ఇవియన్, మార్చి 8

ఫ్రాన్సు, ఆల్జీరియా తాత్కాలిక ప్రభుత్వ నాయకుల మధ్య రెండవ సమావేశం నిన్నటిరోజు ఇక్కడ ప్రారంభమైంది. అసలు సమస్యలపై దృష్టి కేంద్రీకరించి కాలహరణం లేకుండా వాటి పరిష్కారానికి ప్రయత్నించాలన్న ఆసక్తి ఉభయ పక్షాలలోను ద్యోతక మైంది.

తమ సంభాషణలను రహస్యంగా ఉంచి, పత్రికల వారికి సమాచారం అందచేయడం ప్రస్తుతానికి ఆపుచేయాలని ఉభయ ప్రతినిధి వర్గాలు మొదటి సమావేశంలో నిర్ణయించడం జరిగింది.

నిన్నటి ఉదయం 11 గంటలకు సమావేశంలో కూర్చున్న ఇరుపక్షాలు మధ్యాహ్నం ఒంటిగంట వరకు చర్చలు జరిపాయి. అక్కడి హోటల్లో భోజనం ముగించుకొని, వారు తిరిగి సమావేశమైనారు. నిన్న సాయంకాలం పొద్దుపోయేవరకు సంభాషణలు కొనసాగాయి.

నిన్నటి ఉదయం సమావేశంలో అనేక విల్లర విషయాలను చర్చించి, కార్యక్రమంలో నిర్ణయించిన అంశాలపై సంభాషణలు ప్రారంభమైనట్టు తెలుస్తున్నది.

సగరంలో నేషనల్ ట్రేడ్ యూనియన్ల ఫెడరేషన్ ఏర్పాటు

హైదరాబాదు, మార్చి 7

నగరంలోని ట్రేడ్ యూనియన్‌ల ప్రతినిధులు కొందరునేడు రంగాభవన్‌లో సమావేశమై "ఫెడరేషన్ ఆఫ్ నేషనల్ ట్రేడ్ యూనియన్స్" ను స్థాపించారు.

ఫెడరేషన్ వ్యవహారాలను నిర్వహించేందుకు అడ్‌హాక్ కమిటీని కూడా ఏర్పాటు చేశారు. ఈ కమిటీ అధ్యక్షుడుగా శ్రీ పి. రామచంద్రారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా శ్రీ కిషోర్ దత్ ఎన్నికయ్యారు. రాష్ట్రస్థాయిలో త్వరలోనే ఫెడరేషన్ శాఖను ఏర్పాటు చేయాలని కూడా ఈ సమావేశంలో తీర్మానించారు.

సగరి కార్పొరేషన్ నెలసరి సమావేశం నేడే

హైదరాబాద్, మార్చి 8

హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ నెలసరి సాధారణ సమావేశం రేపు సాయంత్రం గం॥ 8 లకు కార్పొరేషన్ భవనంలో జరుగుతుంది.

మందులకర్మాగారాల నమూనాలు

మనుభాయ్ షాకు సమర్పణ

న్యూఢిల్లీ, మార్చి 8

రిప్యా సహకారంతో హృషీకేష్‌లో స్థాపించనున్న ఆంటిబయాటిక్స్ కర్మాగార నమూనా నొకదానిని ఇక్కడి సోవియట్ రాయబార కార్యాలయంలో అధికారి ఎమ్. ఎఫ్. చెర్కోసోవ్ నిన్న ఒక సమావేశంలో కేంద్ర పారిశ్రామిక మంత్రి శ్రీ మనుభాయ్ షాకు సమర్పించారు.

ఆ కర్మాగారం పెనిసిలిన్, స్ట్రెప్టోమైసిన్, టెట్రాసైక్లిన్, నిస్టటిన్ మొదలగు మందులను ఉత్పత్తి చేస్తుంది దీని వార్షిక ఉత్పత్తి 200 టన్నుల మేర ఉంటుంది, దీనికి మార్చి 11వ తేదీనాడు శంకుస్థాపన జరుగుతుంది.

హైదరాబాద్‌లో నెలకొల్పే సింథెటిక్ మందుల కార్మాగారం, నెరియమంగళం (కేరళ)లో నెలకొల్పే ఫెటోకేమికల్ (రసాయనాల) కర్మాగారం, దుర్గాపూర్‌లో నెలకొల్పే కంటర్డాల ఫ్యాక్టరీ నమూనాలనుకూడా చెర్కోసోవ్ మనుభాయ్ షాకు సమర్పించారు.

లోక్‌సభ సమావేశం

మార్చి 12వతేదీన

న్యూఢిల్లీ, మార్చి 7

గోవా, డామన్, డయ్యాలను కేంద్రపాలిత రాష్ట్రాల జాబితాలో చేర్చేందుకు రాజ్యాంగ సవరణబిల్లును ఈ రాష్ట్ర పరిపాలనకు సంబంధించిన బిల్లును ఈ నెల 12వ తేదీన ప్రారంభం కానున్న లోక్‌సభ సమావేశంలో ప్రారంభిస్తారు.

రాష్ట్రపతి ప్రసంగంతో ఈ సమావేశం ప్రారంభమవుతుంది. గోవా, డామన్, డయ్యాల పరిపాలనకు సంబంధించి ఇటీవల జారీచేసిన ఆర్డినెన్సులకు సమర్పిస్తారు.

రాజ్యాంగ సవరణ బిల్లును లోకసభ ఈ నెల 14వతేదీన చర్చిస్తుంది,

రాష్ట్రపతి ప్రసంగం పైరాజ్యసభలో 13,14తేదీలలోనూ, లోకసభలో 15,16 తేదీలలోను చర్చ జరుగుతుందని తెలుస్తున్నది.

రైల్వే బడ్జెట్టును 19వతేదీన సాధారణ బడ్జెట్టును 14వతేదీన లోకసభలో ప్రతిపాదిస్తారు.

ఆయుర్వేద ప్రాక్టిషనర్ల సమావేశం

విజయవాడ, మార్చి 7

విజయవాడ ఆయుర్వేద ఆరోగ్య కేంద్రంలో జరిగిన రిజిస్టర్డు ఆయుర్వేద మెడికల్ ప్రాక్టిషనర్ల సభకు శ్రీ కవిరాజ మోహన్ అధ్యక్షత వహించారు. శ్రీయుతులు దార్లపూడి రామబ్రహ్మశర్మ, యం. సుబ్బారామయ్య, అవనిగడ్డ నాగభూషణం, పడిద బంగారయ్య ప్రసంగించిన పిమ్మట యీ క్రింది తీర్మానాలు ఆమోదించారు.

ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెసునకు అధిక మెజారిటి లభ్యమైనందుకు ముఖ్య, మంత్రిగా శ్రీ సంజీవరెడ్డి పదవీ స్వీకారం చేయగల అవకాశాలు లభ్యమైనందుకు హర్షిస్తూ, మంత్రి వర్గ నిర్మాణంలో దేశీయ వైద్యాభిమానం గల వారిని నియమించవలసిందిగా సభానాయకులైన శ్రీ సంజీవరెడ్డి నికోరుతూ తీర్మానించారు.

ఆంధ్రప్రదేశ్ శాసన సభాధ్యక్షులు శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు ఆకస్మిక మరణం పొందినందుకు విచారపడుతూ వారి ఆత్మ శాంతికి భగవత్ప్రార్థనలు చేశారు.

ఆంధ్ర ఆయుర్వేద బోర్డు ఆంధ్రలోని ఆయుర్వేద వైద్యుల రిజిస్ట్రేషను తిరిగి ప్రారంభించినందుకు హర్షాభినందనలు తెలుపుతూ తీర్మానించారు.

ఆయుర్వేద పితామహులు శ్రీ అచంట లక్ష్మీపతిగారికి మార్చి 8వ తేదీతో 83వ సంవత్సరం ప్రారంభమైనందుకు శుభాకాంక్షలు తెలుపుతూ ఆయన దీర్ఘాయుష్మంతులై ఆయుర్వేద సేవా నిరతులై వర్ధిల్లవలెనని అభినందన తీర్మానం చేశారు

ఏప్రిల్ 28, 29 తేదీలలో జరుగనున్న ఆంధ్ర ఆయుర్వేద బోర్డు వారి ఆయుర్వేద పరీక్షలలోను, రిజిస్టరు కాని ఆయుర్వేద వైద్యులు ప్రోత్సాహకరంగా రిజిస్టరు పొందుటకు ముందుకు రావలసినదిగా యీ విభాగవారు తీర్మానించారు. శ్రీ ఎ. గోవిందరాజులు తందన సమర్పణ చేశారు.

కేరళ ఎన్నికల పరిణామాల సమీక్ష

తిరువేంద్రం, మార్చి 8

యిప్పుడే పూర్తయిన పార్లమెంటరీ ఎన్నికల్లో కాంగ్రెసుకు 6 స్థానాలు లభించాయి. పి. ఎస్. పి. కి ఒక్కటైనా రాలేదు. కమ్యూనిస్టులకు 6 స్థానాలు లభించాయి కమ్యూనిస్టుల ప్రోద్బలంతో పోటీ చేసిన స్వతంత్రులకు మూడు స్థానాలు. ముస్లింలీగ్ అభ్యర్థులకు రెండు స్థానాలు; కమ్యూనిస్టులు బలపరచిన పి ఎస్ పి. అభ్యర్థికి. ఒక స్థానం లభించాయి. ఇంతకు అధికారంలో ఉండే పార్టీలు తమ మధ్య మొత్తం 18 స్థానాలో మూడు వంతుల్లో ఒక వంతు మాత్రమే పొందగలిగాయి. ఎన్నికలను గూర్చి సంతృప్తినీ, సంతోషాన్ని వ్యక్తపరిచే కొంత మంది కాంగ్రెసు వ్యక్తులుచెప్పేదేమిటంటేగత పార్లమెంటరీ యెన్నికలో కూడా యీ యెన్నికల్లో లాగే కాంగ్రెసుకు కమ్యూనిస్టులకు 6 స్థానాలు లభించాయని, 1957 లో కన్న పార్టీ యొక్క బలం, పరిస్థితి ఎంతమాత్రమూ తగ్గిపోలేదనీ ఒక పి. యస్. పి. మాత్రం దెబ్బతిన్నదని అన్నారు వాళ్ళు. గత యెన్నికలల్లో యితరుల బలాబలాలు చూస్తే కమ్యూనిస్టులప్రోద్బలంతో పోటీ చేసిన స్వతంత్రులకు నాలుగు స్థానాలు, ముస్లింలీగ్ కు 1 స్థానం లభించాయి. కాని యీ నాటి పరిస్థితుల్లో యివ్వటి పార్టీలకలయిక యొక్కబలాన్ని 1957 నాటి పరిస్థితితో పోల్చడం అసందర్భంగా ఉంటుంది. యింకా వాస్తవాస్తవికంగా పోల్చాలంటే యిప్పుడు పూర్తయిన ఎన్నికల్లో పార్టీల బలాబలాలను కమ్యూనిస్టు పాలన అంతమొందిన తరవాత రాష్ట్రపాలనకు 1960 లో జరిగిన ఇంచెరిం ఎన్నికల్లో వివిధపార్టీల బలాబలాలను పోల్చాలి. 1960 లో జరిగిన యెన్నికల్లో మొత్తం 126 స్థానాల్లో కమ్యూనిస్టులకు వ్యతిరేకంగా పనిచేసిన కాంగ్రెసు పి. ఎస్. పి. ముస్లింలిగ్ కలయికకు 94 స్థానాలు లభించాయి.

84 స్థానాలు అంటే 75శాతం కాంగ్రెస్ పి.యస్.పి. పార్టీలే తెచ్చుకోగలిగాయి ఇది 67 శాతం మెజారిటీ. ఈ పరిస్థితితో పోల్చిచూస్తే పార్టీ కూటమి శక్తిలో తగ్గుదల కనిపిస్తుంది. ఈ శక్తి కేవలం 33 శాతానికి దిగజారింది. ఈ పరిస్థితి సూచించేది ముస్లింలీగ్ పట్ల కాంగ్రెస్ వారి నిమ్మకిసామి ద్రోహం యొక్క ప్రథమ ఫలాలు. ప్రస్తుతం రాజకీయ వాతావరణంలో కనిపించే సూచనలు చూస్తే వచ్చే ఎన్నికల్లో ఈ ఎన్నికలు మామూలుగా ప్రజలనుకునే దానికన్న ముందుగానే జరగవచ్చు. ఈ పార్టీల కూటమిని కూలదోసి కమ్యూనిస్టు పార్టీ విజయవంతంగా గద్దెఎక్కగలుగుతుందని తోస్తుంది. నామకార్థం ముస్లింలీగ్ సహాయ నిరాకరణ చేసినప్పటికీ ఈ పరిస్థితి ఏర్పడగలదు.

1960 లో యెన్నికలయింతరవాత కమ్యూనిస్టులకు వ్యతిరేకంగా యేర్పడ్డ పార్టీలకూటమి పూర్తిటరం అధికారంలో ఉండగలుగుతుందనిపించింది. అయితే మరి ఆ కూటమి యింతలో యీస్థితికెలా దిగజారింది? దీనికి బాధ్యతను రాష్ట్రంలోను, కేంద్రంలోను కాంగ్రెసులోని వ్యవస్థను చక్కపెట్టుకునే ఒక విభాగం పనిచాలి ఉంటుంది. పి.ఎస్.పి. తో కలిసి అధికారంలోకిరాగలగ్గానే కాంగ్రెసు నమ్మకంతో తనతోపాటున్న ముస్లింలీగ్‌కు నమ్మక సామిద్రోహం చేసింది, 1960 ఎన్నికల్లో కమ్యూనిస్టుల్ని ఓడించటంలో ముస్లింలీగ్ చేసినపని నిజంగా, చెప్పుకోదగ్గది. కాని కేరళ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ వారు ఏమాత్రం రాజకీయతంత్రజ్ఞతను ప్రదర్శించకుండా ముస్లింలీగ్‌తో వైరుధ్యాన్ని ప్రదర్శించారు. ముస్లింలీగ్ వారు కాంగ్రెస్ వారి నమ్మకద్రోహాన్ని వారిద్వంద్వ విధానాన్ని నలుగురికీ కనబరిచారు. యిదిలా ఉండగా పి.ఎస్.పి లో తీవ్రమైన పగుళ్ళు కనిపించాయి. యిది కమ్యూనిస్టులకు మరింత ఉత్సాహాన్ని, సంతోషాన్ని యిచ్చింది. కాంగ్రెస్ భవితవ్యం కాంగ్రెసును బలపరిచే యితరపార్టీలమీద ఆధారపడి ఉంది. యప్పుడున్న పరిస్థితుల్లో మళ్ళీ కమ్యూనిస్టులు వచ్చే ఎన్నికల్లో అధికారానికి రావడంలో ఆశ్చర్య ముండదు.

కోళ్ళ ఆహారంపై నగరంలో పరిశోధన

అంతర్జాతీయ అభివృద్ధి సంస్థచే కోడిపిల్లల బహూకరణ

హైదరాబాద్, మార్చి 8

విమానాలు, ఓడలు బండ్లలో 3000 మైళ్లు పయనించిన 2,500 కోడిపెట్టలు హైదరాబాదు చేరుకొన్నవి. ఎక్కువ మన్నికగానూ, పుష్టికరంగానూ ఉండే కోడి మేత తయారు చేయడానికీ. గుడ్లను ఉత్పత్తి ఎక్కువ చేయటానికీ పరిశోధనలు జరిపేటందుకు ఒక్కరోజు వయస్సు కోడిపిల్లలను ఉస్మానియాయూనివర్సిటీ వెటర్నరీ కాలేజికి అమెరికా ప్రభుత్వ విదేశీసహాయసంస్థ ప్రత్యేకంగా బహూకరించింది.

అమెరికా అంతర్జాతీయ అభివృద్ధి సహాయసంస్థ (యు. ఎస్. ఏ. ఐ. డి) వారు ఇండియాకు ఇంతకు ముందు ఇలాంటి కోడిపిల్లలను నాలుగుసార్లు పంపించారు. ఆ వెటర్నరీ కాలేజీలో యు. ఎస్. ఏ. ఐ. డి. పనుపున కోళ్ల నిపుణుడుగా పనిచేస్తున్న డాక్టర్ ఎరల్ ఎన్. మూర్ ఆ పరిశోధనలో సహాయం చేస్తారు.

ఇన్-క్రాస్ లేయర్ కోళకు చెందిన ఆ కోడిపిల్లలను ఇటలీలోని ఆర్బర్ ఫర్మ్స్ కోళ్ళ క్షేత్రం నుంచి పంపించారు. ఇండియాలో ఏడాదికి సగటున కోడి 53 గ్రుడ్లు మాత్రమే పెడుతుందని, ఈ ప్రత్యేకకోళకు చెందిన లెల్లా లెగ్‌హార్న్ కోడి 200 మొదలు 250 వరకూ గ్రుడ్లు పెట్టగలదని డాక్టర్ మూర్ చెప్పారు. ఇక్కడి స్థితిగతులకు ఈ కోళ్లు అలవాటు పడగలిగితే ఒక్కొక్క పెట్టకు 10 రూపాయలు లాభం సంపాదించ వచ్చునని ఆయన అన్నారు.

ఇండియాలో కోళ్ల పెంపకం లాభసాటి వ్యాపారంగా పెంపొందవీలవుతుందని ఆ అమెరికన్ నిపుణుడు అభిప్రాయపడుతున్నారు. సామాన్య భారతీయ రైతుకు కోళ్ల పెంపకం చౌకగానూ, ఎక్కువ లాభకరంగానూ ఉండే అనేక పరిశోధన పథకాలను డాక్టరు మూర్ 1956 జూలైలో ఇండియాకు వచ్చినప్పటినుంచీ నిర్వహిస్తున్నారు.

కోళ్లు ఇష్టమొచ్చిన చెత్త చెదారం తిని అనారోగ్యంతో బాధపడకుండా బలంగా తిరిగేటందుకు, పారిశ్రామిక సంస్థలో మిగిలిపోయిన పదార్థాల నుంచి పుష్టికర ఆహార పదార్థాలను డా॥ మూర్ ఆయన సహచరులు తయారు చేశారు.

శాశా ఆయిల్ మిల్స్ వ

ఇండియా ఎన్నికలపట్ల పాక్ పత్రికల రంధ్రాన్వేషణ వైఖరి

కరాచి, మార్చి 8

ఇటీవల ఇండియాలో జరిగిన మూడవ సాధారణ ఎన్నికలకు సంబంధించిన విషయాల పట్ల పాకిస్తాన్ పత్రికలు ఉపేక్షా భావాన్ని ప్రకటించాయని కరాచీలోని పి. టి. ఐ. విలేఖరి తెలిపారు.

ఎన్నికల సందర్భంలోని రాజకీయ పరిస్థితులను అవత్రికలు యథాతథంగా ప్రకటించక పోగా విరుద్ధంగా చిత్రించాయి.

ఎన్నికల సందర్భంలో వివిధ రాజకీయ వర్గాలమధ్య అక్కడక్కడ జరిగిన అల్పమయిన సంఘర్షణలను పాకిస్తాన్ పత్రికలు గొప్పగా చిత్రించి పేజీలను నింపారుగాని ఎన్నికలపట్ల భారత ప్రజలు కనబరుస్తున్న సమధికోత్సాహాన్ని ఓటు హక్కును వినియోగించుకోడానికి పోలింగు కేంద్రాలకు అత్రతో వెళ్లే సంఘటనను ప్రకటించలేదు.

తిరుపతి మునిసిపాలిటీకి 28 వేల మిగులు బడ్జెట్

కొత్తసంవత్సరంలో ఉద్యోగులకు గృహనిర్మాణం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

తిరుపతి, మార్చి 8

తిరుపతి పురపాలకసంఘం చైర్మన్ శ్రీ జి. సి. సుబ్రహ్మణ్యం అధ్యక్షతను సమావేశమై 1962-63 వ సంవత్సరం మునిసిపాలిటీ బడ్జెట్‌ను ఏకగ్రీవంగా ఆమోదించింది.

అసెంబ్లీ స్పీకర్ శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు మాజీ కౌన్సిలర్ శ్రీ పి. సుందరయ్యల మృతిపట్ల సంతాపం ప్రకటిస్తూ సమావేశ ప్రారంభంలో తీర్మానం ఆమోదించారు.

కమీషనర్ శ్రీ ఇ. రామచంద్రన్ ప్రతిపాదించిన బడ్జెట్‌లో రు. 27,894 లు మిగులు చూపెట్టారు. ఆదాయం రు. 3,97,327 లు. వ్యయం రు. 3,69,433 లుగాను ప్రతిపాదించడం జరిగింది.

1961-62 వ సంవత్సరం బడ్జెట్‌లో సవరించిన ప్రతిపాదనల ప్రకారం రు. 4,26,112 లు రాబడి, రు. 3,23,677 ఖర్చు చూపెట్టారు.

కొత్త సంవత్సరం బడ్జెట్‌లో రు. 1,57,704 లు ప్రిజర్వేటరీ నిధి క్రింద కేటాయించడం జరిగింది. అయితే మూడవగ్రేడు మునిసిపాలిటీకి నిర్ణయించిన పరిమితికన్నా ఈ మొత్తం అధికంగాఉంది.

హైస్కూలు భవనాలు నిర్మించేందుకు ఒకటిన్నరలక్ష రూపాయలు విశాఖం బడ్జెట్ ప్రతిపాదనలలో చేర్చారు. రానున్న ఆర్థికసంవత్సరంలో మిడిల్ స్కూలును హైస్కూలుగా మార్చేందుకు మునిసిపాలిటీ ఉద్యోగులకు ఇళ్ళు కట్టేందుకు నిర్ణయించారు.

పట్టణంలో రోడ్లు నిర్వహణకుగాను 55 వేల రూపాయలు కేటాయించారు.

రెస్ట్‌హౌస్‌లో గదికి రోజుకురూపాయలు రూపాయలు చార్జి వసూలుచేయాలని తీర్మానించారు.

మధ్యప్రదేశ్ స్వతంత్రసభ్యుల సమావేశం

భోపాల్, మార్చి 8

మధ్యప్రదేశ్ అసెంబ్లీకి ఎన్నికైన స్వతంత్ర సభ్యుడు శ్రీ సూర్యదేవ్ శర్మ తక్కిన స్వతంత్రసభ్యులను ఈ నెల 11వ తేదీ భోపాల్‌లో సమావేశపరుస్తున్నారు. తమ భవిష్యత్ కార్యక్రమాన్ని నిర్ణయించేందుకు ఈ సమావేశం ఏర్పాటుచేశారు.

స్వతంత్రసభ్యులమధ్య ఐక్యమత్యం సాధించాలని శ్రీ శర్మ ఉద్బోధించారు. కాంగ్రెసుపార్టీలో చేరరాదని, శాసన సభలో తాము ప్రత్యేకవర్గంగా వ్యవహరించవలెనని ఇటీవల ఇండోర్‌లో సమావేశమై స్వతంత్రసభ్యులు చేసిన ప్రకటనతో ఆయన విభేదించారు.

అమెరికా తూర్పుకోస్తాలో తుఫాను

26 మంది మరణం, వేలకొలది గృహాలు నేలమట్టం

వాషింగ్టన్, మార్చి 8

అమెరికా తూర్పుకోస్తా ప్రాంతంలో భయంకరమైన తుఫాను సంభవించింది. ఆ ప్రదేశంనుంచి ప్రజాసేకాన్న సురక్షిత ప్రాంతాలకు తరలించే కార్యక్రమం చురుకుగా సాగుతున్నది.

ఈ తుఫానులో కనీసం 26 మంది మరణించి ఉంటారు. మరో 7 గురు కనిపించడంలేదు. వందలకొలది గృహాలు కొట్టుకుపోయాయి. వేలకొలది గృహాలలో పరదలను పగులకొట్టివేశారు. లక్షల డాలర్ల విలువగల ఆస్తికి నష్టం వాటిల్లింది.

నగర కార్పొరేషన్ సమావేశం

హైదరాబాదు, మార్చి 8

హైదరాబాదు కార్పొరేషన్ రేపు సమావేశమై అసెంబ్లీ స్పీకర్ శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు ఆకస్మిక మరణానికి సంతాపం తెలుపుతుంది.

ఇతర కార్యక్రమం లేకుండా సమావేశాన్ని వాయిదావేస్తారు.

నలకుంటలో ధర్మ ఆస్పత్రి

హైదరాబాదు, మార్చి 8

హైదరాబాదు లయన్స్‌క్లబ్ నల్లకుంటలో ధర్మఆస్పత్రిని నడుపుచున్నది.

లోగడ ప్రకటించిన విధంగా కాకుండా ఈ ఆస్పత్రిలో ఉదయం 8-30 గంటలనుంచి 11-30 గంటల వరకు తెరవబడి ఉంటుందని క్లబ్బు ఆరోగ్య సంక్షేమసంఘ అధ్యక్షుడు తెలియజేస్తున్నారు.

ప్రజాసోషలిస్టుపార్టీ కార్యవర్గ సమావేశం

పాట్నాలో ఏప్రిల్ 3వ తేదీ ప్రారంభం

న్యూఢిల్లీ, మార్చి 8

ప్రజాసోషలిస్టుపార్టీ జాతీయ కార్యవర్గం వచ్చేనెల 3 వ తేదీ పాట్నాలో సమావేశమౌతుందని తెలుస్తున్నది. సాధారణ ఎన్నికల తర్వాత మొదటి సారిగా జరుగుతున్న కార్యవర్గ సమావేశం మూడు రోజులపాటు కొనసాగుతుంది.

సమావేశంలో ఎన్నికలమూలంగా పార్టీ పరిస్థితిని సమీక్షించి, భవిష్యత్ కార్యక్రమాన్ని నిర్ణయించడం జరుగుతుంది.

ఆల్జీర్స్ వీధిలో ముసిం మృతదేహం

ఆల్జీర్స్, మార్చి 8

నేడు, ఆల్జీర్స్‌లో గొంతునులిమి చంపివేసిన కారణంగా మరణించిన ఒక ముస్లిం మృత కళేబరాన్ని గస్తీ పోలీసులు కనుగొన్నారు. యూరోపియన్ రహస్య సైనిక సంస్థకు సంకేతమైన "ఓ. ఎ. యస్" అన్న అక్షరాలు నల్లసిరాతో ఇతని దేహంపై ఉన్నవి.

గోవాలో లఘుపరిశ్రమల స్థాపన

అవకాశాలు విస్తృతంగా కలవని డాక్టర్ శర్మ ప్రకటన

పాట్నా, మార్చి 8

గోవాలోని గనుల ప్రాంతంలోను, మార్మగోవా రేవుప్రాంతంలోను చిన్న చిన్న వర్క్‌షాపులను స్థాపించడానికి విస్తృత అవకాశాలున్నాయని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖలోని లఘు పరిశ్రమల శాఖ ఉద్యోగి డాక్టర్. ఎస్. ఎల్. శర్మ నేడు ఇక్కడ విలేఖరులకు తెలిపారు.

డాక్టర్ శర్మ, మరి నలుగురు అధికారులతో కలిసి గోవాలో లఘుపరిశ్రమల స్థాపనకుగల అవకాశాలను పరిశీలించేందుకు ఇక్కడికి వచ్చారు.

వీరు గోవాలోని వివిధప్రాంతాలలో పర్యటించారు.

ఈ ప్రాంతాలలో విస్తృత అవకాశాలు ఉన్నాయని, లఘుపరిశ్రమలను స్థాపించడంవల్ల పారిశ్రామికరణతో పాటు పెచ్చుమందికి ఉద్యోగాలు లభించగలవనిడాక్టర్ శర్మ వివరించారు.

అయితే పరిశ్రమలను స్థాపించడానికి సుశిక్షణ పొందిన వారు విద్యుచ్ఛక్తి తగినంత లభించడం లేదని అన్నారు.

గనుల పరిశ్రమలకుసంబంధించి సర్వే జరగాలని, శిక్షణాపథకాలను రూపొందించాలని ఆయన సూచించారు. చెపలను పట్టడానికి అవసరమయ్యే వలలకు పడవలకు సంబంధించిన విషయాలను కూడా ఆయన పరిశీలించినట్టు తెలిపారు.

ఈ పరిశీలక బృందం ఈ వారాంతానికి ఢిల్లీ వెడుతుంది. కేంద్ర వాణిజ్య పరిశ్రమల శాఖకు తమ నివేదికను సమర్పిస్తుంది.

ఇంజనీరింగ్ విద్యుత్ పరికరాలఎగుమతుల పెరుగుదల

లండన్, మార్చి 8

బ్రిటన్‌లో ఇంజనీరింగ్ విద్యుత్ పరికరాల ఉత్పత్తి కిందటి సంవత్సరంకంటే 1961 లో పెరిగినది. ఉత్పత్తి నూటికి 6 వంతులూ ఎగుమతులు నూటికి 11 వంతులూ పెరిగినది.

బ్రిటిష్ టెలివిజన్‌లో నెహ్రూ విశేషాల ప్రసారం

లండన్, మార్చి 8

ఫిబ్రవరి 27 తేదీన బ్రిటిష్ బ్రాడ్‌కాస్టింగ్ కార్పొరేషన్ ప్రసారం చేసిన శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ గుణగణాల వివరణ ప్రసారాన్ని (మాన్ ఆఫ్ ది టూడేస్) 65,00,000 లమంది బ్రిటిష్ వారు చూచారని అంచనా.

"హారో, కేంబ్రిడ్జిలలో విద్యాభ్యాస కాలం నుంచీ ప్రస్తుత ఎన్నికల కాలం వరకూ శ్రీ నెహ్రూ గుణగణాలను వివరించే కార్యక్రమా"లని డెయిలీ టెలిగ్రాఫ్ పత్రికలో ఎల్. మార్స్ లాండ్ డాంకర్ వ్రాశారు ఈ ప్రసారం గురించి.

ఈ కార్యక్రమంలో శ్రీనెహ్రూను ప్రశంసించిన వారిలో మౌంట్‌బాటెన్ ప్రభువు ఒకరు. శ్రీ నెహ్రూ కంఠస్వరమును ఈ ప్రసారంలో అక్కడక్కడ మాత్రమే వాడారు మహాత్మా గాంధీ నిర్యాణానంతరం శ్రీ నెహ్రూ అన్న "మన జీవితాల నుంచి జ్యోతి అంతర్ధాన మైనది. ఎక్కడ చూచినా చీకటి" మాటలను ఈ కార్యక్రమంలో వాడినారు. "అదుగో! అతనే వక్త శ్రీ నెహ్రూ"అన్నారు మార్స్ లాండ్ డాంకర్.

ప్రసారమును డెయిలీ మెయిల్, డెయిలీహెరాల్డ్ పత్రికలు కూడా ప్రశంసించినవి.

"విద్యార్థులు బ్రిటన్‌కు రావడానికి అవరోధం ఉండదు"

శ్రీ బట్లర్ వివరణ

లండన్, మార్చి 8

"విద్యా సముపార్జనకు కామన్వెల్త్ దేశాలనుంచి బ్రిటన్‌కు వచ్చే యువతీ యువకులకు అవరోధం కల్పించడం వలస నిరోధబిల్లు ఉద్దేశంకాదు" అని కామన్సుసభలో వలస నిరోధం బిల్లుపై చర్చ సందర్భంలో దేశీయాంగ మంత్రి శ్రీ ఆర్. ఎ. బట్లర్ వివరించారు. బిల్లుకు కామన్సుసభ ఫిబ్రవరి 27వ తేదీన ఆమోదించినది.

ఆంధ్ర విశ్వవిద్యాలయం అధ్యాపకునికి బ్రిటిష్ ఉపకార వేతనం

లండన్, మార్చి 8

ఆంధ్ర విశ్వవిద్యాలయంలో జియాలజీఅధ్యాపకుడు డాక్టరు సి. సి. నరసింహమూర్తి కి రాయల్ సొసైటీ, నఫీల్డ్ సంస్థల కామన్వెల్త్ విద్యాసము పార్జన ఉపకారవేతనం లభించినది. ఈ సౌకర్యంతో డాక్టరు నరసింహమూర్తి కేంబ్రిడ్జ్ విశ్వవిద్యాలయంలో పెట్రోలో జియాలజీలో ఒక సంవత్సరం పరిశీలనలు జరుపుతారు.

లోధ్‌పూర్ ఎమ్. బి. ఎమ్. ఇంజనీరింగ్ కాలేజ్ అధ్యాపకుడు శ్రీ ఆర్. డి. సింగ్‌కు కూడా యీ సౌకర్యం లభించినది. బ్రిటన్‌లో గనుల త్రవ్వకం పద్ధతులను మార్చినుంచి జూలై వరకూ ఈయన పరిశీలిస్తారు.

'కళల చరిత్రాభ్యసనం' చాలా ప్రయోజనకరం

లండన్, మార్చి 8

"ఒక కళ చరిత్ర బాగా తెలిస్తే కళా దృష్టి పెంపొందుతుంది. సమదృష్టి అలవడుతుంది" అన్నారు బరోడా విశ్వవిద్యాలయం అధ్యాపకుడు శ్రీ రతన్ పారిమూ లండన్‌లోని కర్టాల్డ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆర్ట్‌లో కళా చరిత్రలో డిప్లొమా తీసుకుంటూ పొందుతున్నారు. ఇప్పుడు పశ్చిమ యూరోపు తిరిగి జాన్స్ యుగం నాటి కళ, 19వ శతాబ్దం మధ్య నుంచి ఇప్పటి వరకూ కళల అభివృద్ధి గురించి ప్రత్యేక పరిశీలన జరుపుతున్నారు. 1960 డిసెంబరు నుంచీ వారి భార్య కూడా వారితో కూడా వస్తూ పనిచేస్తూన్నారు. ఇంగ్లండ్‌లో తిరుగుతూ ప్రత్యేకించి శిక్షణ పొందుతున్నారు. ఈమధ్య ఇటీవల జరిగిన ఆసియా దేశాలు కళాకారుల బొమ్మలప్రదర్శనలో పిల్లలయా చిత్రాలను ప్రదర్శించారు.

కిసాన్ సంఘ ఆఫీసు మార్పు

హైదరాబాదు, మార్చి 8

ఇంతవరకూ నాంపల్లి కమానులో వున్నట్టి కిసాన్ సంఘ ఆఫీసు, ఇప్పుడు ఆబిడ్ రోడ్డుకు మార్చబడినది. ఆఫీసు కార్యదర్శి శ్రీ జి. నర్సింగరావు తెలుపుతున్నారు.

బస్సుబోల్తా

ఒంగోలు, మార్చి 8

శివరాత్రికి ఒంగోలునుండి శ్రీ శైలం పోవుచున్న "వ్యాన్" చీమకుర్తి-పొదిలిమధ్య బోల్తాపడినందున 27 మందిని 8 వ తారీకు సాయంకాలమున ఒంగోలు ప్రభుత్వ వైద్యశాలలో చేర్పించి. గాయపడిన 27 మందిలో 17మంది స్త్రీలు. ఈ యాత్రికులు కావలి పాలూరు కాకొత్తపల్లి గ్రామమునకుచెందినవారు అందులో 8 మందిని ఆసుపత్రి నుండి డిశ్చార్జిచేసిరి. మిగతా 19 మంది ఆసుపత్రిలో చికిత్సపొందుచున్నారు.

లారీ క్రిందపడి మరణాలు

ఒంగోలు, మార్చి 8

ఇటీవల ఆర్దంకి- బొడ్డువానిపాలెం (ఒంగోలుతాలూకా) మధ్య జరిగినలారీ ప్రమాదములో టి. ప్రసాదరావు, వయస్సు, 16, మరణించగా, కృష్ణమూర్తికి, బలమైన గాయములుతగిలినవి. ఈ సంఘటన, ప్రయిద్దరుఒకే సైకిలుమీద వారిపూరు కొడ్డువాని పాలెమునకు వచ్చుచుండగా ఎదురుగా వచ్చుచున్న లారీ సైకిలును గుద్దుకొనగా, జరిగినదని తెలియవచున్నది.

ఇటువంటి ప్రమాదము యిటీవల యిద్దరు కుర్రవాండ్రు ఒకే ప్రాయమున తోడ్పడుచుండగా సిమెంటు మూటలను ఒంగోలు నచ్చుచుండగా ప్రమాదవశముగ ముందిగొండ వంతెనమీద (యిక్కడికి 8 మైళ్ళదూరము) బస్సుక్రింద పడగా యం. వెంకటేశ్వర్లు, వయస్సు 13 సం. అక్కడనే మరణించెను. రెండవ కుర్రవాడు చికిత్సపొందుచున్నాడు.

కృశ్చేవ్, కెన్నెడీ టెలివిజన్ ఇంటర్వ్యూ వాయిదా

వాషింగ్‌టన్, మార్చి 8

ఈ సెలవుదినాలలో ప్రసారాజికి నిర్ణయించ బడిన కెన్నెడీ, కృశ్చేవ్‌ల టెలివిజన్ ఇంటర్వ్యూ వాయిదా వేయబడినట్టు వైట్ హౌస్ నేడు ప్రకటించింది.

"ఇండోనీషియాను రక్షించ చూస్తున్నదా"?

ఆస్ట్రేలియా లేబర్ పార్టీ నాయకుని అనుమానం

కాన్‌బెర్రా, మార్చి 8

పశ్చిమ న్యూగినీ వివాదంపై ఇండోనీషియా, డచ్ ప్రభుత్వాలు రాయబారాలు జరపడానికి అనుకూలమైన వాతావరణం ప్రస్తుతం ఏర్పడినదని పార్లమెంటులో ప్రసంగిస్తూ ఆస్ట్రేలియా విదేశ వ్యవహారాల మంత్రి సర్ గార్ ఫీల్డ్ బార్విక్ అన్నారు.

ఇండోనీషియా రాయబారి బ్రిగేడియర్ జనరల్ సాదికిన్ గార్‌ఫీల్డ్ ఈ వారాంతంలో సంప్రదింపులు జరిపారు.

మాస్కో ఆమోద ముద్రపడిన మంత్రులనే ఆర్థిక కార్మిక శాఖలలో నియమించే పరుతున్నై ఇండోనీషియాకు సోవియట్ రష్యా ఆర్థికసహాయం అందజేస్తుందవచ్చని, ఈ విధమైన ఎత్తుగడలతోనే చెకోస్లవేకియా, ఇతర రాజ్యాలను రష్యా వశపరచుకొన్నదని లేబర్ పార్టీ నాయకుడు సర్ విల్ ఫ్రెడ్ కెంట్ హ్యూస్ అన్నారు.

'ప్రజాప్రతినిధ్యంలేని' నేటి ప్రజాస్వామికవ్యవస్థ

శ్రీ శంకరరావుదేవ్ అభిప్రాయం

బాంబోట్, మార్చి 8

ప్రజలకు నిజమైన ప్రాతినిధ్యం లేకుండాపోయిన నేటి పార్లమెంటరీ ప్రజాస్వామికవ్యవస్థ ప్రజలకు సమతాంతా అలహీనపడుతున్నదని భూదాన్ యజ్ఞ నాయకుడు శ్రీ శంకరరావుదేవ్ నేడిక్కడపత్రికాసమావేశంలో చెప్పారు.

భారతదేశంలో అమలులోఉన్న పార్లమెంటరీ ప్రజాస్వామిక వ్యవస్థను గురించి చెబుతూ శ్రీ దేవ్ ఈలా అన్నారు:

"వోటర్లలో అధికసంఖ్యాకులు నిరక్షరాస్యులైనందున మొత్తం ప్రజాశక్తిని గుర్తించకుండా తమ తక్షణ సమస్యలకు వారు లొంగిపోతారు."

నిజమైన ప్రజాస్వామ్య లక్ష్యం సర్వమానవ శ్రేయస్సేనని ఆయనఅన్నారు.

దేశంలో ఉంటే ఒకేఒక నిజమైన అభిప్రాయ భారతపార్టీ బలహీనపడుతున్నదని, అది శుభసూచకం కాదని బరువాకాంగ్రెస్ పార్టీని ఉద్దేశించి శ్రీ దేవ్ వ్యాఖ్యానించారు.

నిరాయుధీకరణ సాధనకు ఇండియా ఒత్తిడి తేవాలి

రస్సెల్—

లండన్ మార్చి 8

భారతదేశం ఇతర తటస్థ రాజ్యాలను కూడగట్టుకుని నిరాయుధీకరణ సమస్యపై ఒత్తిడితీసుకురావలెనని సుప్రసిద్ధ తత్వవేత్త వందమంది సభ్యులుకల అణ్వస్త్ర నిరాయుధీకరణ సంఘం నాయకుడూ లార్డ్ బెర్ట్రాండ్ రస్సెల్ నిన్నటిరోజు సూచించారు.

నిరాయుధీకరణ సమస్యపై ఈ నెల 14 వ తేదీన జెనీవాలో ప్రారంభం కానున్న 18 రాజ్యాల సమావేశం గురించి ప్రస్తావించి, ఈ విషయంలో ఆసియా, ఆఫ్రికా ఖండాలలో ప్రజాభిప్రాయం నిర్ణయించేందుకు ఇండియా ఎంతో కృషిచేయకలదని తాను భావిస్తున్నట్లు లార్డ్ రస్సెల్ అన్నారు.

ప్రపంచంలో నేడు నెలకొని ఉన్న పరిస్థితులలో ఆశాజ్యోతి తటస్థరాజ్యాలపై కేంద్రీకరింపబడి ఉన్నదని, అందుకే బ్రిటన్ కూడా తటస్థ రాజ్యంగా మారవలెనని తాను కోరుతున్నట్లు ఈ తత్వవేత్త పేర్కొన్నారు.

లార్డ్ రస్సెల్ వెల్యా నివాసంలో పి. టి. ఐ. విలేఖరికి యిచ్చిన ఇంటర్వ్యూలో పై విషయాలను తెలియచేశారు

శత సభ్యత్వంకల తమ సంఘం ఇక ముందుకూడా ప్రదర్శనలు సహాయ నిరాకరణోద్యమం కొనసాగిస్తుందనీ, తమ ఉద్యమాన్ని బలపరుస్తున్నవారిలో అధిక సంఖ్యాకులు రాజకీయ పార్టీల సభ్యులు కారని ఆయన ప్రకటించారు.

తమవద్ద ఆయుధాలు లేవనీ, జాతీయ అభిమానంతో ఇండియాలో సాగిన సహాయ నిరాకరణోద్యమానికి, తమ ఉద్యమానికి పోలిక లేదనిలార్డ్ రస్సెల్ పేర్కొన్నారు.

తమ ఉద్యమం విజయావకాశాలపై తాము పూర్తిగా నిరాశ చెందడంలేదని తత్వవేత్త ఆశాభావం ప్రకటించారు.

జెనీవా సమావేశం ఫలితాలు తటస్థ రాజ్యాలు తీసుకరాగల ఒత్తిడిపై ఆధారపడి ఉంటుందని. అటు అమెరికా కాని, ఇటు రష్యాకాని నిరాయుధీకరణకు అప్పుడే సిద్ధపడవని లార్డ్ రస్సెల్ తన అభిప్రాయంగా తెలియచేశారు.

నైరుతి ఆఫ్రికా ప్రత్యేక సంఘం

మోంగేస్లిమతో సభ్యదేశాల ఏర్పాటు

సమితి, న్యూయార్క్, మార్చి 8

నైరుతి ఆఫ్రికా వ్యవహారాల పరిశీలన ఏర్పాటుచేసిన కొత్త సంఘంలో ఫ్రాన్జిల్, బల్గేరియా, మెక్సికో, నార్వే, ఫిలిప్పైన్స్, సోమాలియా, టోగోల సభ్యులుగా జనరల్ అసెంబ్లీ ప్రెసిడెంట్ మోంగేస్‌ను నియమించారు.

హింద్ మజ్దూర్ సభ వర్కింగ్ కమిటీ సమావేశం

మార్చి 10నుంచి 12వరకు

అలిండియా హింద్ మజ్‌దూర్‌సభ వర్కింగ్ కమిటీ సమావేశం మార్చి 10 వ తేదీనుంచి 12 వ తేదీవరకు బొంబాయిలో జరుగుతుంది. శ్రీ బి. యస్. మహాదేవ్ సింగ్ సమావేశానికి అధ్యక్షత వహిస్తారు.

'పరిత్రెనిసోషలిజమే కాంగ్రెస్ లక్ష్యం'

ఒరిస్సా ముఖ్యమంత్రి వివరణ

భువనేశ్వర్, మార్చి 8

ప్రత్యేకత్రేనిసోషలిజమే కాంగ్రెస్ లక్ష్యమని ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీ బిజయానంద పట్నాయక్ నేడు అసెంబ్లీలో వక్కాణించారు.

ఆంధ్రదేశంలో సమస్యలూ ఉండవలసిన విధంగా చిత్తశుద్ధితో కూడిన సోషలిస్టుగా ఉండాలని ఆయనఅన్నారు.

నేడు సోషలిస్టులు నేడు కాంగ్రెసీ వారలుగా ఉండవలెనని వారు స్వతంత్ర పార్టీలో చేరడం మంచిదని ఆయన అన్నారు. అసెంబ్లీలో ఎన్నికలు జరిపించుటకు బిల్లుపై చర్చను సమర్థిస్తూ ఆయన పై విధంగా అన్నారు.

వాణిజ్య పారిశ్రామిక రంగాలలో ఆటపట్ల వ్యవస్థను స్వతంత్రపార్టీ కోరుకున్నదని బిజూ ముఖ్యమంత్రి బిమర్శించారు. కాంగ్రెసుపార్టీ విధేయత అర్థం విధానం అనుసరించడంవల్లనే స్వతంత్రపార్టీ ఏర్పడిందనీ, ఏమంటే అటు స్వతంత్రపార్టీలో ఉండ ఉండేదే నువని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి చర్చను సమర్థించారు కాని ప్రతిపక్ష పేటాయింపుల బిల్లును అసెంబ్లీ ఆమోదించింది.

అంతకుముందు స్వతంత్రపార్టీ ప్రతిపక్ష నాయకుడు శ్రీ ఆర్. యల్. సింగ్ దేవ్ మాట్లాడుతూ, తన పార్టీ జాతి వ్యతిరేకమైన పార్టీ అన్న విమర్శను ఖండించారు. ప్రణాళిక అనుకొని ప్రణాళికలలోని ఒక భాగాన్ని కాని ఖండించినంత మాత్రాన ఒకపార్టీ జాతి విద్రోహకరమైనదే అవుతే, ఈవిమర్శను గాంధీజీపట్ల కూడా వర్తింప చేయవలసి ఉంటుందేమోనని ఆయన అన్నారు. అప్పుడు ముఖ్యమంత్రి జోక్యంచేసుకొని గాంధీజీపేరును ప్రస్తావించడానికి తనకు పూర్తిహక్కున్నదని స్వతంత్రపార్టీల నాయకుడు అన్నారు.

హైదరాబాద్ జిల్లా పరిషత్ అధ్యక్షుని రాజీనామా

హైదరాబాదు, మార్చి 8

హైదరాబాదు జిల్లా పరిషత్ అధ్యక్షుడు డాక్టర్ ఎమ్. ఎస్. లక్ష్మీనరసయ్య, అసెంబ్లీకి ఎన్నికయినందున పరిషత్ అధ్యక్షపదవికి రాజీనామా సమర్పించారని తెలుస్తున్నది.

పశ్చిమ గోదావరిజిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ అల్లూరి బాపినీడు తన పదవికి రాజీనామా చేశారు.

ఆసియా ఆర్థిక సహకార సంస్థ ఏర్పాటు చేయాలని

రష్యా సూచన

టోకియో, మార్చి 8

కమ్యూనిస్టు చైనా, ఉత్తర వియత్నామ్, ఉత్తర కొరియాలతో సహా ఎకేఫ్ సభ్యత్వ దేశాలన్నిటికీ కలిసి ఆసియా ఆర్థికసహాయ సంస్థను ఏర్పాటు చేయాలని రష్యా సూచించింది.

సమితి విభాగమైన ఆసియా దూర ప్రాచ్య దేశాల ఆర్థిక సంఘ సమావేశంలో నేడు రష్యాప్రతినిధి వీసెన్‌కో ఈ సూచన చేశారు.

ఐరోపా ఉమ్మడి మార్కెట్ దిగుమతులపై కల్పించిన నిబంధనల దృష్ట్యా ఆర్థికంగా వెనుకబడిన దేశాల ఎగుమతులకు భంగం కలుగకుండేందుకు ఆసియా ఆర్థిక సహకార సంస్థను ఏర్పాటు చేయడం అత్యవసరమన్నారు.

ప్రపంచ పరిస్థితులపట్ల రాబర్ట్ కెనెడీఆశాభావం

న్యూయార్క్, మార్చి 8

అమెరికా న్యాయ శాఖా మంత్రి (అటార్నీ జనరల్) రాబర్ట్ కెనెడీ దలు దేశాలు పర్యటించి తిరిగివచ్చిన మీదట నేడు తన అభిప్రాయాలు వెల్లడిస్తూ "ప్రపంచంలో మొత్తంమీద పరిస్థితులు; ప్రజాస్వామిక జీవిత విధానశక్తి" ప్రోత్సాహ కరంగా ఉన్నవనిఅన్నారు.

రాబర్ట్ కెనెడీ దంపతులు ఆసియా, ఐరోపా దేశాలు చూచి వచ్చారు.

తాను వెళ్ళిన అన్ని దేశాలలోను అమెరికా పట్ల సహృద్భావం ఉన్నదన్నారు శ్రీ కెనెడీ.

వచ్చే పదేళ్ళలోను ప్రపంచంలో చిక్కులూ, సమస్యలూ, ఉన్నప్పటికీ "వాటిని జయించ గలమనటంలో నా కెటువంటి సందేహంలేదు."

"భవిష్యత్తు ప్రజాస్వామికవ్యవస్థదే"నని తనకు అభిప్రాయం ఏర్పడిందన్నారు.

"వియత్నామ్, లావోస్ లలో ఏర్పడి ఉన్న సమస్యలు సంతృప్తికరంగా పరిష్కార కాగలవన్న ఆశాభావం ప్రకటించారాయన.

తాను వెళ్ళిన దేశాలలో ప్రజలు "ఎక్కువగా మన జీవిత విధానంవంటి దాన్ని చూస్తున్నారుగాని కమ్యూనిస్టు పద్ధతిని కాదు" అన్నారు.

ఈ పర్యటనలో అనేకమంది యువకులను చూచిన మీదట తనకు ప్రోత్సాహ కరంగా ఉన్నదని "సత్యం మన పక్షాన ఉండటమే ఇందుకు కారణం" అని అన్నారాయన.

గాంధీజీ కాంస్య ప్రతిమ

జయప్రకాశ్‌చే ఆవిష్కరణ

జబల్‌పూర్, మార్చి 8

సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ నేడు ఇక్కడి విక్టోరియా టౌన్ హాలులో ఒకగాంధీజీ కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరిస్తూ, మహాత్ముని అడుగుజాడలు అనుసరించడం మన విధ్యుక్తధర్మమని ఉద్బోధించారు. విక్టోరియా టౌన్ హాల్‌కు "గాంధీభవన్" అని తిరిగి నామకరణంచేసిన సందర్భంలో ఈ ఆవిష్కరణోత్సవం జరిగింది.

బర్మా ఎన్నికల సంఘం రద్దు

విప్లవ ప్రభుత్వం చర్య

రంగూన్, మార్చి 8

బర్మా ఎన్నికల సంఘాన్ని రద్దుచేసినట్టు బర్మా విప్లవ ప్రభుత్వం నేడు ప్రకటించింది. ఈ సలహాసంఘాన్ని మాజీ ప్రధాని శ్రీ ఉను ఏర్పాటు చేశారు.

నెషనల్ హాకీ ఛాంపియన్‌షిప్

రెండవ రౌండులో బీహార్‌పై ఢిల్లీ విజయం

రాజస్థాన్, మహాకోసల పోటీ

(ఆంధ్రభూమి ప్రత్యేకప్రతినిధి)

భోపాల్, మార్చి 8

ఇక్కడి అమాన్‌బాగ్ స్టేడియంలో జరుగుతున్న 27 వ నేషనల్ హాకీ చాంపియన్ షిప్స్ నిన్నటి పోటీలో రెండవ రౌండ్‌లో 4-2 గోలులతో బీహార్‌పై ఢిల్లీ జట్టు విజయం సాధించింది.

మహాకోసల, రాజస్థాన్‌ల మధ్య రెండవ రౌండ్ పోటీ 1-1 గోలులతో డ్రా అయింది.

మొన్న జరిగిన పోటీలలో మధ్య భారత్ జట్టుతో ఆంధ్ర ఓడిపోయింది. ఆంధ్రజట్టులో కెల్లా డిసిల్వా శ్రీనివాసులు ఇద్దరూ బాగా ఆడారు. ఆంధ్ర డిఫెండర్స్ రాము, శేషగిరిరావుల అసమర్థతే ఆంధ్రజట్టు పరాజయానికి కారణం.

'రాజకీయబాధితుల' నిర్వచనం

హైదరాబాదు, మార్చి 8

రాజకీయ బాధితుల పిల్లలకు, మనుమలకు విద్యా విషయంలో చేయు సహాయ సందర్భంలో "రాజకీయ బాధితుడు" అనే అంశంమీద వచ్చిన సందేహాలను పురస్కరించుకొని, కేంద్ర విద్యాశాఖ వారు యీ క్రింది విధంగా నిర్వచించారు.

"వ్యక్తి ఆరు నెలలకు తక్కువ కాకుండా రాజకీయరీత్యా నిర్బంధంలో వుంచబడిగాని, కారాగార శిక్ష అనుభవించిగాని వుండాలి; లేదా, ఆ సందర్భంలో చనిపోయిగాని, చంపబడినవాడై వుండాలి. లేదా భారతదేశపు ఉద్యమంలో లాఠీదెబ్బలకుగాని, కాల్పులకుగాని గురియై జీవనోపాధికై వృత్తిచేసుకోలేనివాడై ఉండాలి. లేదా ఆ ఉద్యమంలో ఆస్తి పోగొట్టుకున్నవాడై వుండాలి" అని వున్న నిర్వచనకు "దభదభాలుగా నిర్బంధంలోగాని, శిక్షగాని అనుభవించిన కాలం మొత్తంఆరునెలలకు తగ్గిఉండకూడదు." అని స్పష్టత చేసింది.

గోవా ఫిలిం సెన్సార్ కమిటీ రద్దు

పాలకవర్గం ఉత్తర్వు

పాంజిం, మార్చి 8

గోవా ఫిలిం సెన్సార్ కమిటీని రద్దుచేస్తూ పాలకవర్గం నిన్న ఒక ఉత్తర్వు జారీ చేసింది.

1960 అక్టోబరులో పోర్చుగీసు ప్రభుత్వం ఈ కమిటీని ఏర్పాటుచేసింది.

పోర్చుగీసు ప్రభుత్వాన్ని ప్రత్యక్షంగా కానీ, పరోక్షంగా కాని కూలదోయడానికి దోహదకారి కాదని ఈ సంఘం ముద్రవేస్తే తప్ప ఈ నిబంధనల ప్రకారం ఎట్టి చిత్రాన్నీ ప్రదర్శించడానికి వీలులేదు.

పశ్చిమ న్యూగినీకి ఇండోనీషియా పోలీసు దళాల తరలింపు

జకార్తా రేడియో ప్రకటన

జకార్తా, మార్చి 8

పశ్చిమ న్యూగినీ ప్రాంతానికి ఇండోనీషియా సంచాలక పోలీసు దళాలు నేడు బయలు దేరనున్నట్టు జకార్తా రేడియో ప్రకటించింది.

పోరాటంలో సాయుధ దళాలకు సంచాలక దళాలు తోడ్పడతాయి.

రామాయణం పేట నియోజక వర్గంలో ఎన్నికల ప్రచారం

హైదరాబాద్, మార్

వ్యాపార సరళి

కొత్తూరు సీతయ్య గుప్త

ఫోన్ 4255

100 కిలోగ్రాముల తూనం

గురువారం 8-3-1962

రంజాన్ పండుగ కారణంగా నగరంలో నేడు మార్కెట్ కు సేలవు.

బొంబాయి మార్కెట్

బొంబాయి మార్చి 8

బులియన్ :	
పెండి రెడి	216-25
బాయిదా	216-50
బంగారం రెడి	121-95
బాయిదా	122-30
పసతన్	97-25

హెచ్చరిక :

బులియన్ మార్కెట్ మినహా బొంబాయి మార్కెట్లు "రంజాన్" పండుగ సందర్భమున రేపు తెరవబడదు.

పత్తిరెడి (కిలో గల్ ధర)		
బెంగాల్ దేశి	229-00	269-00
బ్రిలేరా	218-00	219-00
బ్రిల్లా మార్చి	229-00	256-90
కాయా బోస్	259-00	298-00
నూనెగింజల [బాయిదా]		
అముదాలు (మా)		172-00
వేరు సెనగ (ఎ)		228-50
ఆవి కె. (మా)		87-62
ప్రత్తి గింజలు (ఎ)		166-50
నూనెగింజలు [రెడి]		
వేరు సెనగ పెద్దవి (నిజాం)		47-50
		47-75
కొరమాండల్		49-25
ఆవి కె (పెద్దవి)		87-62
" (చిన్నవి)		86-00
అముదాలు (మద్రాసు)		84-87
" పెద్దవి)		88-50
వేరు సెనగనూనె రెడి		19-70
ఆవి కెనూనె రెడి		17-70
తుమదం మొదటి		15-80
" రెండవ రకం		15-40
కొబ్బరి నూనె		25-50
మిరియాలు(..)		170-00
పొదరసం		21-50
కర్పూరం (రెడి)		20-00
అరకగాట్లు		255-00
బాగితుక్క		594-00
సీసం		134-00

సెనేట్ కమిటీ ముందు పవర్స్ వాఙ్మూలం

యు-2 పైలట్ సాహసానికి సభ్యుల ప్రశంస

వాషింగ్టన్, మార్చి 8

రెండు సంవత్సరాల క్రితం రష్యా భూభాగంపై తన విమాన విహార దురదృష్ట సంఘటన ప్రజానీకానికి వినిపించేందుకై బయటకు వచ్చి అమెరికన్ యు-2 పైలట్ నిన్న తిరిగి ఏకాంతంలోకి తరలి వెళ్లారు.

సైనిక వ్యవహారాల పార్లమెంటరీ సంఘం ముందు హాజరై ఆకర్షవంతమైన తన సతీమణి తిరిగి వెలుతూ "నేను తెలివుపై వెడుతున్నాను" అని 32 సంవత్సరాల వయస్కుడు పవర్స్ ప్రతికా విలేకర్లతో అన్నారు. ఎక్కడకు వెళ్లుతున్నారని పత్రికా విలేకరుల ప్రశ్నకు "అనేక ప్రదేశాలకు వెళుతున్నా"నని జవాబిచ్చారు.

విడుదలయిన అనంతరం ప్రప్రథమంగా ప్రజానీకం మధ్య కానుపించి పవర్స్ తన వాఙ్మూలాన్ని చెప్పారు.

అమెరికా, రష్యా ఇరు దేశాలతమ తమ గూఢచారులను పరస్పరం అప్పగించుకోవడాన్ని అనుసరించి సోవియట్ గూఢచారి కర్నల్ రుడోల్ఫ్ ఆబెల్, కైలు నుంచి పవర్స్ ఉభయులూ గత మాసం 10 వ తేదీన విడుదలయిన విషయం పాఠకులకు విదితమే.

రష్యా భూభాగంలోకి 1200 మైళ్లు ఎలా వెళ్లింది వర్ణించే ముందు పవర్స్‌ను దేశద్రోహిగా సెంట్రల్ ఇంటెలిజెన్స్ ఏజన్సీ భావించడం లేదని అధికారులు తేటతెల్లం చేశారు.

ఆదేశాల ననుసరించి తన విద్యుక్త ధర్మాన్ని నిర్వహించిన ఉత్సాహవంతుడు కుర్రవాడని పవర్స్‌ను సెనేటర్స్ అభినందించారు

"నేను అమెరికా పౌరుడను, దానికి నేను గర్విస్తున్నాను" అని హర్షధ్వానాల మధ్య పవర్స్ అన్నారు.

హైదరాబాదు, మార్చి 8

రాజధానిలోని విశేషప్రదేశాలను చూచుటకై యాత్రికులకు నిర్దేశింపబడిన మనోరమ బస్సు, వేసవికారణంగా యీనెల 11 నుండి వుదయం 8-30 గంటలకు ప్రారంభించి, సాయంకాలం 4-40లతో ముగింపు జరుగుతుందని గమనించగలరు.



గత మంగళవారం నాడు భోపాల్ లో మధ్యభారత్, ఆంధ్ర జట్ల మధ్య జరిగిన హాకీ మ్యాచ్ లో మధ్యభారత్ జట్టుకు చెందిన రైట్ ఇన్ బాబు చవాన్ కొట్టిన బంతిని ఆపటానికి ఆంధ్ర గోల్ కీపర్ వెంకటస్వామి విశ్వప్రయత్నం చేసినప్పటి దృశ్యం ఆంధ్ర జట్టు 2-1 స్కోరుతో ఓడిపోయినది

కింగ్‌స్టన్ క్రికెట్ టెస్ట్

ఫాస్ట్ బౌలింగ్‌కు సైతం తట్టుకొన్న భారత ఆటగాళ్ళు

తొలినాడు 7 వికెట్లకు 280 పరుగులు

కింగ్ స్టన్, మార్చి 8

ఇండియా, వెస్ట్ ఇండీస్‌లను నిన్న కింగ్ స్కన్. మార్చి 8

ఇండియా, వెస్ట్ ఇండీస్‌లకు నిన్న ఇక్కడి సాబినాపార్క్‌లో ప్రారంభమైన రెండవ క్రికెట్ టెస్ట్‌లో భారత జట్టు తన బ్యాటింగ్ నైపుణికి మెరుగులు దిద్దుకొని మొదటిరోజు ఆట సమాప్తమయ్యే వేళకు 7 వికెట్లకూ 280 పరుగులు సాధించింది.

మొదటి టెస్ట్‌లో 208.98 పరుగులు మాత్రమే హత్తించి 10 వికెట్ల తేడాతో ఓడిపోయిన భారతజట్టు, సాత ఆటగాళ్ళ స్థానే ఇద్దరు నూతన సభ్యులను చేర్చుకొని రెండవ టెస్ట్‌ను నిన్న ఉపక్రమించినది పాత ఆటగాళ్లు ఇద్దరికి అస్వస్థతగా ఉండడంవల్ల నూతన సభ్యులను చేర్చుకొనడం జరిగింది.

ఆల్ రౌండర్స్ బోర్డే, సూర్తి ఉమ్రిగార్ వెస్ట్ ఇండీస్ బౌలింగ్‌ను ప్రతిఘటించి బ్యాట్ చేయగలిగారు. బోర్డే సెంచరీకి ఏడు పరుగులుమాత్రమే తక్కువచేశారు. ఉమ్రిగార్ 50 పరుగులుచేశారు.

ఫాస్ట్ బౌలర్స్‌హాల్, స్టేయర్స్ విపరీత బంతులను కూడా గట్టిగా ప్రతిఘటించగలిగారు,

లెగ్‌బిఫోర్ వికెట్స్ కొద్దిమంది రంగంనుంచి నిష్క్రమించినప్పటికీ భారత జట్టు నిన్నటి ప్రదర్శనతో ఆహ్లాదకర వాతావరణంలోనే తేలియాడింది. హాల్ బౌలింగ్‌ను ప్రతిఘటించి కంటాక్టర్, సైసింహాలు 43 నిముషాలలోనూ 30 పరుగులు చేశారు. ఒక గంటకు పైగా రంగంలో ఉండి సైసింహా మాత్రం 28 పరుగులు చేశాడు సైసింహా కొట్టిన బంతిని గిబ్స్ పట్టుకొన్నాడు.

సూర్తి, మంజ్రేకర్‌ల బ్యాటింగ్‌ను నిరోధించలేక హాల్, స్టేయర్స్ విశ్రాంతి పుచ్చుకోగా, స్విన్నర్స్‌గిబ్స్ సోబర్స్ బౌలింగ్ ప్రారంభించారు.

మంజ్రేకర్ కొట్టిన బంతిని సోబర్స్ పట్టుకొన్నాడు.

93 నిముషాల వ్యవధిలోనూ సూర్తి 35 పరుగులు సాధించాడు. 35 పరుగులలోనూ 4 ఫోర్సుకూడా చేశాడు. సూర్తి బ్యాటింగ్‌కు ప్రేక్షకులు అరుచెప్పొందారు.

5 వికెట్‌లో ఉమ్రిగార్ బోర్డే 100 నిముషాలలోనూ 94 పరుగులు చేశారు. ఆట మందకొడిగా ప్రారంభించినప్పటికీ కొలదిసేపటిలోనే ఆత్మస్థైర్యాన్నిపుంజుకొనిన విధమైన బాల్‌ను అయినా ప్రతిఘటించగలిగారు. వీరుభయులనూ నిరోధించడానికి హోల్ హాల్ ఇద్దరు ప్రయత్నించి విఫలులయ్యారు స్కోరు 183లో ఉండగా సోబర్స్ బౌల్ చేసి లెగ్ బిఫార్‌తో ఉమ్రిగర్‌ను అవుట్ చేశారు. ఈ దెబ్బకు ఉమ్రిగర్ నిర్ఘాంతపోయాడు. మెండోనే పట్టుకోవడంవల్ల అవుటయ్యాడని ముందర అనుకోగా, అంపైర్ కోల్ 'లెగ్ బిఫోర్' వల్ల అవుటయ్యాడన్నారు.

టీ విరామ సమయానికి 208 స్కోరు ఉండగా బోర్డే. దుర్రానీలు రంగంలో ప్రవేశించి ఆరవ వికెట్‌ను సమర్థవంతంగా కొనసాగించారు. దుర్రానీ అవుటవగానే నడ్కర్ణి రంగంలో ప్రవేశించారు.

హాలీ విసిరిన బాల్ నడ్కర్ణి వీపుపై తగిలిన ఫలితంగా ఏడు నిముషాల పాటు ఆటలో ప్రతిష్టంభన ఏర్పడింది.

హాల్ బౌలింగ్‌తో బోర్డే అవుటయ్యాడు. దబ్బనుంచి నడ్కర్ణి తేరుకుని ఆట సమాప్తమయేసరికి 22 పరుగులు చేసి అవుటుకాలేదు. బోర్డే స్థానే ఇంజనీర్ ప్రవేశించి 6 పరుగులు చేసి ఇంకా బ్యాట్ చేస్తున్నారు.

స్కోరు వివరాలు;

ఇండియా మొదటి ఇన్నింగ్సు:

సైసింహా సిగిబ్స్ బిస్టీయర్	28
కంటాక్టర్ సి మెండోంకా బిహాలీ-1	
సూర్తి ఎల్. బి. డబ్లు సోబర్స్	35
మంజ్రేకర్ సిసోబర్స్ బిగిబ్స్	13
ఉమ్రిగర్ ఎల్. బి. డబ్లు. బి సోబర్స్	50
బోర్డే బిహాలీ	93
దుర్రానీ ఎల్. బి డబ్లు హాల్	17
నడ్కర్ణి బ్యాటింగ్	22
ఇంజనీర్ బ్యాటింగ్	6
సైప్	15
మొత్తం 7 వికెట్లకూ	280

వికెట్ల పతనం

1/14, 2/44, 3/79, 4/89, 5/188, 6/234, 7/263

బౌలింగ్ వివరాలు

హాల్	20/4/54/3
స్టేయర్స్	19/3/70/1
ఓటెల్	6/1/35/0
గిబ్స్	28/8/49/1
సోబర్స్	28/7/44/2
రాడిగ్యూస్	3/0/12/0
సాలయాల్	1/0/1/0

కైరాన్ ఢిల్లీరాక

మంత్రివర్గ నిర్మాణాన్ని గురించి చర్చలు జరిపే నిమిత్తం

న్యూఢిల్లీ మార్చి 7

పంజాబ్ రాష్ట్రంలో నూతన మంత్రివర్గనిర్మాణ సమస్యను గురించి కాంగ్రెస్ అధిష్ఠాన వర్గంతో సంప్రతింపులు జరిపే నిమిత్తం, ముఖ్యమంత్రి ప్రతాప్ సింగ్ కైరాన్ పి. సి. సి. అధ్యక్షుడు దర్బారీ సింగ్ చండీఘర్ నుంచి నేటి రాత్రి ఇక్కడికి వచ్చారు. ఈ నెల 10వ తేదీన నూతన మంత్రివర్గ ప్రకటన జరుగుతుంది.

ఉస్మానియా సెనేట్ సమావేశం

హైదరాబాదు, మార్చి 8

ఉస్మానియా విశ్వవిద్యాలయ సెనేట్ సమావేశం ఈ నెల 10వ తేదీ ఉదయం గం, 10-30 నిలకు జరుగుతుంది.

Printed by K. R. Pattabhiram, B.A. for the Proprietors at the Deccan Chronicle Press, 36, Sarojini Devi Road, Secunderabad. Managing Editor & Publisher: K. R. Nandagopal, L.M.E.E. Editor: Gora Sastri.

సామాన్యులసమక్షంలో మహారాష్ట్ర మంత్రుల ప్రమాణ స్వీకారం

బొంబాయి మార్చి 8

శ్రీ వై బి చవాన్ నాయకత్వంలో నూతన మహారాష్ట్రమంత్రివర్గం నేటిఉదయం ఇక్కడ రాజభవనంలో ప్రమాణస్వీకారం చేసినది.

15 మంది సామాన్యులు- ఐదుగురు కర్షకులు ఐదుగురు పారిశ్రామిక కార్మికులు, ఐదుగురు జాలర్ల- సమక్షంలో గవర్నర్ శ్రీ ప్రకాశ మంత్రుల చేత ప్రమాణ స్వీకారం చేయించారు.

ఈ ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరైన ప్రముఖులలో లోక్ సభ స్పీకర్ శ్రీ అనంతశయనం అయ్యంగార్ కూడా ఉన్నారు.

ప్రమాణ స్వీకారం మరాఠీలో జరిగినది.

మంత్రుల శాఖల వివరాలు ఈ విధంగా ఉన్నాయి.

శ్రీ వై.బి. చవాన్ (ముఖ్యమంత్రి) సాధారణ పరిపాలన నిర్వహణ. హోం, ప్లానింగ్ శాఖలు.

శ్రీ ఎం.ఎస్. కన్నంవార్ - భవనాలు రహదారుల శాఖలు.

శ్రీ జి. బి ఖెడ్‌ఖర్ - అభివృద్ధిశాఖ.

శ్రీ శాంతిలాల్ - విద్య.

శ్రీ వసంతరావ్ నాయక్ - రెవిన్యూ

శ్రీ ఎస్. కె. వాన్‌ఖెడి - పారిశ్రామిక న్యాయశాఖలు.

శ్రీ డి. ఎస్. దేశాయి - వ్యవసాయం

శ్రీ పి. కె. సావంత్ - ఆరోగ్యం.

శ్రీ ఎస్. బి. చవాన్ - విద్యుచ్ఛక్తి

శ్రీ ఎస్. జి. బర్వే - ఆర్థిక.

శ్రీ హోమీ జె. పాచ్. తానే యార్ ఖాన్ - సివిల్ సప్లైస్, మత్స్య, యాత్రాశాఖలు.

శ్రీ డి జడ్. సాలాప్పగర్ - ఆటవిక

శ్రీ పా లేఖాయ్ అబ్దుల్ ఖాదర్ - ప్రొహిబిషన్, అనకట్టలశాఖలు

శ్రీమతి నిర్మలారాజే, భోన్‌సలే సాంఘిక సంక్షేమ శాఖ, శ్రీ.ఎం.డి.చౌదరీ- అభివృద్ధి శ్రీ ఎం. జి, మానె- కార్మిక

శ్రీ కె. ఎస్. సోనవాని - సహకారం శాఖలు.

శ్రీయుతులు జి. డి. పాటిల్, డా॥ ఎస్. ఎస్. కైలాస్, యశ్వంతరావు మొహితి, నరేంద్రతడ్కి, మధుసూధన్ వైర్లే, రాజారాం, ఎ. పాటిల్, పాచ్ జి వరటక్, బి. జె. ఖాతర్, డా॥ రఫీక్ జక్ రాయ్, డి. డి. ఖాన్‌విల్‌కర్ ఎస్. ఎల్, కాదం, ఎ. ఎస్, పాటిల్, శంకర్రావు బి. పాటిల్, కల్యాణరావు, పి. పాటిల్ డిప్యూటీ మంత్రులు గాను నియమింపబడ్డారు.

డిప్యూటీ మంత్రుల శాఖలు త్వరలో తెలుపబడుతాయి.

గవర్నరు శ్రీ ప్రకాశచే మంత్రివర్గ ప్రమాణ స్వీకారం యీ ఉదయం గావింపబడింది.

వెనుకటి మంత్రివర్గంలో 14 మంత్రులు, 12 గురు డిప్యూటీ మంత్రులు ఉండే వారు. ఇప్పటి మంత్రివర్గంలో 17 మంత్రులు, 14 డిప్యూటీ మంత్రులు వున్నారు.

రాష్ట్ర ప్రాంతాల రీత్యా మంత్రివర్గం 17 గురు చాలా పెంచడం జరిగిందని ముఖ్య మంత్రి చెప్పారు.

వెనుకట 14 మంది మంత్రులకీ 11 మంది గెలుపొందారు. శ్రీ టి.ఎస్. భార్డే మినహా మిగతావారందరూ ఈ క్రొత్త మంత్రివర్గంలో ఉన్నారు. శ్రీమతి నిర్మలారాజభాన్సలే మంత్రిణిగా వుండడం ఇదే మొదటి సారి ఇక్కడ.

మద్రాసు గవర్నర్‌తో కామరాజ్ చర్చలు

మద్రాసు, మార్చి 8

తిరిగి మద్రాసు రాష్ట్రకాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ నాయకునిగా ఎన్నికైన శ్రీ కె. కామరాజ్ యీ వుదయం రాజభవనంలో రాష్ట్రగవర్నరును కలసుకుని పదిహేను నిమిషాలు మాట్లాడారు.

నూతన మంత్రివర్గం ఏర్పాటు చేయాలని గవర్నరు అడగ్గా, ముఖ్యమంత్రి అందుకు అంగీకరించారు.

మంత్రి వర్గసభ్యులపేర్లు యివ్వడానికి ముఖ్యమంత్రి కొంత గడువుమరారు

ఢిల్లీలో జరిగే కాంగ్రెసు పార్లమెంటరీబోర్డు సమావేశానికి హాజరవడానికి యీ మధ్యాహ్నం కామరాజ్ బయల్దేరి వెడుతున్నారు.

సోమవారం క్రొత్తమంత్రివర్గం ప్రమాణ స్వీకారం జరుగుతుందని అనుకుంటున్నారు.

భూగర్భ సముద్రం

మాస్కో, మార్చి 8

సుమారు 14 వేల చదరపు మైళ్ళ వెడల్పు, కొన్నిచోట్ల 300 అడుగులకుపైగా లోతుకలిగిన భూగర్భ సముద్రం ఒకటి ఉత్తరయిస్‌లో కనుగొనబడిందని టాస్ వార్తా సంస్థ తెలిపినది. ఈ సముద్రం నీటిను వ్యవసాయానికి వినియోగించుకో ఎచ్చునని ప్రకటించినది.

శ్రీమతిసుభద్రాజోషి లోక్‌సభకు ఎన్నిక

లక్నో, మార్చి 8

బలాంపూర్ పార్లమెంటు నియోజకవర్గంనుంచి శ్రీమతి సుభద్రాజోషి (కాంగ్రెస్) ఎన్నికైనట్టు ప్రకటించారు ఆమె జనసంఘ అభ్యర్థి శ్రీ అటల్ బిహారి వాజ్‌పాయ్‌ను 2052 ఓట్ల తేడాతో ఓడించారు.

శ్రీ వాజ్‌పాయ్‌కు 1,00,208 ఓట్లు రాగా శ్రీమతి సుభద్రా జోషికి 1,02,260 ఓట్లు వచ్చినట్టు తిరిగి లెక్కింపు జరిగిన తర్వాత ప్రకటించారు.

జాపట్ల బేసిక్ ట్రెయినింగ్ స్కూలు

జాపట్ల, మార్చి 8

బేసిక్ ట్రైనింగు, మిడిల్ స్కూల్సు 79 వ, వార్షికోత్సవ సభకు జిల్లా విద్యాధికారి శ్రీ ఆర్. చంద్రశేఖరరావు అధ్యక్షత వహించారు. ఆటలలో గెలుపొందిన వారికి బహుమతులిచ్చారు.

ఆ మరునాటి సభకు శ్రీ ఎస్. రాధాకృష్ణన్ అధ్యక్షత వహించారు. శ్రీ పి. మోజెస్ అభినందనాలు తెలిపారు.

వినోద కార్యక్రమాలతో సభలు ముగిసాయి.

బర్మా మాజీప్రధాని ఉను నిర్బంధం

ఆయన రక్షణార్థమే ఆవిధంగా చేసినట్టు బ్రిగెడేర్ ఆంగ్వి ప్రకటన

రంగూన్, మార్చి 8

బర్మా మాజీ ప్రధాని ఉను, ఆయన సహచరులనూ వారి రక్షణార్థమే నిర్బంధంలో ఉంచడం జరిగినదని జనరల్ నేవిన్‌కు కుడిభుజమైన బ్రిగెడేర్ ఆంగ్వి నిన్న ఇక్కడ తెలిపారు.

సైనిక విప్లవ మండలి నాయకవర్గంలోని సభ్యుడు, సాయుధ దళాల ఉపాధిపతి అయిన బ్రిగెడేర్ ఆంగ్వి విదేశ పత్రికా విలేకరుల గోష్ఠిలో నిన్న పైవిధంగా తెలియ చేశారు.

ఉనూను, ఆయన సహచరులనూ ఇంకా ఎన్నాళ్ళు నిర్బంధంలో ఉంచేది తాను చెప్పజాలననీ, రాజకీయ పేత్తలను అరెస్టు చేయడం ఇక కొనసాగదనీ ఆయన వివరించారు.

షాన్ రాష్ట్రంలో పరిస్థితి విషయంగా పరిణమిస్తున్నదనీ, కేంద్ర మంత్రులు, దేశ నాయకులకు కూడా నిర్లక్ష్యంచేసి అక్కడి "సాబ్యాలు" ఫెడరలిజం సమస్యనుఎదుర్కొంటున్నారని అన్నారు.

రాజుల ఏడ భారతదేశం ప్రదర్శించిన వైఖరికంటెకూడా తాము ఎంతో ఉదారంగా వారిపట్ల ప్రవర్తిస్తున్నామనీ, అదే వారికి అలుసయినదనీ తెలిపారు.

మత వ్యవహారాలలో ప్రభుత్వ జోక్యం పీలయినంతతక్కువగానే ఉంటుందని పేర్కొంటూ "మత స్వాతంత్ర్యం అత్యావశ్యకం ఇక మతానికంటె మరోదానికి అధిక ప్రాముఖ్యత ఇచ్చే ఉద్దేశం మాకు లేదు"అని వివరించారు.

బ్రిటన్, ఐక్య అరబ్ రిపబ్లిక్, అమెరికా, యుగోస్లావియా, పాకిస్తాన్, కమ్యూనిస్టు చైనాలు జనరల్ నెవిన్ ప్రభుత్వాన్ని గుర్తించామన్నారు.

బర్మా సైనిక విప్లవ మండలి తటస్థ విధానానికి హర్షం ప్రకటిస్తూ, అన్ని దేశాలలో మిత్రత్వం నెరపడానికి నూతన ప్రభుత్వం కృషిచేయ లని భారతదేశంకూడా సందేశం పంపినదన్నారు.

కెన్నెడీ సతీమణికి స్వస్థత

వాషింగ్టన్, మార్చి 8

నూతన సంభంధమైన వ్యాధివల్ల బాధ పడుతున్న కెన్నెడీ సతీమణిని భారత పాకిస్తాన్‌లకు బయలు దేరేముందు. పరీక్షించి ఆమే ఆరోగ్యం సంతృప్తి కరంగా ఉన్నట్టు డాక్టర్లు ప్రకటించారు.

ఈ వ్యాధి వల్లనే కెన్నెడీ సతీమణి భారత పర్యటన వాయిదా బడిన విషయం పాఠకులకు విదితమే.

నూతన పర్యటన కార్యక్రమం ప్రకారం ఆమే తూర్పు పాకిస్తాన్ సందర్శించదు.

వ్యాధికి చికిత్స పొందుతున్న కాలంలో జ్వరం లేదు.

పర్యటన సమయంలో కూడా కెన్నెడీ పతి చికిత్స పొందుతుందని ఆమె కార్యదర్శి తెలిపారు

నాగార్జున సాగర్‌కు మరో 3.53 కోట్లు

1961 62వ సంవత్సరానికి కేంద్ర ప్రభుత్వం ఋణం

న్యూఢిల్లీ, మార్చి 8

నాగార్జునసాగర్ నిర్మాణంలో 1961-62 వ సంవత్సర కార్యక్రమానికి ఆర్థిక సంవత్సరి సమకూర్చేందుకై ఆంధ్రప్రదేశ్‌కు కేంద్ర ప్రభుత్వం రు. 3.53 కోట్ల ఋణాన్ని మంజూరు చేసింది.

నూతనంగా మంజూరు చేసిన ఋణంతో సహా 1955-56 నుంచి ఇంత వరకూ ఈ ప్రాజెక్టు నిర్మాణానికి భారత ప్రభుత్వం రు 44.07 కోట్లు ఋణాన్ని అందజేసింది.

థాను పిళ్లేకు ఎక్స్‌రే పరీక్ష

త్రివేంద్రం, మార్చి 8

తిరుచూరులో క్రిందటి ఆదివారం రాయి విసరడంవలన దెబ్బ తగిలిన కేరళ ముఖ్యమంత్రి పట్టంథాను పిళ్లేకి నిన్న ఉదయం మెడికల్ కాలేజీ ఆస్పత్రిలో ఎక్స్‌రే తీశారు.

వారి పరిస్థితి కోలుకుంటోందనీ, యింకా రెండు మూడు రోజులు విశ్రాంతి అవసరమని, వారిని పరీక్ష చేసిన డా॥ కె. ఎస్. పాయ్ తెలియ చేశారు.

"సహారా జ్యోతి"

ప్యారిస్, మార్చి 8

ఫ్రాన్స్‌లో మరొక క్రొత్త ఆకర్షణ యేర్పడింది. నవంబరు 13 వ తేదీనుంచి సహారాలో ఏర్పడ్డ మండే గాలిబావి. అది ప్యారిస్ నుంచి సహారాలోని తైల కేంద్రాలకు రాజధాని నగరంగా వెలుగొందే హాస్సిమెసేడ్‌కు విమాన మార్గం గత మాసంలో ప్రారంభమవడంతో వేలకు వేలు యాత్రికులు ఈ నిప్పును చూసేందుకు వస్తున్నారు. మండే యీ బావి చేసే శబ్దం 20 మైళ్ళ దూరానికి వినిపిస్తుంది. యీ మండే బావి యొక్క చిత్రం ముద్రించబడ్డ తపాలా కార్డు రూపాయికి అమ్ముతున్నారు.

గుర్తించని సంస్థలు ఇచ్చే డిగ్రీలు

న్యూఢిల్లీ, మార్చి 7

ఇటీవల జారీ అయిన ఒకపత్రికా ప్రకటనలోని గుర్తించని సంస్థల జాబితాలోనుంచి సాంఘిక వ్యవస్థకు చెందిన విద్యాసంస్థ(పూనా)ను తొలగించినట్లు భావించ వలసిందిగా భారత ప్రభుత్వం కోరుతున్నదనీ, పొరపాటున ఈ సంస్థ పేరుకూడా ఆజాబితాలో పేర్కొనబడినందుకు భారత ప్రభుత్వం విచారం వ్యక్తం చేస్తున్నదనీ కేంద్ర విద్యామంత్రిత్వశాఖ నేడొక పత్రికా ప్రకటనలో తెలియజేసింది.

గౌహతి, మార్చి 7

రాష్ట్రంలో తిరిగి కాంగ్రెస్ పరిపాలను చేపట్టటం తన కేమంత ఆశ్చర్యాన్ని కలిగించటంలేదని అస్సాం ముఖ్యమంత్రిగా ఎన్నికైన బి. పి. చాలియా అన్నారు.

పశ్చిమ బెంగాల్‌లో ఒక లేడీ డాక్టర్ కుటుంబ నియంత్రణ సూత్రాలను వివరిస్తున్న దృశ్యం

అభిమానశూన్యులతో పొత్తు అవమానకరం

సమితిలో బ్రిటన్ విధానాలపై గెయిట్ స్కెల్ నిశిత విమర్శ

లండన్, ఇంగ్లాండు మార్చి 8

ఐక్యరాజ్య సమితిలో మానాభిమాన శూన్యులైనవారితో చేతులు కలుపుతూ బ్రిటిష్ ప్రభుత్వం తన దేశాన్ని ఘోరావమానం పాలు చేస్తుందని లేబర్ పార్టీ నాయకుడు హ్యూగెయిట్ స్కెల్ నిన్న ఇక్కడ నిశితంగా విమర్శించారు.

కృష్ణాజిల్లా భారత స్కౌట్ గైడ్ ప్రథమ ర్యాలీ

మచిలీపట్నం, మార్చి 8

బాలశక్తి ఉద్యమముద్వారా జాతీయ సమైక్యత, భావ సమైక్యతలను సాధించవచ్చునని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్కౌట్ కమిషనర్ శ్రీ యస్. యం. పాచ్. నక్వీగారు ఇటీవల ఇక్కడ ఏర్పాటు చేయబడిన కృష్ణాజిల్లా ప్రథమ భారత స్కౌట్ అండ్ గైడ్ర్యాలీముగింపుఉత్సవ సభలో ప్రసంగిస్తూ అన్నారు. ఈ "రాలీ" మార్చి 1 నుండి తూర్పు కృష్ణా జిల్లా స్కౌటు సంఘము వారి ఆధ్వర్యాన నిర్వహించబడినది. ఇందులోబ జిల్లాలోని 20పాఠశాలలనుండి 800మంది స్కౌట్లు గైడ్లు పాల్గొన్నారు. ప్రభుత్వము వారిచే మంజూరు చేయబడిన 10 ఎకరముల విశాలమైన స్థలము (చిలకల పూడిలో) ఈ క్యాంపు నిర్వహించబడినది.

సభా ప్రారంభములో జిల్లా కమీషనర్ (స్కౌట్లు) శ్రీ యస్. వీరయ్య చౌదరిగారు ముఖ్య అతిథులకు స్వాగతము చెప్పారు. సంఘ కార్యదర్శి శ్రీ యం. వి. సుబ్బారావుగారు ఈ సంఘ కార్యకలాపాలను వివరిస్తూ నివేదిక సమర్పించారు.

సభకు అధ్యక్షత వహించిన జిల్లాజడ్జి శ్రీ యం.ఎ. జబ్బారుగారు బాలశక్తి వుద్యమమువల్ల విద్యార్థులకు సత్ప్రవర్తన, క్రమశిక్షణ అలవడగలదని అన్నారు. రాష్ట్ర గైడ్ల కమీషనరు శ్రీమతి జడ్. ఆర్. రాంజీగారు మాట్లాడుతూ స్కౌట్లు, గౌడ్లు సంఖ్యాబలం హెచ్చుకంటె, శుభ్రతులైనవారి సంఖ్య తక్కువైనా ముఖ్యమనిఅన్నారు శ్రీమతి సి. ఇందిరాబాయి (బందరు లేడియంపిలు స్కూలు ప్రధానోపాధ్యాయిని), శ్రీ జి. యస్. ప్రకాశరావు శ్రీ ఎ. వి. సుబ్బారావుగార్లు కూడా బాలశక్తి ఉద్యమం యొక్క ఆవశ్యకతను, ప్రాముఖ్యతను గూర్చి ప్రసంగించారు. తరువాత స్కౌట్లు, గైడ్లచే త్వరలో జరుగనున్న ఉపఎన్నికలో పోటీచేస్తున్న లేబరిపార్టీ అభ్యర్థి రిచర్డ్ టావర్నేను పరిచయ సందేశంలో "భారత, పాకిస్తాన్, బర్మా, సింహళాలకు స్వాతంత్ర్య మిచ్చిన బ్రిటన్. ఈనాడు ఐక్యరాజ్యసమితిలో నిగ్గులేని వారితో చేతులు కలుపుతున్నదనీ, దానికి పూర్తిబాధ్యతనస్వేచ్ఛిటివ్ వహించిదే" నగి గెయిట్ స్కెల్ పేర్కొన్నారు.

నేటి నైతిక సమస్యలలో కూడా, అల్పసంఖ్యాకులైన వలసపాలక వర్గంలోకి దేశాన్ని నడిపిస్తూ, అధికసంఖ్యాకులైన ఆఫ్రికాన్స్ వెల్, అమెరికా దేశాలలో మానవప్రవంచనుంచీ పేరు చేస్తుందని ఆరోపించారు.

అంగోలా నుంచి దక్షిణాఫ్రికా జాతి విచక్షణా సమస్యలలాంటి వాటిపై కూడా, బ్రిటన్‌లో సమితి యిష్టవిధానాన్ని అనుసరిస్తున్నదనీ. ఈ వైఖరిలో మార్పు కొనిరావడానికై, సమితిపైనే ఆరోపణలు చేసి విదేశాంగమంత్రి లార్డ్‌హోం నిందించ పూనుకొన్నాడనీ అన్నారు.

వలస విధానంపై బ్రిటన్ ఆమోదించదలచిన బిల్లు "వెనుకబడిన టోరీ వర్గానికి లొంగుబాటుకు చిహ్నా" అని వర్ణించారు.

దీనివల్ల చిరకాలమిత్రులైన కామన్ వెల్త్ దేశాల ఆగ్రహానికి గురవడం జరిగినదని వివరించారు.

వివిధ రకమైన ప్రదర్శనలు జరుపబడినవి.

సంఘాధ్యక్షుడు శ్రీ వెంపటి రామయ్యగారు వందన సమర్పణ చేశారు.

మొదటి రోజున (మార్చి 1) జిల్లా కలెక్టర్ గారు, జాతీయ పతాకవిష్కరించి ఈ క్యాంపుకు ప్రారంభోత్సవము చేశారు. ప్రాంతీయ విద్యాశాఖ డైరెక్టర్ శ్రీ సి. గోపీనాథ రావుగారు స్కౌటు పతాకనవిష్కరించిరి. శ్రీఆర్ జనార్దనరావు వందన సమర్పణ చేశారు. శ్రీమతి యస్. కరీమ్ (జిల్లాకలెక్టరు సతీమణి) ఈ సందర్భంలో ఏర్పాటుచెయబడిన "ప్రదర్శనకు' ప్రారంభోత్సవము చేశారు.

నేడే చూడండి! నేడే చూడండి!!

ఉత్తమ వినోదాన్నిచ్చే అత్యుత్తమ కుటుంబగాథ...

జెమినీ వారి

ఘరానా

తారాగణం : *రాజేంద్రకుమార్, *ఆశాపారేఖ్, *రాజ్‌కుమార్, *దేవిక *ఆగా, *లలితాపవార్, *నిరంజన్ గుప్త, *శుభాఖోటె, మీనాముంతాజ్

ప్రతిరోజు 4 ఆటలు : 12-00, 3-15, 6-15, 9-30

ఆటల సమయాలలో ఎడ్వాన్స్ బుకింగు గలదు.

జమరుద్-హైదరాబాద్ మినర్వా-సికిందరాబాద్

సాదియా-ఔరంగాబాద్, న్యూమదన్-గుల్బర్గా, శారద-నాందేడ్ రీగల్-లాతూర్, అశోక్-నిజామాబాద్, చంద్రకాంత్-రాయచూర్ ఫిరోజ్ మహల్-పర్భని.

తదుపరి చిత్రం : మెజెస్టిక్-జాల్నా